ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 267 పేజీలు: 10+4 వెల: 6.50

కెనడా ప్రధాని ట్రూడోపై ఎగసిపడిన అసమ్మతి
ప్రియాంక ఆస్తులు రూ. 12 కోట్లు!
5లో

# అమరావతికి కొత్త రైలు మార్గం




### కేంద్ర కేబినెట్ ఆమోదం: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
### రూ. 2245 కోట్ల వ్యయంతో 57 కి.మీ. రైల్వే లైన్
### ప్రాజెక్టులో భాగంగా కృష్ణానదిపై 3.2 కి.మీ వంతెన
### అశ్వినీ వైష్ణవ్‌తో విడియో సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రూ.2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్లు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గాపాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధాన కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈసందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాలవద్ద మల్టీమోడల్ కార్గో >>2

## కొత్త సిజెఐగా సంజీవ్ ఖన్నా



### నవంబరు 11న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియామకం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈమేరకు నియామకాన్ని నోటిఫైచేసారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఆయన నియామకం వచ్చేనెల 11వ తేదీనుంచి అమలులోకివస్తుంది. రాజ్యాంగంనుంచి దాఖలుపడిన అధికారాల మేరకు తాను సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నాను నియమిస్తున్నట్లు రాష్ట్రపతి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయ మూర్తి అయిన ఖన్నా నియామకం నవంబరు 11వ తేదీనుంచి అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో వివరించారు. ఆ కాపీని కేంద్రన్యాయశాఖ మంత్రి ఎక్స్‌పోస్టుచేసారు. 1960 మే 14వ తేదీ >>2

## హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

### న్యాయవాదులు కె. మహేశ్వర రావు, టి. చంద్రధనశేఖర్, చల్లా గుణరంజన్‌లు అదనపు జడ్జిలుగా నియామకం

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వర రావు తూట చంద్రధనశేఖర్ చల్లా గుణరంజన్ లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్ర >>2

## తీరం దాటుతున్న దానా తుపాను

### గంటకు 120 కిమీ వేగంతో ఈదురుగాలులు, భారీనుంచి అతిభారీ వర్షాలు

**భువనేశ్వర్, అక్టోబరు 24:** వాయవ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానురాను తీవ్ర తుపానుగా మారింది. వాతావరణశాఖ అధికారులు ఈ తుపానుకు దానా పేరుపెట్టిన సంగతి తెలిసిందే గడచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయం 8.30 గంటలకు పరదీప్‌కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంటుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వేకువజామున తుపాను తీరందాటే అవ >>2

## హెజ్‌బొల్లా కాబోయే చీఫ్ సైఫిద్దీన్ హతం

**బీరూట్, అక్టోబరు 24:** హెజ్‌బొల్లా కాబోయే కొత్తచీఫ్‌నుసైతం మట్టుబెట్టామని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దక్షిణ బీరూట్‌లోనే ఈనెల తొలి నాళ్లలోనే ఆతడిని అంతంచేసామని ప్రకటించింది. ఇజ్రాయెల్‌మిలిటరీ వివరాలప్రకారం దహియే సబర్బన్ ప్రాంతంలోనే కాబోయే కొత్త చీఫ్ హాషీమ్ సైఫెద్దీన్ లక్ష్యంగాచేసుకుని దాడులుచేసామని, ఆతడితోపాటు మిలిటెంట్‌గ్రూప్ ఇంటెలిజెన్స్ చీఫ్ అలి హుస్సేన్ హాజిమానుకూడా కాల్పుల్లో మట్టుబెట్టామనిచెప్పారు. మొదటిసారిగా ఇజ్రాయెల్ తన ప్రత్యర్థి ఉగ్రవాదసంస్థగా పరిగణిస్తున్న హెజ్‌బొల్లా సీనియర్ నాయకుడి మరణంపై ప్రకటన చేసింది

## రూ. 76వేల కోట్లతో రోడ్ల మరమ్మతు

### రూ. 45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారులు

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ రహదారి వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇందుకోసం నిర్దేశించిన ప్రతి కార్యచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్. విజయవాడ-నాగపూర్, రేణిగుంట-నాయుడుపేట, ఔటర్ రింగ్, అమరావతిని కలిపే గుంటూరు- అనంతపురం జాతీయ రహదారి ఇలా పలు జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్షించారు. ఇందులో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికి 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు,. బెంగుళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు, ఈ ప్రాజెక్టు 15 రోజుల్లో పర్యావరణం అనుమతులు పొధించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు, బెంగుళూరు-కడప-ఎక్స్‌ప్రెస్ వేకు కొన్ని సమస్యలున్నాయన్నారు. ఈ ప్రాజుక్టు 5 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలన్నారు, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.60వేల కోట్లుతో పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. హైదారాబాద్ నుంచి మచిలీపట్టణానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్‌ప్రెస్‌వే నిర్మాణం జరుగనుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఎపి మారనుందని తెలి >>2




AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VISHNU CARS : (TADA) CALL: 9121295081.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. ^Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989. #The claim 'Best-in-Segment Mileage' is supported by JATO Dynamics certificate dated 30th April 2024 for Petrol & 27th August 2024 for CNG. **Offers may vary subject to the model and variant purchased. All offers are applicable till 31st October'24 or till stocks last.




గురువారం న్యూఢిల్లీలో ఇండో-జర్మన్ శాస్త్ర, సాంకేతిక సహకారం స్వర్ణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి డా. జితేంద్రసింగ్ తదితరులు

# కొత్త రైలు మార్గం


>> టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఎపిలో 73రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 160 కి.మీ వేగంతోవెళ్లేలా సెమీ హైస్పీడ్ రైల్వేలైన్ల నిర్మాణం. మొత్తం మూడు కారిడార్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. అమరావతి-హైదరాబాద్, అమరావతి-చెన్నై కారిడార్ల అభివృద్ధి. అమరావతి బెంగుళూరు కారిడార్ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. రైల్వేలైన్ ద్వారా అమరావతికి ప్రత్యక్ష అనుసంధానం ఉంటుంది. పరిశ్రమల స్థాపన ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉంటుంది. బహుళ ట్రాకింగ్ సులభతరంతో పాటు రద్దీని తగ్గిస్తుంది అని కేంద్రమంత్రి వివరించారు. అమరావతికి 57 కి.మీల మేర కొత్త రైల్వేలైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రూ.2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపింది. హైదరాబాద్ కోల్‌కతా చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.

# రూ. 76వేల కోట్లతో రోడ్ల మరమ్మతు

>> పోరు ఆక్వా,హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని వివరించారు, ఈ సమీక్షకు రాష్ట్ర నేషనల్ హైవే అధికారులు వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. 3300 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.76 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నట్లు ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.272.42 కోట్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపటనున్నారు.ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు.

**పోలవరంలో ఫేజ్ 1 పనుల కోసం రూ.7213 కోట్లతో భూ సేకరణ, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ కింద ఖర్చు**

పోలవరం పనులను నిర్దేశిత వ్యవధిలో నిర్వహించే దశలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.జలవనరుల శాఖ, సాగునీటి పథకాలపై ఆయన మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి అధికారులతో సమీక్షించారు. పోలవరం పనుల్లో ఇసిఆర్ఎఫ్ డ్యామ్ ఏరియాలో డీ వాటర్ పనులు మొదలు పెట్టినట్లు అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలో వాటర్ లెవల్‌ను 19 మీటర్ల నుంచి 16 మీటర్లకు ఇప్పటి వరకు తగ్గించినట్లు , ఇప్పటివరకు 0.29 టిఎంసి వాటర్‌ను డీవాటరింగ్ ద్వారా తీసివేసినట్లు అధికారులు వివరించారు. 2026 మార్చి నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి చేస్తాం అని బావర్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకంటే ముందుగానే పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరంలో ఫేజ్ 1 పనుల కోసం రూ.7213 కోట్లతో భూ సేకరణ, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ కింద ఖర్చు పెట్టాల్సి ఉందని తెలిపిన అధికారులు. దశల వారీగా ఈ నిధుల మంజూరుతో పనులు పూర్తి చేయాలన్న సిఎం, డయా ఫ్రం వాల్ ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాలకు ఎంత సమయం పడుతుందనేది నిర్థిష్ట యాక్షన్ ప్లాన్‌తో రావాలని అధికారులకు సూచించారు. హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచే అంశంపై చర్చించారు. రూ.2561 కోట్లు ఖర్చుపెడితే మొత్తం హంద్రీనీవా కాలువల లైనింగ్ పనులు పూర్తి చెయ్యవచ్చని అధికారులు తెలిపారు. దీని ద్వారా కాలువల సామర్థ్యం పెంపుతో పాటు లైనింగ్ పనులు కూడా పూర్తి చెయ్యవచ్చని అధికారులు తెలుపగా దీనికి సిఎం అంగీకరించారు. హంద్రీనీవా రెండవ ఫేజ్‌లో భాగంగా అడవి పల్లి రిజర్వాయర్‌కు నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీటిని తీసుకెళ్లేందుకు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఫేజ్ 1 పూర్తికి ఇంకా రూ.2043 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలిపారు. వచ్చే సీజన్ నాటికి మొదటి దశలో నీరు అందించేందుకు అవసరమైన పనులు పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు.




కొత్త రైలు మార్గం రేఖాచిత్రం

# గంటకు 160 కి.మీ వేగంతో రైళ్లు

## అమరావతి రైల్వే లైన్ ప్రత్యేకతలనేకం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పటంలో మరో కొత్త రైలు మార్గం ఎక్కనుంది. నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం- నంబూరుల మధ్య 57కి.మీలతో రూ.2,245 కోట్ల వ్యయంతో నూతన రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని అంగీకరించిన కేంద్రం నూతన రైలు మార్గాన్ని చేపట్టేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఈమేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆదేశాల మేరకు స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డిఆర్‌ఎంయు సుధాకర్ కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు శ్రావణ్ కుమార్, రామకృష్ణ, మురళీకృష్ణ, జయశంకర్ చౌహాన్, అభిమార్, ముఖేష్ కుమార్ నాగర్, ధనుంజయ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగా నిర్మించనున్న ఈ రైలు మార్గం వివరాలను అదనపు డిఆర్‌ఎం సుధాకర్ పాత్రికేయులకువివరించారు. విజయవాడ- సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలోని ఎర్రుపాలెం నుంచి గుంతకల్లు-గుంటూరు-విజయవాడ ప్రధాన రైలు మార్గంలోని నంబూరుల మధ్య రాష్ట్ర రాజధాని అమరావతిని కలుపుతూ 57కిలోమీటర్ల నూతన రైలు మార్గాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కృష్ణానదిపై 3.233కి.మీల పొడవుగల అతిపెద్ద రైల్వే వంతెన నిర్మిస్తున్నామన్నారు. గంటకు 160కి.మీల వేగంతోతిరిగే విధంగా రైలు మార్గాన్ని పటిష్టంగా నిర్మిస్తున్నామన్నారు. మచిలీపట్నం, క్రిష్ణపట్నం, కాకినాడ,ఒడరేవులకు సరుకు రవాణా నిర్వహించేందుకు సౌలభ్యంగా ఉంటుందని చెబుతూ ఎర్రుపాలెం-నంబూరుల మధ్య పెదాపురం, చెన్నారావుపాలెం, గొట్టు ముక్కల్, పరిటాల, కొత్తపల్లి, వడమాను, అమరావతి, తాడికొండ, కొప్పవరం, రైల్వేస్టేషన్లను నిర్మిస్తున్నామన్నారు. తద్వారా నవీన రాజధాని అమరావతికి సికింద్రబాద్, న్యూఢిల్లీ, చెన్నై, విశాఖపట్నం, కలకత్తా,ముంబైవంటి ప్రధాన నగరాలకు వాణిజ్య, వర్తక వ్యాపారాల నిమిత్తం రాకపోకలు సాగించే వినియోగదారులకు ఇది ఎంతోసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టును రానున్న మూడు/నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# కొత్త సిజెఐగా సంజీవ్ ఖన్నా

>> జన్మించిన జస్టిస్ ఖన్నా తన న్యాయపరమైన కెరీర్‌ను 1983నుంచి ప్రారంభించారు. ఢిల్లీ బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. వివిధకోర్టుల్లో ఆయన ప్రాక్టీసుచేసారు. తీస్ హజారి జిల్లాకోర్టులు, ఢిల్లీ హైకోర్టుల్లోకూడా ఖన్నా ప్రాక్టీసు చేసారు. రాజ్యాంగ న్యాయసూత్రాలు, టాక్సేషన్, మధ్యవర్తిత్వం ఇంకా అనేక అంశాలపై సంజీవ్‌ఖన్నాకు మంచి పట్టు ఉన్నట్లు ఇప్పటికీ న్యాయకోవిదులు చెపుతారు. ఆదాయపు పన్ను శాఖకు స్థాయీ సంఘ కౌన్సెల్‌గా కూడా వాదించారు. ఢిల్లీహైకోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా వాదించారు. కొన్ని కేసులకు కోర్టు ఆయన్ను అమికస్‌క్యూరీగా కూడా నియమించింది. ఢిల్లీ ఎన్సీఆర్‌కు ఆయన స్టాండింగ్‌కౌన్సిల్‌గా కూడా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా 2005లో వచ్చారు. శాశ్వత న్యాయమూర్తిగా 2006లో నియామకం పొందారు. ఢిల్లీ హైకోర్టు, ఢిల్లీ జ్యుడిషియల్ అకాడమి, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్, జిల్లాకోర్టు మీడియేషన్ సెంటర్లకు సైతం నేతృత్వం వహించారు. 2019 జనవరి 18వ తేదీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఆయన జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థకు ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సుప్రీం చీఫ్‌జస్టిస్‌గా పదోన్నతి పొందిన తర్వాత ఆయన 2025 మే 13వ తేదీ రిటైర్ కానున్నారు.

# తీరం దాటుతున్న దానా తుపాను

>> కాశం ఉంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై ఉంటుందని ఐఎండి డిజి డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. తుపాను తీరం దాటాక ఉత్తరవాయవ్య దిశగా కదులుతుందని, ఆప్రభావంతో దక్షిణ జార్ఖండ్‌లోకూడా వర్షాలు కురుస్తాయన్నారు. భారీనుంచి అతిభారీ వర్షాలు ఉంటాయి. గురు,శుక్రవారాల్లోజార్ఖండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వివరించారు. ఇక తీవ్ర తుపాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్రతీరప్రాంతం నుంచి పర్యాటకులతోపాటు స్థానికులను అధికారులు సురక్షితప్రాంతాలకు తరలించారు. భద్రక్‌జిల్లాలో బలమైనగాలులు వీస్తున్నాయి. తుపాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా ధృక్పథంతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధం అయింది. నౌకాదళకమాండ్ ఒడిశా, ఎపి, పశ్చిమబెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలు పర్యవేక్షిస్తోంది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే వర్షాలు కుండపోతగా కురుస్తాయన్న సమాచారంతో పశ్చిమబెంగాల్‌లోని తీరప్రాంత జిల్లాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. తుపాను భితర్‌కర్ణికనేషనల్ పార్కు, ధమ్రాపోర్టు సమీపంలో తీరం దాటుతుందని మెట్ అధికారులు ప్రకటించారు. ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరప్రాంతాల్లోను, పూరి, సాగర్ ఐలాండ్ ప్రాంతాల్లో గురువారం అర్ధరాత్రినుంచి శుక్రవారం వేకువఝామువరకూ కూడా 110 కిలోమీటర్ల వేగంతోకూడిన ఈదురు గాలులతోకూడిన భారీ వర్షాలుంటాయని హెచ్చరించడంతోబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని తీరప్రాంత జిల్లాల్లోని లోతట్టువాసులను ఖాళీచేయిస్తున్నారు.

## జగన్ ఒక్క పైసా ఇవ్వలేదు..

# ఇవ్వడు: హోంమంత్రి అనిత

**విజయనగరం, అక్టోబరు 24: ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌తీరు హుద్‌హుద్‌నుంచి చూస్తూనే ఉన్నామని, ఆయన ప్రకటిస్తాడు కానీ ఒక్క పైసాకూడా ఇవ్వడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అపహాస్యంచేసారు. ఆడపిల్లల్ని అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాల్నదే జగన్ ఆలోచన అని అంతకుమించి ఆయన సాధించింది, శోధించింది ఏమీలేదని ఎద్దేవాచేసారు. గురువారం ఆమె జిల్లాలోని గుర్ల గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను భయపెడుతూ సానుభూతి పొందడం జగన్‌కి అలవాటేనని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్ ఒక్కరినికూడా ఎందుకు పరామర్శించలేదని ఆమె ప్రశ్నించారు. కలలోకి ఏది వస్తే అది మాట్లాడటం ఆయనకి అలవాటు అని దెప్పిపొడిచారు. ఇదే సందర్భంలో ఆమెజిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన వాటిని ఉటంకిస్తూ కూటమి ప్రభుత్వాన్ని సమర్థించారు.

# హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

>> పతి ఆమోదం లభించింది. వీరి నియామకంకోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఎపి హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఎక్స్‌లో వెల్లడించారు. అలాగే కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్దయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎపి హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు సిజెగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఎపి హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది.

## చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు

# బదలీ చేసారనేది పచ్చి అబద్ధం

## పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదలీ చేసారనేది పచ్చి అబద్ధమని ఆయన సోదరి, పిసిసి అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించారు.ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్‌గా అభివర్ణించారు, ఆస్తుల వ్యవహారంలో షర్మిల తన అన్న జగన్‌ను పలు ప్రశ్నలు సంధించారు. ఆస్తులపై ప్రేమతో రక్తబంధం అనుబంధాలను మార్చారన్నారు. కుటుంబవిషయాలను రోడ్లమీదకు తీసుకుని వచ్చారు ఇది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకుని వెళ్లారు.

ఆస్తులు లాక్కొవడానికి కారణాలు చెబుతున్నారు, వాటిలోనిజంలేదు, ఇడి కేసులు బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారు. కానీ వాస్తవం లేదన్నారు. ఇడి కేసులు, బెయల్ రద్దవుతుందని కారణాలు చెబు తున్నారు. సరస్వతి కంపెనీ షేర్లును ఇడి అటాచ్ చేయలేదన్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం చేసారు.కాలగతిలో అదేమైందన్నారు. అప్పుడు అసలు బెయిల్ సంగతి గుర్తురాలేదన్నారు. 2021 క్లాసిక్, నందూరు ఫేర్ల కొనుగోలు ఎలా అనుతినిచ్చారు? అప్పుడు బెయిల్ సంగత ఏమైంద న్నారు.భార్య ఆమె తల్లి షేర్ల గిఫ్ట్ డీడ్ ఎలా ఇచ్చారు ? అని షర్మలను ప్రశ్నించారు.

# చంద్రబాబూ... మీ ఇళ్లల్లో గొడవలు లేవా?

## మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయనగరం, అక్టోబరు 4 (ప్రభాతవార్త ప్రతినిధి):** చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఇష్యూస్‌ని కవరప్ చేసే ప్రయత్నం చేస్తున్నారని మాజీ సిఎం, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ ఆక్షేపించారు. వంద రోజుల పాలన, సూపర్‌సిక్స్ పథకాల గురించి అడిగితే తిరుపతి లడ్డు అంశాన్ని తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. గురువారం ఆయన జిల్లాలోని గుర్ల గ్రామాన్ని సందర్శించి డయేరియా బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబుతో పాటు కొన్ని పత్రికలు, ఛానెళ్లపై మండిపడ్డారు. తమ కుటుంబ ఆస్తులు, పంపకాలపై వచ్చిన కథనాలపై స్పందిస్తూ ఇలాంటి గొడవలు మీ ఇళ్లల్లో లేవా అని చంద్రబాబుతో పాటు ఆయా పత్రికలు, ఛానెళ్ల యజమాన్యాలని ప్రశ్నించారు. తమ కుటుంబ వ్యవహారాలను జగన్ 'ఘర్ ఘర్‌కి కహానీలు'గా అభివర్ణించారు. విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో ఇంత దారుణం జరిగితే పట్టించుకోని చంద్రబాబు తాను ఇక్కడికి వస్తున్నానని ఇవాళ్టికి ఇవాళ తన ఫోటోతో పాటు తన చెల్లి, తల్లి ఫోటోలు వేయించారని జగన్ మండిపడ్డారు. లేని పోని వాటిని క్రియేట్ చేయడం, వక్రీకరించడం మానుకుని పరిపాలనపై దృష్టి సారించాలని బాబుకి సూచించారు.

**అసహనం...**

పాత్రికేయులతో మాట్లాడుతున్న సమయంలో జగన్ అసహనానికి గురయ్యారు. అక్కడికి వచ్చిన జనం అరుపులు, కేకలు వేయడంతో ఆపాలని ఆయన పదే పదే విజ్ఞప్తి చేశారు. అయినా జనం వినకపోవడంతో తన మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా ఆపాలని మరోసారి కోరారు. అప్పటికీ కేకలు ఆపకపోవడంతో వెళ్లిపోమంటే వెళ్లిపోతానని అంటూ వెళ్లిపోయేందుకు సిద్ధమైపోయారు. దీంతో స్థానిక నాయకులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. మాజీ డిప్యూటీ సిఎం పాముల పుష్పశ్రీ వాణి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా.3.23,
పుష్యమి ఉ.7.39
వర్జ్యం : రా.9.34-11.19
దు.ఉ.8.30-9.16,(2) మ.12.23-1.09
శుభసమయం: ఉ.9.25-10.45,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక లావాదేవీలు కొంత నిరాశ పరుస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుతుంది.

**మిథునం:** జీవిత భాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు దక్కించుకొంటారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటాబయటా అనుకూలం.

**సింహం:** ఉద్యోగులలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** చర్చలు మందకొడిగా సాగుతాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. అందరిలోనూ గుర్తింపు పొందుతారు.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** కళాకారులు, రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆదాయమార్గాలు మెరుగుపడును. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 24/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 162640
2nd Prize Rs.7000/- 53996
3rd Prize Rs.3500/-
22822 28171 37888 46743 58303
62159 62533 73914 82268 86438
4th Prize Rs.200/-
2163 2379 2588 3544 3932
4534 7634 8380 9763 9775
5th Prize Rs.100/-
1008 2446 3029 3539 3709
3927 6382 7418 8392 9523
6th Prize Rs.50/-
0029 1774 3759 5129 6656 8454
0227 1797 3788 5153 6883 8485
0235 2079 3851 5484 6926 8652
0257 2167 4026 5488 6980 8715
0387 2260 4199 5508 7125 9094
0411 2265 4232 5668 7307 9190
0521 2283 4269 5671 7314 9368
0560 2493 4480 5812 7472 9383
0627 2591 4614 5830 7583 9411
0704 2741 4629 6007 7620 9488
0860 2879 4635 6051 7916 9576
1171 3091 4808 6095 7919 9581
1193 3242 4867 6347 7969 9792
1554 3367 4891 6349 8103 9839
1569 3533 4981 6435 8159 9917
1610 3568 5029 6482 8366
1662 3667 5117 6566 8446

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 162413
2nd Prize Rs.7000/- 72725
3rd Prize Rs.3500/-
07604 07639 12641 14992 17126
25598 41386 58077 69829 84389
4th Prize Rs.200/-
0730 1095 1331 2421 2446
5198 5630 6136 6882 9210
5th Prize Rs.100/-
1238 1600 1686 2830 4059
4748 5234 5594 6024 9084
6th Prize Rs.50/-
0210 1355 2469 4388 6533 8618
0268 1358 2870 4841 6545 8826
0269 1425 2914 4856 6582 8964
0405 1657 2950 4913 6596 9020
0512 1780 3073 4983 6710 9050
0622 1804 3076 5016 6743 9073
0628 1864 3439 5082 6925 9105
0631 1907 3466 5460 7356 9362
0708 1990 3801 5519 7546 9389
0712 2086 3821 5538 7635 9393
0820 2118 3822 5982 7751 9419
0866 2320 4014 6018 7795 9493
0878 2357 4051 6089 7930 9623
0885 2423 4091 6092 7936 9662
0917 2424 4167 6113 8158 9774
1097 2462 4179 6175 8360
1302 2463 4294 6337 8500

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 472631
2nd Prize Rs.7000/- 18374
3rd Prize Rs.3500/-
01918 07095 28472 61474 61697
64170 69603 88279 92463 92830
4th Prize Rs.200/-
0058 1909 2039 2258 4793
7561 8430 8559 8735 8939
5th Prize Rs.100/-
0280 0978 3616 4247 6708
7165 7278 8003 8695 9665
6th Prize Rs.50/-
0104 1430 3174 4711 6493 9086
0109 1449 3213 5027 6857 9088
0131 1491 3286 5226 6973 9158
0333 1518 3298 5259 7077 9211
0392 1564 3327 5307 7138 9304
0485 1614 3648 5383 7385 9307
0674 1670 3678 5424 7573 9351
0779 2077 3682 5658 7651 9381
0828 2086 3976 5713 7959 9545
0847 2230 4038 5776 8046 9555
0883 2277 4053 5824 8398 9640
0928 2297 4068 5902 8426 9693
0947 2555 4105 6011 8431 9698
0950 2597 4132 6070 8623 9731
0959 2649 4271 6325 8868 9950
1125 2776 4379 6401 8975
1161 3155 4486 6422 9028

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 354499
2nd Prize Rs.7000/- 54711
3rd Prize Rs.3500/-
07372 09257 15705 18166 23941
33450 39169 57370 70997 77542
4th Prize Rs.200/-
4350 5355 5538 5583 7041
7478 8192 8203 9229 9506
5th Prize Rs.100/-
0807 1571 2553 3697 3727
4435 4583 4759 5584 5959
6th Prize Rs.50/-
0017 1393 3189 5059 7080 8445
0315 1399 3192 5254 7166 8486
0363 1415 3287 5377 7203 8674
0373 1440 3448 5465 7315 8733
0399 1641 3922 5511 7361 9047
0442 2127 3979 5539 7426 9278
0528 2139 3999 5550 7544 9444
0739 2284 4059 5769 7610 9526
0800 2380 4083 6031 7724 9563
0899 2660 4226 6114 7941 9573
0993 2807 4267 6349 8003 9691
1011 2881 4395 6364 8110 9742
1020 2935 4530 6436 8228 9802
1046 2939 4584 6472 8233 9813
1095 2992 4620 6711 8237 9866
1167 2994 4730 6870 8396
1192 3099 4951 7077 8421

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 811216
2nd Prize Rs.7000/- 13534
3rd Prize Rs.3500/-
31940 34355 37884 50362 57554
58756 66544 69938 76742 97490
4th Prize Rs.200/-
0660 1465 2065 3779 6318
6876 7565 7981 8076 9897
5th Prize Rs.100/-
1016 1153 3049 4120 4298
4621 6303 7224 8320 9803
6th Prize Rs.50/-
0123 1714 3250 4896 6689 8394
0156 1824 3252 5005 6795 8525
0167 2029 3294 5105 6848 8527
0173 2269 3299 5137 7016 8703
0192 2284 3414 5197 7017 8864
0195 2360 3502 5284 7093 9090
0236 2394 3558 5343 7213 9091
0298 2398 3587 5361 7260 9109
0440 2500 3617 5426 7402 9153
0449 2521 3676 5819 7458 9365
0474 2596 3919 6016 7702 9417
0753 2635 3985 6118 7727 9651
0871 2645 4056 6177 7780 9757
1077 2707 4169 6387 7802 9767
1169 3043 4354 6401 7858 9932
1319 3127 4446 6404 7874
1671 3176 4553 6595 8087

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 382288
2nd Prize Rs.7000/- 96232
3rd Prize Rs.3500/-
04309 13092 20888 39129 51701
56244 57094 61675 81454 87888
4th Prize Rs.200/-
0470 0722 0893 3996 4963
6450 6815 6876 8660 8931
5th Prize Rs.100/-
0164 0813 1092 3400 3594
3838 6046 6998 7379 7616
6th Prize Rs.50/-
0057 1973 3465 5338 7163 8861
0087 2034 3527 5449 7191 8944
0177 2087 3538 5667 7199 8962
0300 2106 3584 5676 7213 9127
0376 2469 3655 5961 7378 9154
0460 2607 3711 6003 7731 9248
0575 2720 4040 6087 7785 9256
0715 2807 4071 6206 7816 9288
0871 2820 4193 6225 7923 9378
0875 2888 4215 6253 8028 9471
0896 2982 4335 6421 8039 9694
0942 3003 4464 6424 8156 9770
1094 3193 4556 6814 8250 9872
1103 3195 4804 7016 8370 9930
1213 3205 5098 7028 8437 9980
1255 3382 5259 7054 8588
1963 3455 5315 7124 8608

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 718135
2nd Prize Rs.7000/- 03811
3rd Prize Rs.3500/-
10407 30124 39171 41521 46079
61407 61752 61892 72473 86818
4th Prize Rs.200/-
0590 1885 2535 3420 8934
9065 9409 9639 9826 9905
5th Prize Rs.100/-
2955 3910 4411 5026 5252
7156 7165 7696 8645 8998
6th Prize Rs.50/-
0244 1463 3475 5139 6266 8836
0299 1535 3554 5208 6537 8855
0474 1581 3637 5338 6540 9086
0488 1649 3679 5509 6543 9302
0570 1689 4166 5553 6711 9449
0613 1724 4178 5562 7032 9484
0669 2033 4214 5587 7047 9526
0713 2142 4449 5607 7104 9561
0741 2233 4547 5693 7184 9574
0750 2289 4696 5715 7486 9637
0914 2748 4718 5763 7669 9641
0943 2865 4932 5783 7911 9857
1044 2888 4975 5837 7984 9926
1100 3029 4978 5931 8266 9940
1296 3034 5050 5961 8513 9958
1359 3186 5072 6124 8618
1426 3333 5102 6261 8681

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 766347
2nd Prize Rs.7000/- 38214
3rd Prize Rs.3500/-
11361 13325 31822 37816 45909
51323 69663 81143 87243 95063
4th Prize Rs.200/-
0057 0465 1687 2024 2946
3122 3641 3878 6636 9867
5th Prize Rs.100/-
0094 0570 2178 4404 5479
5543 7057 8242 9082 9984
6th Prize Rs.50/-
0076 1525 3030 5301 6571 8394
0258 1537 3091 5334 6609 8434
0275 1670 3499 5357 7255 8576
0427 1679 3677 5370 7424 8728
0493 1721 3711 5400 7782 8907
0503 1759 3728 5419 7785 9084
0739 2153 4334 5656 7823 9123
0925 2283 4499 5705 7880 9187
0957 2525 4504 5832 7907 9508
0965 2599 4547 5842 7968 9544
1056 2608 4572 5957 7995 9623
1075 2728 4887 6012 8116 9674
1332 2815 4951 6304 8122 9678
1349 2858 5058 6333 8140 9887
1414 2867 5109 6387 8204 9924
1429 2909 5121 6439 8264
1456 3001 5125 6494 8313

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 574834
2nd Prize Rs.7000/- 96492
3rd Prize Rs.3500/-
17181 28245 28568 39326 39932
41145 52799 63783 85370 96264
4th Prize Rs.200/-
1513 1880 1918 2566 3119
6139 6508 6575 7734 9701
5th Prize Rs.100/-
0767 2110 2486 4841 7586
8009 8281 9284 9767 9800
6th Prize Rs.50/-
0109 1966 3880 5156 6414 8501
0124 2005 3886 5277 6613 8604
0381 2042 3889 5287 6668 8742
0499 2151 3914 5299 6777 8793
0765 2160 3921 5342 6878 8875
0781 2311 4002 5403 6957 8954
0908 2324 4033 5588 7001 9000
1009 2389 4372 5709 7086 9051
1036 2456 4426 5782 7411 9098
1081 2482 4456 5867 7496 9346
1120 2999 4619 5921 7619 9418
1237 3369 4832 6060 7695 9434
1243 3444 4938 6161 7743 9528
1470 3468 4969 6241 7844 9546
1605 3480 5026 6273 8035 9799
1694 3550 5072 6287 8072
1803 3715 5076 6382 8280

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 248334
2nd Prize Rs.7000/- 90537
3rd Prize Rs.3500/-
10162 24022 24729 27056 34421
41369 46061 52543 64681 95915
4th Prize Rs.200/-
0931 3324 3428 3644 3784
4638 5235 7287 9022 9873
5th Prize Rs.100/-
2457 4324 6789 6833 6858
7229 8771 9234 9288 9343
6th Prize Rs.50/-
0010 1386 3806 5243 6929 8855
0127 1642 3845 5267 7005 8884
0215 1762 4017 5378 7033 9000
0237 1807 4038 5385 7145 9028
0362 1861 4239 5676 7221 9093
0376 1905 4242 5775 7223 9100
0398 2226 4365 5828 7336 9133
0461 2239 4430 5832 7542 9175
0572 2646 4695 6005 7832 9218
0616 2675 4758 6068 8173 9460
0714 2717 4883 6126 8251 9581
0727 2727 4916 6358 8318 9755
0950 2995 4966 6564 8406 9774
1075 3049 4986 6595 8567 9788
1189 3096 5001 6679 8624 9915
1285 3491 5036 6800 8746
1378 3713 5069 6818 8823

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 983649
2nd Prize Rs.7000/- 76125
3rd Prize Rs.3500/-
00915 23498 28846 33934 34727
46020 51734 53029 82922 98261
4th Prize Rs.200/-
1076 2809 2866 3795 4070
4328 5287 5642 9018 9914
5th Prize Rs.100/-
0050 0085 1285 3214 5422
6679 8978 9104 9130 9243
6th Prize Rs.50/-
0070 1815 3484 4585 6718 8201
0098 1817 3511 4678 6809 8335
0147 1831 3562 4699 6904 8386
0258 2068 3574 4758 6951 8511
0335 2270 3602 4800 6999 8582
0652 2396 3619 4940 7161 8682
0673 2658 3667 5391 7213 8690
0714 2682 3809 5482 7346 9200
0763 2834 3829 5538 7364 9481
0823 3044 3927 5542 7405 9486
0873 3067 3929 5706 7418 9646
1033 3165 4270 5768 7602 9687
1582 3198 4353 5853 7753 9884
1592 3304 4410 6279 7796 9949
1716 3333 4433 6356 7858 9966
1719 3411 4455 6686 7901
1790 3426 4509 6714 8010

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 816865
2nd Prize Rs.7000/- 62751
3rd Prize Rs.3500/-
16215 27366 38107 49464 51868
62340 73567 73787 84632 95575
4th Prize Rs.200/-
0055 0159 1639 2504 2986
3099 3238 4889 5214 8726
5th Prize Rs.100/-
0113 0432 0598 1021 1515
2715 3020 3632 5989 8513
6th Prize Rs.50/-
0105 1593 3574 5343 6919 8273
0148 1768 3613 5482 7130 8311
0258 1973 3740 5516 7227 8314
0417 2042 3830 5539 7237 8406
0456 2118 3904 5570 7340 8422
0522 2142 4112 5576 7453 8985
0541 2291 4302 5676 7717 9197
0617 2306 4444 5865 7760 9282
0692 2409 4447 6171 7886 9336
0703 2543 4515 6261 7967 9340
0723 2585 4638 6296 8024 9353
0844 2648 4851 6379 8066 9600
0906 2961 5049 6407 8109 9750
1116 3063 5086 6505 8177 9808
1150 3226 5122 6568 8205 9866
1358 3287 5285 6717 8237
1439 3540 5293 6756 8268




ఎస్ఆర్ఎం విద్యార్థిని నిత్యకు రూ.50వేల చెక్కును ప్రదానం చేస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు,జనార్ధన్‌రెడ్డి

# ఎస్ఆర్ఎం విద్యార్థులకు సిఎం ప్రశంసలు

## - రూ.50వేల నగదు బహుమతి అందజేత

**మంగళగిరి,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం, ఏపి డ్రోన్ కార్పొరేషన మరియు కేంద్ర పౌర విమానయాన శాఖలు సంయుక్తంగా సోమ, మంగళవారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్రోన్ సమ్మిట్‌కు ముఖ్యఅతిధిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎస్ఆర్ఎం విద్యార్థులు ప్రదర్శించిన డ్రోన్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌ను తిలకించి ప్రశంసలు కురిపించారు.మల్లి స్పెక్ట్రల్ ఇమేజింగ్,మెషిన్ లెర్నింగ్,డ్రోన్ టెక్నాలజీలను అనుసంధానం చేసి సరస్సులు,నదుల్లోని నీటి నాణ్యతను గుర్తించే శాస్త్ర సాంకేతికతను విద్యార్థులు తయారుచేసి డ్రోన్ సమ్మిట్ ప్రదర్శనలోఉంచారు.ఈ ప్రాజెక్టు వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యార్థులు నిత్య,సుమయాఫ్రీన్,హితేశ్వరరాజులను అభినందించారు. రూ.50వేల నగదు బహు మతిని కూడా అందజేశారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రణవ్ పెద్దింటి,డాక్టర్ హరీష్‌లు ఈ ప్రాజెక్టుకు మెంటార్లుగా వ్యవహరించారు. యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ అరోరా.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రవితేజలు విద్యార్థులను అభినందించారు.

# నేటి నుంచి జాతీయస్థాయిలో పశుగణన

## రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలకు సంబంధించిన పశువుల వివరాలు నమోదు

## 21,173 గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో సమాచార సేకరణ

## పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల కార్యదర్శి యమ్.యమ్. నాయక్

**సచివాలయం. అక్టోబర్ 24. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు 21వ అఖిల భారత పశు గణన చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖల కార్యదర్శి యమ్.యమ్. నాయక్ తెలిపారు. గురువారం పశు సంవర్ధక శాఖ కార్యాలయం నుండి ఆ శాఖ కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులకు 21వ అఖిల భారత పశు గణన నిర్వహణపై తగు సలహాలు, సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మన రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల కుటుంబాలకు సంబంధించిన పశువుల వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. విషయ సేకరణదారులు మీ గృహ సందర్శనకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు మరియు కోళ్ళు సంఖ్యపై సరైన సమాచారాన్ని వారికి అందించాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు గుర్తుగా ప్రతి ఇంటి ముందు తలుపు యొక్క కుడి ఎగువ మూలన స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన భవిష్యత్ ప్రణాళిక మరియు విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఇది పశు సంవర్ధక రంగానికి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాలు సమర్ధవంతంగా రూపొందించడానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయంపై ఆదారపడిన కుటుంబాలకు పశు పోషణ అదనపు ఆదాయాన్ని అందిస్తుందన్నారు. అనేక భూమిలేని కుటుంబాలకు ప్రాధమిక జీవనోపాధిగా పని చేస్తుందన్నారు. పశు పోషణ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు మరియు సంక్షోభ సమయాల్లో గ్రామీణ ప్రాంతాలలో కీలకమైన ఆదాయ వనరుగా ఉంటుందన్నారు. పశు గణన ప్రతి ఐదు సంత్సరాలకు ఒకసారి నిర్వహించడుతుందన్నారు. పశు గణన మొట్ట మొదటి సారిగా 1919, 1920వ సంవత్సరంలో నిర్వహించారన్నారు. అప్పటి నుండి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి నిర్వహిస్తారన్నారు. ఇప్పటి వరకు 20 పశు గణనలు నిర్వహించబడ్డాయని మరియు చివరి పశు గణన 2019లో చేశారన్నారు. 21వ పశు గణన 25 అక్టోబర్ 2024న ప్రారంభం కానుందన్నారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదేలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు మరియు వివిధ రకాల కోళ్ళు, పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ భాగస్వామ్యంతో భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన అండ్రాయిడ్ అప్లికేషన్‌ను ఉపయోగించి ఈ పశు గణన ఆన్ లైన్‌లో నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ పశు గణనలో 5390 వంటి విషయ సేకరణదాలు, 1237 మంది సూపర్‌వైజర్లు, 45 మంది స్క్రూనీ ఆఫీసర్లు మరియు ఇతర ఫీడ్డ్ సిబ్బంది ఉంటారన్నారు. 21173 గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలలో (17244 గ్రామీణ గ్రామాలు మరియు 3929 పట్టన వార్డులు) గృహ మరియు గృహేతర వ్యక్తుల నుండి సమాచారం సేకరిస్తారన్నారు. 21వ పశు గణన మన రాష్ట్రంలో నిర్వహించడానికి 5390 ట్రావెలింగ్ కిట్లు, 60 వేల వాల్ పోస్టర్లు, 1.50 కోట్ల గృహ స్టిక్కర్లు మరియు 8 వేల ఐడీ కార్డులతో సహా కీలకమైన మెటీరియల్‌ను పశు గణన కార్యకలాపాలు సజావుగా జరిగేలా జిల్లాలకు పంపిణి చేయడం జరిగిందన్నారు.



## అంతర్జాతీయ ఓపెన్ చెస్ విజేతను అభినందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** థాయిలాండ్ లో ఈ నెల జరిగిన పట్టాయ శ్రీరాచా ఓపెన్ చెస్ చాంపియన్షిప్ షిప్-2024 ను, విజయవాడకు చెందిన గ్రాండ్ మాస్టర్ మునునూరి రోహిత్ లలిత్ బాబ విన్నర్ ట్రోపి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయవా క్యాంపు కార్యాలయంలో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. లలితను మంత్రి అభినందించి ప్రోత్సహించారు.

## ఎపిపిఎస్సీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ



**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్ పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారిణి ఎ.ఆర్.అనురాధ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ బందర్ రోడ్డులోని ఏపీపీఎస్సీ కార్యాలయంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఏపీపీఎస్సీ కార్యదర్శి జె.ప్రదీప్ కుమార్ ఆమెతో పదవీ ప్రమాణస్వీకరాం చేయించారు. ఎ.ఆర్. అనురాధకు బోర్డు సభ్యులు , కార్యదర్శి సహా అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీపీఎస్సీలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నియామకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో ఛైర్ పర్సన్ సమీక్షించారు. గ్రూప్ 1 , గ్రూప్ 2 సహా నిర్వహించాల్సిన పలు నియామక పరీక్షలు ,ఇంటర్వ్యూలపై ఆరాతీశారు. పలు ఉద్యోగాలు భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనలు కొత్తగా నోటిఫికేషనులన, ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ప్రాథమికంగా చర్చించారు. వీటిపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

## వైఎస్సార్సీ మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వెలగపూడిలో మరియమ్మ అనే మహిళ హత్య కేసులో నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ పిటిషన్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం సురేష్ ఈ కేసులో అరెస్టై గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# డయేరియా మరణాలను కప్పిపుచ్చేందుకు కూటమి పెద్దల యత్నం

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమర్శ



డయేరియాతో మృతి చెందిన కుటుంబీకులను ఓదారుస్తున్న జగన్మోహన్‌రెడ్డి

**గుర్ల, (విజయనగరం జిల్లా), అక్టోబరు 24 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని మండల కేంద్రం గుర్లలో డయేరియా మరణాలను కప్పిపుచ్చేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించారని మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విమర్శించారు. డయేరియా మరణాలు సంభవించిన గుర్లలో ఆయన గురువారం పర్యటించారు. బాధితులను పరామర్శ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మరణాలపై అధికారులు, మంత్రులు చెప్పిన మాటలకు పొంతన లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. గుర్లలో డయేరియా వల్ల ఏకంగా 14 మంది మరణించారని ఆయన పేర్కొన్నారు అయినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన కనీస స్థాయిలో కూడా లేదని ఆరోపించారు. ఇష్యు పెద్దది కావడంతో చంద్రబాబునాయుడు ఎట్టకేలకు ఒప్పుకుని 8 మంది మరణించారని ప్రకటించారని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటించి పది మరణాలు అని చెప్పారని జిల్లా కలెక్టర్ దారుణంగా ఒకే ఒక్కరే మరణించారని చెప్పారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామ స్వరాజ్యం ఎలా తయారయిందో చెప్పడానికి గుర్ల గ్రామం ఒక ఉదాహరణగా చెప్పుకోచ్చని అన్నారు గుర్లలో తాగునీరు బాగాలేక డయేరియాతో మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. మరణాల సంఖ్యను తక్కువ చేసి చూపించేందుకు మంత్రులు, అధికారులు ప్రయత్నించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి ఆనుకుని ఉన్న చంపావతిలో దారుణాతి దారుణ పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయిన తర్వాత రక్షిత మంచినీటి పథకాలు మెయింటనెన్స్ రెన్యువల్‌కూడా చేయలేదని విమర్శించారు. దాని ఫిల్టర్లు మార్చారా?లేదా? కనీసం క్లోరినేషన్ జరిగిందా ? అన్న కనీసం ఆలోచన కూడా లేదని ఆయన ఆరోపించారు. గ్రామంలో సచివాలయం ఉన్నా శానిటేషన్ చేయాలన్న ఆలోచన కూడా రాలేదని జగన్ ఆరోపించారు. ఈ మండలానికి సంబంధించి 345 మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో అంత కంటే ఎక్కువగా దాదాపు 450 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఇప్పటికీ గరివిడి, గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో డయేరియా కేసులు ఉన్నాయని జగన్ తెలిపారు. డయేరియా బాధితులను మెరుగైనవైద్యంకోసం ఇటు జిల్లా కేంద్రం విజయనగరం గాని, అటు విశాఖపట్నంగాని ఎందుకు పంపించలేకపోయారని జగన్ ప్రశ్నించారు.గుర్లలో డయేరియాతో 14 మంది మరణించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మరి ప్రభుత్వానికి బాధ్యతలేదా అని ఆయన ప్రశ్నించారు. తాము విపక్షంలో ఉన్నా బాధితులను పార్టీ నుంచి ఆదుకుంటామని, డయేరియాతో మరణించిన వారికి చెరో 2 లక్షల రూపాయిల వంతున ఆర్థిక సాయం చేస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు డైవర్షన్‌పోలిటిక్స్ ఆపి వాస్తవాలను ప్రజలతో పంచుకోవాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, వరుదు కళ్యాణి , మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్; ధర్మాన కృష్ణదాస్,బొత్స అప్పలనర్సయ్య, పాముల పుష్పశ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాను అదుపు చేయాలి

## వాటర్ ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లు ఏర్పాటు చేయిస్తాం

## డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే యరపతినేని పర్యటన



**పిడుగురాళ్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త:** డయేరియాను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. గురువారం దాచేపల్లి పట్టణంలోని 12వ వార్డు నారాయణపురంలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సైడు డ్రెయిన్లు, తాగునీటి పంపులు, పైపులైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ డయేరియా సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. డయేరియా ప్రభావిత కాలనీలో రూ. 25 లక్షలతో వాటర్ ఫిల్టర్ బెడ్‌లు, పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం డయేరియాతో మృతిచెందిన బండారు చిన వీరయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. అలాగే నారాయణపురం రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ హాస్పిటల్‌లో డయేరియాతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే యరపతినేని పర్యటనలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎం హెచ్‌వో రవి, ఆర్డీవో మురళీకృష్ణ, దాచేపల్లి మున్సిపల్ కమిషనర్ అప్పారావు, తహసీల్దార్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఓల సమస్యలు పరిష్కరిస్తాం: రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా

**విజయవాడ, అక్టోబర్ 24, ప్రభాత'వార్త' :** వీఆర్‌ఓల సమస్యలను పరిష్కరిస్తామని రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా హామీ ఇచ్చారు. గురువారం వీఆర్‌ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మినారాయణలు సిసోడియాను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతించారు. ముఖ్యంగా వీఆర్‌వోల సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు వన్‌టైం సెటిల్మెంట్, రేషియో పెంపు, 154జిఓ అమెండ్‌మెంట్ చేసి అర్హులైన వీఆర్‌ఓలకు వన్‌టైం సెటిల్మెంట్‌గా సీనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరారు. గ్రేడ్2 నుండి గ్రేడ్1 ప్రమోషన్లు కల్పిస్తూన్న జిఓ 166 ఇచ్చి సంవత్సరంన్నర కావస్తున్నా అమలు చేయలేదని, ఖాళీగా వున్న 1200 గ్రేడ్ 1 పోస్టులను భర్తి చేయాలన్నారు. బయోమెట్రిక్ వల్ల ఇబ్బందులను పరిష్కరించాలని కోరగా సిసోడియా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సిఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం..

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం రేపింది. ఏదో జంతువును మింగి మీడియా పాయింట్ వద్ద కొండచిలువ చనిపోయినట్లు అక్కడి వారు గుర్తించారు. వెంటనే సీఎం భద్రతా సిబ్బందికి సమాచార మిచ్చారు. కొండచిలువను తొలగించారు.

# తిరుమల సమాచారం

## అన్నప్రసాదానికి దాతలు విరాళాలిస్తే వారి పేరున భక్తులకు వడ్డింపు

### - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా... వేంకట రమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు అందించేలా ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మార్పులు తీసుకున్నారు.

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలి

### - వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని, ఆ దిశగా ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకుంటుందని వైద్యఆరోగ్యశాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి.కృష్ణబాబు తెలిపారు. సంక్షేమపథకాలు, పలు రకాల వైద్యసేవలను పేదప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గురువారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి విఐపి విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కాలినడకన తిరుమలకు నందమూరి రామకృష్ణ

### - నేడు అభిషేకసేవలో దర్శనం



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గతంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు రావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కులు తీర్చుకునేందుకు సినీనిర్మాత,స్వర్గీయ ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ తిరుమలకు వచ్చారు. గురువారం సాయంత్రం అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరు కున్నారు. ఆయన శుక్రవారం ఉదయం స్వామివారి అభిషేకసేవలో పాల్గొంటారు. చంద్రబాబు నాయుడు సిఎం కావాలని మొక్కుకున్న కోరిక తీర్చడానికి వచ్చానని అన్నారు.

## స్వామివారికి మొక్కులు తీర్చుకున్నాం

### - సినీ నిర్మాత దిల్‌రాజు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి తాము మొక్కులు తీర్చుకున్నామని, తలనీలాలు సమర్పించినట్లు సినీనిర్మాత దిల్‌రాజు తెలిపారు. దిల్‌రాజు దంపతులు గురువారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించండి:మంత్రి నారాయణ

## - పల్నాడు జిల్లా దాచేపల్లి అంజనాపురం కాలనీలో డయేరియా పరిస్థితులపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్

విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు స్వచ్ఛమైన,కలుషితంగాని మంచినీరు అందించాలనీ ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు.,పలు ప్రాంతాల్లో డయేరియా కేసులు అధికమవుతున్న దశలో అధికారులు అప్రమత్తమయి, ముందస్తు నియంత్రణ చర్యలు చెట్టాలన్నారు.ఎక్కడైనా నీటి కాలుష్యాన్ని గుర్తిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పల్నాడు జిల్లా దాచేపల్లిలోని అంజనాపురం కాలనీలో వాంతులు, విరేచనాలతో ఇద్దరు వ్యక్తుల మృతిపై మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష. జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నారాయణ. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్, ఆర్డీఎంఏ హరికృష్ణ, డీఎంహెచ్ వో రవికుమార్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస్ నగర పంచాయతీ కమిషనర్ అప్పారావులతో సమీక్ష, నీరు కలుషితం కావడం వల్ల చనిపోయారా లేక వేరే కారణాలున్నాయా అనే దానిపై ఇంకా రాని స్పష్టత. స్థానికంగా ఉన్న బోర్లలో నీటిని విజయవాడ ల్యాబ్ కు పరీక్షలకు పంపాలని మంత్రి నారాయణ ఆదేశాలు. బోర్లను అన్నింటిని మూసివేసి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించిన మంత్రి. ఇద్దరు మృతి చెందడంతో పాటు మరో ఆరుగురు ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపిన కలెక్టర్. హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేయడంతో పాటు పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేసినట్లు వెల్లడి. డ్రెయిన్లతో పూడిక యుద్ధ ప్రాతిపదికన తొలగించడంతో పాటు మంచిన ఈటి బోర్లను అన్నింటిని తనికీ చేయాలని మంత్రి నారాయణ ఆదేశాలు. అవసరమైతే ఇతర మున్సిపాల్టీల నుంచి సిబ్బందిని రప్పించాలన్న మంత్రి. సాధారణ పరిస్థితి వచ్చే వరకూ మున్సిపల్ వైద్యారోగ్య శాఖ అదికారులు దగ్గరనుండి పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేసారు.

# ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలి

## మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇసుక మాఫీయా రెచ్చిపోతుందని అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన నిరుపేద రైతు తన బిడ్డ చైతన్యను వైద్య సదుపాయం కోసం తన భార్యతో శ్రీకాళహస్తి వచ్చి తిరిగి వెళుతుండగా శ్రీకాళహస్తికి సుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని దొమ్మరమిట్ట వద్ద ఓ ఇసుక ట్రాక్టర్‌ను నడుపుతున్న వ్యక్తి అదుపు తప్పి రాజేంద్ర నడుపుతున్న ద్విచక్రవాహనానికి ఢీకొనటంతో రాజేంద్ర, ఆతని తనయుడు ఐదేళ్ళ చిన్నారి చైతన్య అక్కడికక్కడే మృతి చెందారని మాజీ ఎంఎల్ఏ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పాపం ఎవరిదని ప్రశ్నించారు. గతంలో కూడా తెలుగుదేశం పాలనలో ఏర్పేడు మండలంలో 21 మంది రైతుల ప్రాణాలను బలిగొన్నారని వివరించారు. బాధిత కుటుంబాలకు భద్రత ఏదీ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎ క్కడా లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అరాచక పాలన సాగుతుందని ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇసుక మాఫీయా ఆగడాలతో 45వేల ఎకరాల ఒరైతుల ఆయకట్టుకు ముప్పు వాటిల్లిందని మధుసూధనరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక శాసనసభ్యుని అరాచకాలకు అధికారులు కూడా భయపడుతున్నారన్నారు.ముఖ్యమంత్రి పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుని కంట్రోల్‌లో పెట్టుకోవాలన్నారు.

వార్త

స్వార్థం కోసమే జీవించే వ్యక్తి తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్

# విషజ్వరాల ముట్టడిలో గిరిజనం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోపక్క కనీస వైద్య సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపు నిండ తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. భావి భారత పౌరులుగా ఎదగాల్సిన అటవీ బాలబాలికలు రేచీకటి, గ్లోకోమా, క్యాట్‌రాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్రం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగో వంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటిడిఎలు) ఏర్పాటు చేసినా ఆశించినన్ని ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో ఎన్నో గిరిజన గ్రామాలు రహదారి సౌకర్యాలు లేవు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కనివారే కాదు, కనీసం ఈనాటి వరకు బస్సు చూడని వారెందరో ఉన్నారు. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్పనేతల్లో చిత్తశుద్ధి కన్పించడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా వైద్యం విష యంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. వాతావరణంలో ఇటీవల సంభవిస్తున్న మార్పులతో చికెన్‌గున్యా, డెంగ్యూ, డయేరియా, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు విజృంభించడం, పెద్దఎత్తున ఈ బారిన పడిన వారికి వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో అంధత్వం పెరుగుతున్నదనే వార్తలు ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తున్నాయి. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు నేటికీ విఫలమవుతూనే ఉన్నాయి. వాస్తవంగా 1970 ప్రాంతంలో అప్పటివరకు సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న గిరిజన సంక్షేమాన్ని విడదీసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి యేటా ఎనిమిది వందల కోట్లతో కార్యక్రమాలు చేపట్టడం ఆరంభించారు. ఆదిలో గిరిజనప్రాంతాల్లోఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను ఏర్పాటు చేశారు. కానీ వారిని అక్కడికి పంపడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్యులను అందుబాటులో ఉంచలేకపోతున్నారనే చెప్పొచ్చు. దీనికితోడు ఆయా ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకో వడమే కాదు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అలాని ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వాలు వెళ్లలేని గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య సౌకర్యాలు కల్పించేందుకు 1977లో 'గ్రాంట్ ఇన్ ఎయిడ్ టు వలంటీర్ ఆర్గనైజేషన్ వర్కింగ్‌షెడ్యూల్డ్ ట్రైబ్స్' అనేపథకాన్ని కేంద్రప్రభుత్వం ఆనాడు అట్టహాసంగా ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఈ పథకంకింద కోట్లాదిరూపాయలు కేటాయించారు. ఇలాంటి పథకాలు ఎన్నో ఆ తర్వాత కూడా ప్రకటించారు. అయితే ఈ నిధులు దిగమింగేందుకు పుట్టగొడుగుల్లా స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొచ్చాయి. అందులో సగానికిపైగా బోగస్ సంస్థలనే చెప్పొచ్చు. అధికశాతం కాగితాలకే పరి మితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా చూసినా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నది. జీవన విధానంలో సారూప్యత కన్పిస్తున్నది. భూమి వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంది. సంప్రదాయం, సంస్కృతి, తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే పెన వేసుకొని ఉంటారు. 2001జనాభా లెక్కల ప్రకారం మన దేశజనాభాలో 8.2 శాతం (8.44కోట్లు) జనాభాఉంది. ఈ జనాభాలోనాలుగు వందల అరవై రకాల గిరిజన తెగలుండగా, వీరిలో 92 శాతంపైగా అటవీ ప్రాంతంలో వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక అధికార లెక్కల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నితెగలకు సంబంధించిన గిరిజనులు దాదాపు యాభై, అరవై లక్షలకుపైగా ఉన్నారు. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల ప్రజాధనాన్ని గిరిజనాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇందులో నాలుగోవంతు వారికి చేరినా ఈ పరిస్థితులు దాపురించే అవకాశం లేదు. రాజకీయాలకు అతీతంగా, వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్యం, విద్య కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత నేతలపైఉంది. దీనిని విస్మరిస్తేచరిత్ర క్షమించదు.

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



సర్‌జె రొనాల్డ్స్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



### ఉప ఎన్నికలు అనవసర వ్యయం

**మనదేశంలో**వివిధ స్థాయిఎన్నికల్లో ముఖ్యంగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఒక అభ్యర్థి ఒకటికి మించిన స్థానాల్లో పోటీ చేయడం ప్రజలపై అనవసర వ్యయాన్ని రుద్దడమే కాగలదు. అభ్యర్థుల్లో ఎక్కువగా అగ్రస్థాయి నాయకులే వాళ్ల గెలుపుపై నమ్మకం లేక రెండు చోట్లా పోటీ చేస్తున్నారు. రెండు చోట్లా పోటీ చేసి గెలిస్తే ఒక స్థానాన్ని మాత్రమే అట్టేపెట్టుకుని మరోదానికిరాజీనామా చేయాలి. అక్కడ ఆరు నెలల్లో ఉప ఎన్నికలు నిర్వహించాలి. అంటే నాయకులు, అభ్యర్థుల సౌకర్యం, గెలుపుకోసమే దేశ, రాష్ట్ర ప్రజలనెత్తిన అనవసరవయ్యాన్ని రుద్దుతున్నారనేది వాస్తవం. ధనమే కాకుండా అధికారోద్యోగుల ప్రజల విలువైన కాలంకూడా నష్టపోతున్నారనేది నిజం. నాయకుల సౌలభ్యం కోసం పెట్టిన ఈ వెసులుబాటు వల్ల ఈ అనవసర ఖర్చుకు బాధ్యు లెవరు, ప్రజలెందుకు భరించాలి.

-వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

**హన్మకొండ** జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెల రోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్లప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హానుమకొండ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ వేములవాడకు వెళ్లే బస్సులు వయా ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ హనుమాన్ నగర్ నుండి వెళ్లడం వల్ల అదనంగా డబ్బులు చెల్లించడంతోపాటు సమయం అంతా వృధా అవుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నయీమ్ నగర్ బ్రిడ్జి మీద నుండి బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సీటు బెల్టు ధరించాలి

**వాహన** ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి. నిబంధనలను పాటించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### కోచ్ ఫ్యాక్టరీతో ఉద్యోగ కల్పన

**కాజీపేటలో** కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుతో త్రినగరి మరింత ముందుకు వెళ్లనున్నది. చర్చలుకూడా అయిపోయిన దశలో అది ప్రారంభం కానుంది. అయితే దానికి ప్రధాన కారణం వందేభారత్, నమో రైళ్ల ప్రవేశమే కావొచ్చు. ఎందుకంటే అవి ప్రవేశపెట్టడం మూలంగా వాటికి కావాల్సిన కోచ్‌ల తయారీ అవసరం అవుతుంది. ఆ డిమాండ్‌ని తట్టుకోవడానికి పరిశ్రమల అభివృద్ధి చేయడం పరిపాటిగా మారింది. ఏదిఏమైనా పరిశ్రమల కల్పన వల్ల ఉద్యోగాలకల్పన సాధ్యంఅవుతుంది. తద్వారా కుటుంబాలు స్థిరత్వాన్ని అందుకుంటాయి. ఆర్థికప్రగతిని సాధిస్తాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న భారత్‌లోతయారీ విధానంలో వాటికి కావాల్సిన ఇన్పుట్ కూడా ఇక్కడే తయారుఅవ్వడం వల్ల మరింత మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

### వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత సమాజంలో ఊబకాయంఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలుఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగా ఆహారపుఅలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడుపిల్లల్లో ఈసమస్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాయామ విద్యకు ప్రాధాన్యతనివ్వడం లాంటి చర్యలతో దీని నుంచి బయటపడవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### మద్యం పాలసీలో మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రస్తుతం అమలవుతున్నమద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారుచేసి నియమ నిబంధనలు వందశాతం అమలుజరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-రఘురామరాజు, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కాలుష్య నియంత్రణకు చర్యలేవి?

**ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్లటం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటల్‌కు మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్‌నర్లు, డియోడరెంట్‌ల వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి.**

**డిజె మోహనరావు**

దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు గాలి నాణ్యత క్షీణిస్తుంది. గాలి నాణ్యత వాతావరణ అంచనా పరిశోధన వ్యవస్థ (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్-సఫార్) రియల్ టైమ్ డేటా ప్రకారం గాలి నాణ్యత సూచిక (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఎక్యూఐ) 21 అక్టోబర్ ఉదయం 8 గంటలకు 317 వద్ద ఉంది. గాలి నాణ్యత చాలా పేలవమైన స్థితిలో ఉందని దీనర్థం. ఊపిరితిత్తులను అడ్డుకుని అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ ధూళి కణాలు పర్టిక్యులేట్ మీటర్ (పిఎం) 2.5 స్థాయి 306గా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ఢిల్లీ రోజువారీ సగటు ఎక్యూఐ చాలాపేలవమైన స్థితిలో ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి)అంచనా వేసింది. ఎక్యూఐ అనేది ఒక ప్రాంతంలో గాలి నాణ్యతను తెలియజేసే సూచిక. ఇది ఆ ప్రాంతంలో ఉండే గాలి ఎంత కలుషితమై ఉందనే విలువను తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలోఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవటం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతాప్రమాణాల ఆధారంగా వాయునాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మీటర్ (పిఎం)అనేది గణనీయమైన కాలుష్యకారకం. గాలిలో పిఎం 2.5, పిఎం 10లను కొలవటం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు ఉండే కణాల సాంద్రతను తెలియజేస్తుంది. 2.5 మైక్రోన్ల లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పిఎం 2.5అని, 10 లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాలసాంద్రతను పిఎం 10అని అంటారు. ఈ కణాలు ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాల నుండి వెలువడి గాలిలో కలుస్తాయి. ఇవి గాలిలో ఘనకణాలు, ద్రవబిందువుల మిశ్రమం రూపంలో ఉంటాయి. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. 2021లో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడిన వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సిఎక్యూఎం) నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్సిఆర్)పరిసర ప్రాంతాలలో వాయునాణ్యత నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇది ఎక్యూఐ పరిమితుల ఆధారంగా నాలుగు దశలను కలిగి ఉంది. "పేలవమైన" గాలికి స్టేజ్ 1 (201-300), "చాలా పేలవమైన" (301-400) కోసం స్టేజ్ 2, "తీవ్రమైన" కోసం స్టేజ్ 3 (401-450), స్టేజ్4 "అతి తీవ్రమైనవి" (450కంటే ఎక్కువ)గా వర్గీకరించటం జరిగింది. వాయు నాణ్యత నిర్వహణా కమిషన్ అక్టోబర్ 22 ఉదయం 8గంటల నుండి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) అంతటా అక్టోబర్ 14నుండి ఉన్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఎపి) మొదటి దశ కార్యాచరణ ప్రణాళికతో పాటుగా పదకొండు అంశాలతో జిఆర్‌ఎపి రెండవ దశను కఠినంగా అమలుచేయాలని సూచించింది. దీనిలోభాగంగా జాతీయ రాజధాని ప్రాంతంలో బొగ్గు, కట్టెలు, డీజిల్ జనరేటర్ సెట్ల వాడకంపై ఆంక్షలు



విధించారు. నిర్దేశిత రోడ్లపై రోజూ యాంత్రికంగా ఊడ్చటం, నీరు చల్లటం, నిర్మాణ, కూల్చివేత స్థలాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు అమలుచేయాలి. ట్రాఫిక్‌రద్దీని తగ్గించటానికి, కీలక పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు పార్కింగ్ ఫీజులను పెంచను న్నారు. అదనపు బస్సు, మెట్రో సర్వీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ప్రజా రవాణాను ఉపయోగించాలని, వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించాలని, వాహన ఎయిర్ ఫిల్టర్లను క్రమం తప్పకుండా మార్చాలని, దుమ్మును ఉత్పత్తి చేసే నిర్మాణ కార్యకలాపాలను అక్టోబర్ నుంచి జనవరి వరకు పరిమితం చేయాలనిఅధికారులు సూచించారు. ట్రాఫిక్ రద్దీ పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని మోహరిస్తారు. పార్కింగ్ ఫీజులను పెంచి ప్రైవేట్ రవాణాను తగ్గించనున్నారు. బస్సు, మెట్రో సేవల ఫ్రీక్వెన్సీని పెంచారు. ఢిల్లీఎన్సిఆర్ అంతటా ఘనవ్యర్థాలు బయోమాస్‌ను బహిరంగంగా కాల్చటం పూర్తిగా నిషేధించబడింది. 97ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అదనంగా 1,800మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించను న్నారు. కాలుష్య హాట్ స్పాట్లలో వాటర్ స్ప్రేయింగ్ పెంచ టానికి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మరో 6,200 మంది కార్మికులను నియమించింది. హర్యానా, యూపి, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఢిల్లీలోకి డీజిల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయటమో లేదా పరిమితం చేయటమో చేయనున్నారు. వాటి నుండి వచ్చే ఉద్గారాలను నియంత్రించటానికి కఠిన నిబంధనలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో పంట వ్యర్థాలను కాల్చటం కాలుష్యానికి ప్రధానకారణం. పంట దహనానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవటంలో హర్యానా, పంజాబ్ విఫలమయ్యాయని అక్టోబర్ 16న సుప్రీంకోర్టు విమర్శించింది. ఇంకా గాలివేగం తక్కువగా ఉండటం, పండుగల సమయంలో టపాసులు పేల్చటం వంటి వివిధ కారణాలవల్ల గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యల ద్వారా ప్రమాదకర రేణువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఇంధన చెక్కముక్కలు, ఎండుగడ్డి, ఆకులు, పశువుల పేడ తడి మిశ్రమం నుండి తయారు చేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటటానికి భూమిని త్వరగా సిద్ధం చేయటానికి పంట కోత, తర్వాత అవశేషాలను కాల్చటం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్ ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటి వలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, రోగనిరోధకత తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇంకా ఆటోడ్రైవర్లు, రిక్షాపుల్లర్లు, ట్రాఫిక్ పోలీసులు వంటివారికి ప్రమాదం. అలాగే వీధి వ్యాపారులపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్లటం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లునాటాలి. కాగితాల నుండి డిజిటల్‌కు మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్‌నర్లు, డియోడరెంట్‌ల వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి. ●

# పరీక్షల్లో అంతర్గత మూల్యాంకనానికి చోటేది?

**సి.వి.ప్రసాద్**

విద్యార్థుల మెదడులో ఉన్న నిపుణతను వెలికి తీయడం కోసమే పూర్వంనుంచి పరీక్ష విధానాన్ని గురువు ప్రయోగాత్మకతత్వాన్ని నిరూపింపచేసి, సైద్ధాంతిక వివరణ పొందేవాడు. రానురాను ఇది ప్రశ్నా, జవాబు పద్ధతికి చేరిపోయింది. దీంతో విద్యార్థుల్లో ఏం పరీక్షించాలని అనుకున్నామో అవి పరీక్షించుకోలేకపోతున్నాం. అందుకే పరీక్షా విధానంలో లోపాలు పరిశీలించి సంస్కరణలతో ముందుకు రావాల్సి ఉండగా మూసపద్ధతిలోనే పరీక్షలు జరిగిపోతున్నాయి. దీంతో విద్యార్థుల ప్రతిభాపాటవాలు శాస్త్రీయంగా గుర్తించే పరీక్షావిధానం రావాల్సి ఉంది. దీనికి తార్కాణం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పదవ తరగతి పరీక్షల విధానమే అని చెప్పవచ్చు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జరుగుతున్న 10వ తరగతి పరీక్షల విధానంలో అంతర్గత మూల్యాంకనానికి చోటేలేకుండాపోయింది. దీంతో బట్టీవిధానంతో పోలి ఉన్న పరీక్షావిధానం అమలు అవుతూ ఉన్నది. దీంతో విద్యార్థుల్లో ఉన్న నిపుణత, నైపుణ్యాలను, తెలివితేటలను కచ్చితంగా కొలమానం చేయడానికి ప్రస్తుత పరీక్ష విధానాన్ని మార్చాల్సిఉంది. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి పాఠశాలల్లో సిబిఎస్సీ పరీక్ష విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ఎస్ఎస్‌సి బోర్డు పరీక్ష విధానంలోకి ఈ విద్యాసంవత్సరం నుంచి మార్పు చేసిందే కానీ మూలాలను కదిలించలేకపోయింది. గతంలో 11వ తరగతిని ఎస్ఎస్ఎల్సిగా పిలిచేవారు. 1969 నుంచి దీన్ని ఎస్ఎస్‌సిగా మార్పుచేసి 10వ తరగతి నిర్ణయించారు. వార్షిక ఉత్తీర్ణతను వార్షికపరీక్షల్లో మార్కుల శాతాన్ని బట్టి మొదటి, ద్వితీయ, తృతీయ శ్రేణులుగా నిర్ణయించేవారు. తర్వాత ఎ, బి, సి, డి డివిజన్లుగా రూపాంతరం చెందింది. తర్వాత 2009లో గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మార్కుల సంఖ్యను బట్టి ఏ1, ఏ2, బి1, బి2, సి1, సి2, డి1, డి2, ఇ గ్రేడులుగా నిర్ణయించారు. ఈ విధానమే ఇప్పటి వరకు కొనసాగుతూ ఉన్నది. కొంతకాలం అంతర్గత మూల్యాంకనానికి 20 శాతం, బాహ్య మూల్యాంకనానికి 80 శాతం కలిపి 100 శాతానికి ప్రతిభాపాటవాలు గుర్తించే విధానం ఉండగా 2019లో రద్దుచేశారు. కానీ ప్రస్తుతం 11 పేపర్ల విధానానికి స్వస్తిపలికి ఏడుపేపర్ల విధానాన్ని ప్రవేశపెట్టి 100 బాహ్యమూల్యాంకనానికి పట్టంకట్టడంతో మరలా ప్రశ్న, జవాబు విధానానికే ప్రభుత్వం మొగ్గు చూపినట్లయింది. ప్రస్తుతం ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు సిసిఈ విధానంలో 80శాతం బాహ్య, 20శాతం అంతర్గత మూల్యాంకన పరీక్షా విధానం కొనసాగుతూ ఉన్నది. కానీ అంతర్గత మూల్యాంకనం ప్రాజెక్టులు, చదవడం, రాయడం అంశాలపై సాధన అంచనాలు తూతూ మంత్రాలుగానే కొనసాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం నిర్దిష్టమైన ప్రణాళికలు లేకపోవడం, పాఠశాలలో ల్యాబులు, లైబ్రరీ సౌకర్యాన్ని బలోపేతం చేయకపోవడమే. విద్యార్థుల్లో అంతర్గత మూల్యాంకాలని అంతర్గత శక్తులను పెంపొందించడానికి గణిత, సైన్సు లైబ్రరీ వ్యవస్థలను బలోపేతం చేయాల్సి ఉంది. కానీ పిఎంశ్రీ కింద ఎంపిక కాబడినటువంటి పాఠశాలల్లో మాత్రమే ల్యాబులు వ్యవస్థను బలోపేతం చేశారు. కొన్ని ప్రశ్నలకు మాత్రమే పరీక్ష నిర్వహించి ప్రతిభను లెక్కించడం వల్ల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అంచనా వేయలేం. ప్రశ్నమూసలో పరీక్షించడంతో విద్యార్థి బట్టీ విధానానికి అలవాటుపడిపోతున్నాడు. పాఠ్యాంశాలలో ముఖ్యమైన వాటిపైన మాత్రమే శ్రద్ధవహిస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత 10వ తరగతి చివరి మూల్యాంకన విధానంలో హాజరు, అసైన్మెంట్లు, విద్యార్థుల ప్రవర్తన మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. పాఠశాల తరగతిగదుల్లో విద్యార్థి ప్రవర్తన, నిరంతర మూల్యాంకన విధానంలో చొరవ, అసైన్మెంట్ ఎక్స్ట్రా కరికులం కృత్యాలు, ప్రయోగాత్మక నిపుణత మొదలగు అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకునేవిధంగా పరీక్షవిధానంమారాల్సి ఉంది. అప్పుడే విద్యార్థి ఆలోచన శక్తి పెరిగి ప్రవర్తన తీరు మార్పుతో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడి సమగ్ర మూర్తిమత్వం పెంపొందుతుంది. పేపర్ల సంఖ్య తగ్గించి గ్రేడింగ్ విధానాలతో మూల్యాంకన ఫలితాన్ని ప్రకటిస్తే విద్యార్థుల్లో నైరాశ్యం పెరిగే అవకాశాలు లేకపోలేదు. పేపర్ల సంఖ్య తగ్గడం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించవచ్చుఅన్నది అంచనా మాత్రమే. తలకు భారమైన సిలబస్ ప్రశ్న, జవాబు పద్ధతులకు స్వస్తిచెప్పి ప్రయోగ విధానంపట్ల ఆసక్తిని పెంపొందించాల్సి ఉంది. ఉపాధ్యాయుల బోధనవిధానం, పిల్లల అభ్యసన తీరులో మార్పులు తీసుకురావాల్సి ఉంది. విద్యార్థులు సమాజాన్ని, ప్రకృతిని పరిశీలించి తమ బతుకులకు తామే నిర్ణయించుకునే విధంగా విద్యాప్రణాళికలు ఉండాలి. కావున సరికొత్త విధానాన్ని రూపొందించడం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మూడునెలల్లో నివేదిక అందేలా, తాజా 2025-26 విద్యా సంవత్సరం నుంచి మార్పులతో మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తేనే విద్యార్థులకు చదువు, జీవన భద్రత పెరిగే అవకాశం ఉంటుంది. ●

# ప్రభుత్వానికి గుదిబండగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

**గుర్రం రాంమోహన్‌రెడ్డి**

ఆర్థిక ఇక్కట్లలో తెలంగాణ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుంది. అంతఅంత మాత్రమే ఆదాయం వస్తుండటంతో ఆర్థిక పరిస్థితి గుదిబండగా మారింది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, నిర్వహణ భారాన్ని, ఖర్చులను తగ్గించుకొని రూపాయి రూపాయి వడిసి పట్టుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికీ ఆర్థిక పరిస్థితి మాత్రం మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదు. నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెల సమకూరుతున్న ఆదాయానికి ఖర్చుకు వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం కోసం ప్రభుత్వం ఎన్ని మార్గాలను అన్వేషించినప్పటికి ఫలితాలు కనిపించని పరిస్థితినెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం నెలనెల 18వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది. ఆదాయం మాట ఎలాఉన్నా ఖర్చులు, జీతభత్యాలు, సంక్షేమ పథకాల కోసం వచ్చిన ఆదాయాలఉ ఖర్చు అవుతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ పాటించినప్పటికీ ఎప్పటికీ ఖజానా కాలికుండలా కనిపిస్తుంది. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుతం ఆర్థికంగా చితికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వానికి నెలకు వివిధ రకాల రూపేణ 18వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మంది ఉద్యోగులకు 2.50 లక్షల మంది పైగా పెన్షనర్లకు నెలకు ఆరువేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు ఆరువేల కోట్లు వడ్డీ చెల్లిస్తుండగా, మరో మూడువేల కోట్లు సంక్షేమ పథకాల అమలుకోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మరో మూడువేల కోట్లు ప్రభుత్వ నిర్వహణ, పలు నిర్మాణ పనులకు బిల్లు చెల్లించడం, కొత్తగా రోడ్లు, సాగు, తాగు నీరు పథకాలకు ఖర్చు చేయడంతో ఖజాన పెట్టే ఖాళీఅవుతుంది. ఆదాయం మిగులు మాటఏమోకాని వచ్చిన ఆదాయం కంటే ప్రభుత్వంపై అదనంగా ఆర్థికభారంపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దాదాపు పది నెలల కాలంలో వివిధ బ్యాంకులోవివిధ ఆర్థికసంస్థలనుంచి దాదాపు 49వేల కోట్లరూపాయలు రుణాలు తీసుకొని ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీ కింద పదినెలల కాలంలో 60వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వం వడ్డీకింద చెల్లించింది. గతప్రభుత్వం రమారమి రూపాయలు ఏడు లక్షలకోట్లు అప్పు చేయగా రోజుకు రూపాయలు 200కోట్లు వడ్డీరూపేణ చెల్లిస్తే నెలకు అక్షరాల ఆరువేల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి



నాలుగు శాఖలనుంచి మాత్రమే ఆదాయంసమకూరుతుంది. మిగతా శాఖల నుంచి పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదని చెప్పాలి. అబ్కారిశాఖ, రవాణాశాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, వాణిజ్య పన్నులశాఖ నుంచి మాత్రమే ఆదాయం వస్తుంది. అబ్కారీశాఖకు నెలకు మూడువేల నుంచి 3,500 కోట్లవరకు ఆదాయం సమకూరింది. వాణిజ్య పన్నులశాఖ నుంచి అధికంగా ఆదాయంవచ్చే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ జోక్యంతో పూర్తిస్థాయి పన్నులు వసూలు కావడం లేదు. ప్రభుత్వం నాలుగు శాఖలపై ఆధారపడి వచ్చే ఆదాయంతో ఖర్చు చేస్తున్నప్పటికి రుణాలు తీసుకోవడం అని వార్యమైంది. అన్ని రకాలుగా అన్వేషణ చేస్తున్న ఆదాయ మార్గాలు కన్పించడం లేదు. కేంద్రప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అంతంతమాత్రమే అని చెప్పాలి. బిజెపి, పాలిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తూ, బిజెపి యేతర ప్రభుత్వాలకు ఆర్థిక సహకారం పూర్తిస్థాయిలో అందించడం లేదనిచెప్పాలి. కేంద్రానికి మద్దతు ఇస్తున్న ప్రాంతీయ, జాతీయ పార్టీల ప్రభుత్వాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తుంది. ఇటీవల కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రభుత్వానికి 7500కోట్ల రూపాయలు ఆర్థిక సహకారం అందించగా తెలంగాణ ప్రభుత్వానికి 3,800కోట్ల రూపాయలు ఆర్థికసహాయంఅందించింది. 16 సీట్ల టిడిపి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మద్దతుగా నిలవడంతో ఎపికి అదనంగా కేంద్ర ఆర్థికంగా సహకారం అందిస్తుంది. గూడ్స్ సర్వీస్‌ట్యాక్స్, జిఎస్టీ పన్ను కింద రావల్సిన వాటాను కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో తెలంగాణకు చెల్లించకపోవడం వల్ల సంకటంగా మారింది. గతప్రభుత్వం ప్రభుత్వ భూములు విక్రయించి ఆదాయం సమకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేసేందుకు సుముఖంగా లేనట్టే కన్పిస్తుంది. వచ్చే 18వేల కోట్ల ఆదాయంలో ఆరు వేలకోట్లు జీతాలు, పెన్షన్లు, ఆరువేల కోట్లు వడ్డీలకు చెల్లిస్తుండటంతో ప్రభుత్వానికి ఆర్థికపరిస్థితులు తల నొప్పిగా మారాయి. రైతులకు రైతు భరోసా కింద రెండు విడతలు చెల్లించాలంటే రమారమి రూ.15వేల కోట్లు అవసరం అవుతాయి. విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకింద మరో ఏడువేల 700 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. రైతు భరోసాకు 15వేలకోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు 7,700కోట్లు అంటే దాదాపు 23వేల కోట్లు ఇప్పటికే రుణాలుతెచ్చి రైతురుణమాఫీ పథకం కింద రెండు లక్షలరుణాలున్న రైతులకు 20వేలకోట్లు రుణమాఫీ చేసింది. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా చేరుతున్న వారికి అదనంగా వేతనాలు ఇవ్వాల్సిఉంటుంది. వచ్చే ఆదాయం జీతాలకు, పెన్షన్లకు వడ్డీ చెల్లింపులకు, సంక్షేమ పథకాలకు ఖర్చు అవుతుండడంతో పెండింగ్‌ప్రాజెక్టులు పూర్తిచేయడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం, ఇతరసంక్షేమ పథకాలు రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్ మహిళలకు 2500 వంటి పథకం, సంక్షేమ పథకాలు అమలుచేయాలంటే ప్రభుత్వానికి రుణాలు తీసుకోవడం అనివార్యమని చెప్పాలి. ●

# కెనడా ప్రధాని ట్రూడోపై ఎగసిపడిన అసమ్మతి



## పార్టీ అధినేతగా దిగిపోవాలని 24 మంది ఎంపిల డిమాండ్

**ఒట్టావా, అక్టోబరు 24:** కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో రాజీనామాకు ఒత్తిడి పెరుగుతోంది. లిబరల్‌పార్టీ నేతగా ఆయన తక్షణమే రాజీనామాచేయాలని కొందరు లిబరల్ ఎంపిలు పార్లమెంట్ హిల్‌లో సమావేశం నిర్వహించారు. రహస్యంగా జరిగిన ఈ భేటీలో ఎంపిలు తమ ఫిర్యాదులను ట్రూడోకు తెలిపారు. పార్టీలో ట్రూడో అభ్యర్థిత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొంటున్నదని గుర్తుచేసారు. హౌస్‌ఆఫ్ కామన్స్ సెషన్ జరుగుతున్న తరుణంలో ఈ అసమ్మతి ఎంపిల సమావేశం కొనసాగడం ఇపుడు చర్చనీయాంశం అయింది. ఈ రహస్య భేటీతోనే జస్టిన్‌ట్రూడోకు నేరుగా తమ అసహనం, అసమ్మతిని తెలియజేసే అవకాశం ఉంటుంది. ట్రూడో ఇటీవలికాలంలో తన సొంతపార్టీనుంచే అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. అసమ్మతి లిబరల్ ఎంపిలు ఈనెల 28వ తేదీలోపు ట్రూడో తన నిర్ణయం ప్రకటించాలని కూడా అల్టిమేటమ్ ఇచ్చారు. పార్టీ విధాన నిర్ణయాలు తీసుకునే ఎంపిల బృందం సమావేశం జరగడం ఆపై తమ అభిప్రాయాలను కూడా జస్టిన్‌ట్రూడోకు తెలియజేయడం వంటివి చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 24 మంది ఎంపిలు ఈ ఒప్పందంపై సంతకాలుచేసి జస్టిన్‌ట్రూడో వెంటనే పార్టీ అధినేత స్థానంనుంచి దిగిపోవాలని డిమాండ్ చేసారు. లిబరల్‌పార్టీ నేతగా ఆయన కొనసాగితే పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. బ్రిటిష్ కొలంబియా ఎంపి ప్యాట్రిక్ వీలర్ ఒక డాక్యుమెంట్‌ప్రదర్శిస్తూ ట్రూడో రాజీనామా డిమాండ్‌నుచూపించారు.

అమెరికాలో డెమొక్రాట్లు రెండోసారి జోబైడెన్ పోటీచేయ వద్దని ఎలా సూచించారో ఇపుడు కెనడా ఎన్ని కల్లో కూడా అదేపరిస్థితి ట్రూడోకు ఎదురయింది. మూడునాలుగు గంటలపాటు జరిగిన రహస్య సమావేశంలో పాల్గొన్న ఎంపిలందరికీ మూడు నాలుగు నిమిషాలు సమయం మాట్లాడేందుకు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లోపు ట్రూడో పార్టీ అధినేతగా దిగిపోవాలని చెపుతున్నారు. మరికొందరు ఎంపిలయితే ప్రధాని ట్రూడోకే మద్దతుఇచ్చారు. వలసవ్యవహారాల మంత్రి మార్క్ మిల్లర్‌మాట్లాడుతూ కొందరు లిబరల్ ఎంపిలు ప్రధానికి మద్దతు ప్రకటించారని, అలాగే తమసమస్యలను నేరుగా ట్రూడోకు వివరించారన్నారు. ఈ తాజా అసమ్మతి రేగడానికి కారణం భారత్ కెనడాల మధ్య సంబంధాలు క్షీణిస్తుండటమేనని పరిశీలకులు చెపుతున్నారు. గత ఏడాది కెనడా పార్లమెంటులో ప్రధాని ట్రూడో మాట్లాడుతూ ఖలిస్తానీ నేత హార్‌దీప్ సింగ్ నిజ్జర్‌హత్యలో భారత్ హస్తం ఉందని చేసిన ఆరోపణలతో రెండుదేశాల మధ్య సంబంధాలుదెబ్బతిన్నాయి. భారత్ ఆఆరోపణన్నీ అవాస్తవమని కల్పిత ఆరోపణలని కొట్టివేసింది. వాస్తవానికి కెనడా తీవ్రవాద, భారత్ వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తోందని ఆరోపించింది. ఎన్ఐఎ నిషేధిత ఉగ్రవాదిగా నిజ్జర్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది కెనడాలోని సర్రే వద్దఉన్న గురుద్వారాబయట ఆతడినికాల్చి చంపారు. నిజ్జర్ హత్యలో భారత్ హైకమిషనర్, ఇతర దౌత్యవే త్తలు కూడా విచారణకు రావాలని వీరిపై ఉన్న అనుమానాలను నివృత్తిచేయాలన్న ఆరోపణలు కూడాచేయడంతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత క్షీణించాయి.



# ప్రియాంక ఆస్తులు 12 కోట్లు!

## చరాస్తులు రూ.4.24 కోట్లు, స్థిరాస్తులు రూ.7.74 కోట్లు

### ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచిన ప్రియాంక గాంధీ

**వాయనాడు, అక్టోబరు 24:** వాయనాడు పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రవేశిస్తున్న ప్రియాంక గాంధీ ఎన్నికల నామినేషన్‌పత్రాలతో పాటు తన ఆస్తి అప్పుల వివరాలను కూడా దాఖలుచేసారు. 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. వాటిలో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74 కోట్లుగా ఉన్నాయి. మూడు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు మూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తనభర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సిఆర్‌వి కారుతోపాటు రూ.1.15 కోట్ల విలువైన 4400 గ్రాముల బంగారునగలు కూడా ఉన్నాయన్నారు. కొత్తఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉందని వెల్లడించారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో తనపేరిట ఒక నివాసభవనం ఉందని, ఆ భవనం విలువ రూ.5.63 కోట్లని తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలని తెలిపారు. అద్దెలతోపాటు బ్యాంకులు ఇతర పెట్టుబడులపై వడ్డీరూపంలో ఈ ఆదాయాన్ని పొందినట్లు ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని వివరించారు. తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికరవిలువ సుమారు రూ.65.64 కోట్లు అనిప్రియాంక తెలిపారు. వాటిలో రూ.37.39 కోట్లకుపైగా చరాస్తులు కాగా రూ.27.64 కోట్లకుపైగా స్థిరాస్తులున్నాయన్నారు. ఈస్థానంనుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన ప్రియాంక సోదరుడు రాహుల్‌గాంధీ తన రెండో నియోజకవర్గం రాయ్‌బరేలినే కొనసాగించాలని నిర్ణయించుకోవడంతో వయనాడ్‌కు ఉప ఎన్నిక అనివార్యం అయింది. సంక్లిష్ట కాలంలో తమకు అండగా నిలిచిన వయనాడ్‌ను విస్మరించకూడదన్న లక్ష్యంతో వయనాడ్‌నుంచి ఇపుడు తన సోదరి ప్రియాంక గాంధీని రాహుల్ పోటీకి దించుతున్నారు. ఎఐసిసి కూడా ప్రియాంక అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎఐసిసి మల్లిఖార్జున్‌ఖర్గే ఆమె అభ్యర్థిత్వాన్ని ఆమోదించి నామినేషన్‌కు సైతం ఆమె వెంటవచ్చారు. గతలోక్‌సభ ఎన్నికలవరకూ కేవలం ప్రచారానికే పరిమితమయిన ఈ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారిగా ప్రత్యక్షరాజకీయాల్లోకి వస్తున్నారు



# ట్రంప్ నన్ను అసభ్యకరంగా తాకారు

## మాజీ మోడల్ ఆరోపణ

**వాషింగ్టన్, అక్టోబర్ 24:** అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాజీ మోడల్ ఒకరు తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ సందర్భంలో ట్రంప్ తనను అసభ్యకరంగా తాకినట్లు వెల్లడించారు. వారి మధ్య పరిచయం గురించి ఆమె తెలిపారు. స్టాసీ విలియమ్స్ అమెరికా మాజీ మోడల్. 1992లో ట్రంప్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డేటింగ్‌లో ఉన్న ఆమెను ఓ పార్టీలో ట్రంప్‌కు పరిచయం చేశారు. కొన్ని రోజుల తర్వాత ఓ రోజు జెఫ్రీ నన్ను న్యూయార్క్‌లోని ట్రంప్ కార్యాలయానికి తీసుకెళ్లాడు. నన్ను చూసి జెఫ్రీ, ట్రంప్ నవ్వుకున్నారు. అప్పుడే ట్రంప్ నన్ను తన వైపుకు లాక్కొని ఎంతో అసభ్యంగా తాకారు అని కమలాహారిస్ ప్రచార బృందానికి ఈ విషయాన్ని ఆమె ఫోన్ కాల్ ద్వారా తెలియజేసినట్లు పేర్కొంది. జెఫ్రీ, ట్రంప్ మంచి స్నేహితులని, వారిద్దరూ ఎంతో సమయం గడిపేవారని స్టాసీ విలియమ్స్ తెలిపారు. అతడు 20 మందికిపైగా మహిళలను లైంగికంగా వేధించాడని ఆరోపించారు. ఆమె ఈ విషయాలను హారిస్ బృందానికి తెలియజేస్తే వారు మీడియాకు తెలిపారు. దీనిపై ట్రంప్ ప్రచారబృందం స్పందిస్తూ ఇదంతా కట్టుకథ అంటూ కొట్టిపారేసింది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీకి సిద్ధమైన ట్రంప్ లైంగిక వేధింపుల కేసుల్లో దోషిగా తేలిన సంగతి తెలిసిందే. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారొల్‌పై ట్రంప్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం వాస్తవమేనని న్యూయార్క్ కోర్టు తేల్చింది. ఆయనను దోషిగా పరిగణిస్తూ 5 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. అంతేకాకుండా శృంగార తార స్టార్మీ డేనియల్‌తో ఏకాంతంగా గడిపారని దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ఆమెతో నైతిక ఆర్థిక ఒప్పందం కుదుర్చుకున్నారన్న కేసులోనూ దోషిగా తేలిన సంగతి తెలిసిందే. తాజాగా మాజీ మోడల్ ట్రంప్‌పై ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# మరో 95 విమానాలకు బాంబు హెచ్చరికలు



## కలవరపడుతున్న విమాన సంస్థలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలోని వివిధ విమానాశ్రయాలనుంచి బయలుదేరే విమానాలు సుమారు వందకుపైగా ఇప్పటికే హెచ్చరికలు అందుకోగా మరో 95 విమానాలకు తాజాగా బాంబు హెచ్చరికలు అందాయి. ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించిన దోషులపై జీవితఖైదుసైతం ఉంటుందని, చట్టాలను కఠినతరంచేస్తామని పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. అలాగే ఈ హెచ్చరికలుచేసిన వారిని ఇకపై నోఫ్లై లిస్ట్‌లో చేరుస్తామని కూడా ప్రకటించారు. అయినప్పటికీ మరికొన్ని విమానసర్వీసులకు బాంబు బెదిరింపు కాల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఎయిర్ ఇండియా, విస్తారా, ఇండిగో సర్వీసులకు సంబంధించి ఒక్కోసంస్థలోని 20 విమానసర్వీసులకు ఇప్పటివరకూ బాంబు బెదిరింపులు అందాయి. ఆకాశ ఎయిర్‌కూడా 25విమానాలకు హెచ్చరికలు అందుకుంది. 11 రోజుల్లో సుమారు 250 విమానాలకు ఈతరహా హెచ్చరికలు అందడంతో ప్రయాణీకులుసైతం ఆందోళన చెందుతున్నారు. గురువారం నడుపుతున్న విమానాలకుసైతం ఈ హెచ్చరికలు అందుతునానయన్నారు. ఆకాశా ఎయిర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఇప్పటికే పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భద్రతా దళాలు, ఇతర డిజిసిఎ అధికారులతో టచ్‌లో ఉన్నారన్నారు. అన్ని సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పాటిస్తున్నామని, స్థానిక అధికారులతో కలిసి భద్రతా చర్యలు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ వచ్చిన ఈ బెదిరింపు కాల్స్‌లో 90శాతం వరకూ భూటకపు కాల్స్ అని తేలిందని, అల్లరి ఆకతాయిలు చేసిన పనులుగా నిర్ధారించినట్లు మంత్రి సైతం ప్రకటించారు. విమానయాన సంస్థల్లో ముందుప్రయాణీకుల భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని ఆయన చెప్పారు. హెచ్చరికలు చేస్తున్న సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల విపిఎన్ చిరునామాలు కూడా గుర్తించామని, ఈ అడ్రసులతో మరింతగా కార్యకలాపాలుచేస్తున్న దాఖలాలు లేవన్నారు. ఈహెచ్చరికలు అందుతున్న వాటిపై కేసులు కూడా నమోదవుతున్నాయి.

ఈనెల 16వ తేదీ మొట్టమొదటికేసు నమోదయిన సంగతి తెలిసిందే. గతవారంలోనే సుమారు 170 విమానసర్వీసులకు బాంబు హెచ్చరికలు అందాయి. వాటిలో అత్యధికంగా సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపైనే వచ్చినట్లు తేలింది. దీనితో ఈనెల 19వ తేదీ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీవిమానయాన సంస్థల సిఇఒలందరితోనూ సమావేశం ఏర్పాటుచేసి పరిస్థితిని సమీక్షించింది. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు కూడా నోటీసులు జారీచేసి ఈపరిస్థితిపై మీరు తీసుకున్న చర్యలేమిటని నిగ్గదీసింది.



# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీచేయదు

## ఇండియా కూటమి సభ్యులకే మద్దతు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో జరిగే తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లోజరిగే ఉప ఎన్నికలకు పోటీచేయడంలేదని, అయితే ఇండియా కూటమి సభ్య పార్టీల అభ్యర్థులకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ చీఫ్ అజయ్‌రాయ్ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండేలు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇందుకు సమ్మతించారని, బేషరతుగా సమాజ్‌వాదిపార్టీ అభ్యర్థులకు మద్దతివ్వాలని లేదా ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులకు మద్దతివ్వాలని నిర్ణయం కూడా ప్రకటించారని రాయ్ తెలిపారు. ఇపుడున్న పరిస్థితులు పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేయాలని నిర్ణయించామని, అంతేకాకుండా ఈ నిర్ణయం పార్టీకోసం కాదని రాజ్యాంగ పరిరక్షణకోసమే ఈ నిర్ణయం ప్రకటించినట్లు అజయ్‌రాయ్ వివరించారు. ఇక్కడ సీట్లు ముఖ్యంగాకాదని, విజయం ప్రధానమని ఆయన అన్నారు. అలాగే పాండే మాట్లాడుతూ అజయ్‌రాయ్, కాంగ్రెస్ శాసనసభాపార్టీ నేత ఆరాధనా మిశ్రా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో చర్చించిన తర్వాతనే ఈనిర్ణయం ప్రకటించినట్లు తెలిపారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నాయకులను కూడా సంప్రదించామని ఆయన అన్నారు. సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులు ఉప ఎన్నికల్లో తన సైకిల్ గుర్తుపై పోటీచేయవచ్చని ప్రకటించారు. ఇందుకు సంబంధించి పాండే మాట్లాడుతూ అభ్యర్థి, గుర్తు రెండూ కూడా సమాజ్‌వాదిపార్టీ లేదా మరే ఇతర ఇండియా కూటమి మిత్రపక్షం అయినా కూడా పర్వాలేదని, కాంగ్రెస్ అభ్యర్థి పోటీచేయరని వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉప ఎన్నికలకు సీట్లషేరింగ్ ఫార్ములా లేదని కేవలం విజయమే ప్రధానంగా ఉన్నట్లు అఖిలేష్ తెలిపారు.

కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలు సమైక్యంగా ఉన్నాయని, భుజంభుజం కలిపి పనిచేసి విజయాన్ని సాధిస్తాయని, ఈ ఉప ఎన్నికలతో ఇండియా కూటమి ఒక కొత్త రికార్డు నమోదు చేస్తుందని అఖిలేష్ అన్నారు. యుపిలో తొమ్మిది స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. కాటేహారి, కర్హాల్, మిరాపూర్, ఘజియాబాద్, మఝావాన్, సిసామౌ, ఖెయిర్, ఫుల్పూర్, కుందార్కి స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. వచ్చే నెల 13వ తేదీ ఈ ఎన్నికలపోలింగ్ జరుగు తుందని, ఫలితాలు అదే నెల 23వ తేదీ వెల్లడి అవుతాయని



# గండీస్థానానికి కల్పనాసోరెన్ నామినేషన్

**రాంచి, అక్టోబరు 24:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి సతీమణి కల్పనాసోరెన్ తాను గతంలో పోటీచేసి గెలిచిన గండీ అసెంబ్లీ స్థానానికి జెఎంఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసారు. రాజ్యసభ ఎంపి సర్ఫరాజ్ అహ్మద్ ఆమెతోపాటు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. జెఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ ఈస్థానంనుంచి రాజీనామా చేయడంతో ఈ సీటుకు ఖాళీ ఏర్పడింది. ఆయన రాజీనామా తర్వాత అహ్మద్ రాజ్యసభ ఎంపిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కల్పనాసోరెన్ ఇదే నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడినుంచే మళ్లీ ఎన్నికయ్యేందుకు నామినేషన్ దాఖలు చేసారు. బిజెపి అభ్యర్థి దిలీప్‌కుమార్‌వర్మను ఇటీవలి ఉప ఎన్నికల్లో 27,149 ఓట్ల తేడాతో ఓడించారు. ఇపుడు బిజెపికి చెందిన మునియా దేవీనుంచి కల్పనాసోరెన్ ముఖాముఖి పోటీ ఎదుర్కొంటున్నారు. గిరిద్ జిల్లా మండలి ఛైర్మన్‌గా ప్రస్తుతం మునియాదేవి వ్యవహరిస్తున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం కల్పనా సోరెన్ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పోస్టుపెట్టారు. జెఎంఎం చీఫ్ శిబుసోరెన్ ఆశీర్వాదాలు లభించాయని, ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మద్దతు కూడా తనకు ఉందని ప్రకటించారు. గండీ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకుగాను తాను నామినేషన్ పత్రాలు దాఖలుచేసానని, ఈనియోజకవర్గ ప్రజల మద్దతు, ఆశీస్సులు తనకు నిరంతరం ఉన్నాయని అన్నారు. బాబా దిషోమ్‌గురూజీ, తల్లి ఆశీస్సులతో తనభర్త హేమంత్‌జీ తనకు ధైర్యం, బలం, తన నమ్మకమని అన్నారు. గండీలో తాను తప్పకుండా గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తంచేసారు. జార్ఖండ్ గెలుస్తుందని, ఏక్‌హీ నారా, హేమంత్ దోబారా అంటూ ఆమె ఎక్స్‌లోపోస్టుపెట్టారు. జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె భర్త హేమంత్‌సోరెన్‌తోపాటు కల్పనాసోరెన్ కూడా పోటీచేస్తున్నారు. రాష్ట్రానికి ఎన్నికలు రెండుదశల్లో జరుగుతాయి. నవంబరు 13,20 తేదీల్లో పోలింగ్ జరుగుతాయి. 81 స్థానాల్లో 44 జనరల్ సీట్లు, 29 రిజర్వుసీట్లు ఉన్నాయి. 28 ఎస్టీ, తొమ్మిది ఎస్సీస్థానాల్లో పోటీచేస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది.

# ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు అవశ్యం

## బ్రిక్స్ వేదికగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్

**మాస్కో, అక్టోబరు 24:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు.

ప్రపంచ క్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి' అని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు.

# మహా ఎన్నికల్లో ఫోకస్ అంతా 'మాహిమ్' పైనే!

## ఎంఎన్ఎస్, షిండేసేన, థాకరే సేనలమధ్యనే తీవ్రపోటీ







**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికలు ఇపుడు దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అటు మహాయుతి సభ్యపార్టీలు, ఇటు మహావికాస్ అగాడి పార్టీల మధ్య ఈసారి జరిగే పోటీపైనే అందరి ఫోకస్ ఉంది. ఎందుకంటే అటు శివసేన, ఇటు ఎన్సీపీ రెండింటిలోను చీలికవర్గాలు పోటాపోటీగా కొనసాగుతూ బాహాబాహీకి దిగుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఈ చీలిక తెచ్చిన పార్టీలు చతికిలపడి పాత వర్గానికే ఓటర్లు మద్దతు పలకడంతో బిజెపి ఈసారి వ్యూహాలు మార్చి వాటికిసైతం జవసత్వాలందించే బాధ్యతలు చేపట్టింది. అన్ని స్థానాలకంటే ఇపుడు ముంబయిలోని మాహిమ్ అసెంబ్లీ స్థానంపై అందరి ఫోకస్ నిలిచింది. త్రికోణపు పోటీ జరుగుతున్న ఈస్థానంలో వచ్చేనెల 20వ తేదీ పోలింగ్ జరుగుతుంది. అధికారంలో ఉన్న షిండే శివసేన థాకరే శివసేనతోపాటు రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేనలు ఇక్కడ పోటీలో ఉన్నాయి.

మాహిమ్ నియోజకవర్గంనుంచే అవిభక్తశివసేన ఆవిర్భవించింది. 1966లో అప్పటి ఎంఎన్ఎస్ 2006లో ప్రాచుర్యంలోకి వచ్చింది. రాజ్‌థాకరే తర్వాత తన సొంత కూటమి ఏర్పాటుచేసుకున్నారు. ఎంఎన్ఎస్ ఈసారి రాజ్‌థాకరే కుమారుడు అమిత్‌థాకరేను పోటీకి దించారు. ముంబయిలోని 36 శివసేన పట్టున్న అసెంబ్లీ స్థానాల్లో మాహిమ్‌కు ఎనలేనిప్రాధాన్యత ఉంది. ఇపుడు షిండే శివసేననుంచి ఎమ్మెల్యే సదా సర్వాంకర్‌ను పోటీకి దించింది. అలాగే థాకరే శివసేన కూడా ఇక్కడినుంచి మహేశ్ సావంత్‌ను పోటీకిదించింది. ఇలా పోటీచేయడంపై థాకరే శివసేన నాయకుడు సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఇప్పటికే తాము మాహిమ్ దాదర్ బెల్ట్‌లో పోటీచేస్తామని ప్రకటించామని, ఇపుడు పోటీ అనేది ప్రాధాన్యతాంశం కాదని అన్నారు. రాజ్‌థాకరే థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేలు వరుసకు సోదరులు అవుతారు.

ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య థాకరే వోర్లినుంచి పోటీలో ఉన్నారు. అదేస్థానంనుంచి మళ్లీ పోటీకి దిగుతున్నారు. 2022 జూన్‌లో శివసేన చీలిక రావడంతో షిండే వర్గం ఎమ్మెల్యేలు థాకరేపై తిరుగుబాటుచేసి బిజెపితో చేతులు కలిపి పార్టీ మారారు. మాహిమ్ అసెంబ్లీ స్థానంలో ఎగువతరగతి మహారాష్ట్రీయులే అధికంగా ఉంటారు. కాస్మోపాలిటన్ జనాభా మైనార్టీ ఓటర్లు కూడా ఇక్కడ కీలకమే. ఇపుడు థాకరే శివసేన కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోనే ఉంది. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన కేంద్ర కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. చరిత్రాత్మకమైన శివాజీ పార్కుగ్రౌండ్ కూడా ఇక్కడకు సమీపంలోని దాదర్‌లో ఉంది. ఎంఎన్ఎస్; సేనథాకరేలు ఇక్కడే తమ వార్షిక పద్వా, దసరా ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ నియోజకవర్గం అవిభక్త శివసేన లేదా ఎంఎన్ఎస్‌కే 1990 నుంచి వస్తోంది. 2009లో ఎంఎన్ఎస్ నేత నితిన్ సర్దేశాయి గెలిచారు.

# అజిత్‌పవార్ వర్గానికి సుప్రీం హెచ్చరిక

## పార్టీగుర్తుపై శరద్ ఎన్సీపీకి షాక్

**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్రలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన చీలికలు శరద్‌పవార్‌కు మరో షాక్ తెచ్చిపెట్టాయి. సుప్రీంకోర్టు గురువారం పార్టీ గుర్తు అజిత్‌పవార్‌వైపే ఉంటుందని తేల్చిచెప్పింది. అజిత్‌పవార్ వర్గం కూడా తమ పాత ఉత్తర్వులకే కట్టుబడి ఉండాలని, ఎన్నికల ప్రకటనలు ప్రచార ప్రకటనలు వంటివి ఆగుర్తుపైనే చేసుకోవాలని ఆదేశించింది. అయితే కోర్టు ఈ వ్యవహారంపై తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ ఉత్తర్వులను ఉల్లంఘించేందుకు చర్యలు చేపడితే సుమోటోగానే కోర్టుధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్ దీపాంకర్ దత్తా, ఉజ్జల్‌భూయాన్‌లు పేర్కొన్నారు. అంతకుముందు శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల కమిషన్ ప్రకటించిన నిర్ణయాలనే అనుసరించాలని పార్టీ పేరు, ఎన్నికల గుర్తుకూడా అజిత్‌పవార్ వర్గానికే చెందుతాయని స్పష్టంచేసింది. ఈసారి అజిత్ పవార్ వర్గం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిందని, ఓటర్లలో గందరగోళం సృష్టించే కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో గురువారం బెంచ్ అజిత్‌పవార్ వర్గానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఎట్టిపరిస్థితుల్లోను అలజడి, గందరగోళం సృష్టించే పరిస్థితి తీసుకురావద్దని ఆదేశించింది.

ఇందుకోసం ప్రత్యే కించి మరో అండర్‌టేకింగ్ దాఖలు చేయాలని, కోర్టు మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లం ఘించబోమని లిఖితపూర్వకంగా స్పష్టంచేయాలని, మా ఆదేశాలను పాటిస్తామని స్పష్టంగా పొందుపరచాలని సుప్రీంబెంచ్ ఆదేశించింది. అలాకాని పక్షంలో సుమోటోగానే కోర్టుధిక్కార చర్యలుచేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించింది. అలాగే శరద్‌పవార్ వర్గానికి కూడా ఈ ఉత్తర్వులు షాకిచ్చాయి. పార్టీ గుర్తు, పేరు కూడా అజిత్‌పవార్ వర్గానికే కొనసాగుతాయని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించింది. మార్చి 19, ఏప్రిల్ 24తేదీల్లో ఇచ్చిన సూచనల మేరకు అఫిడవిట్ దాఖలుచేయాలని అజిత్ పవార్ వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలకు కట్టుబడి ఉండకపోతే సుమోటోగా ధికార చర్యలు ప్రారంభం అవుతాయని, శరద్‌పవార్ వర్గానికి నష్టం కలిగించకుండా వ్యవహరించాలని స్పష్టంచేసింది.

# బిజెపి మాజీ ఎమ్మెల్యే సత్కర్‌కౌర్‌పై బహిష్కరణ వేటు

## డ్రగ్స్ కేసులో అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 24:** బిజెపి నాయకురాలి వద్ద డ్రగ్స్ లభించడంతో పోలీసులు అరెస్టు ఆమెను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం ఆమెపై చర్యలు చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు బిజెపి నుంచి బహిష్కరించింది.

బిజెపి నాయకురాలు సత్కర్‌కౌర్, ఆమె బంధువు జస్కీరత్‌సింగ్ బుధవారం హెరాయిన్ తరలిస్తుండగా మోహాలీ లోని ఖరార్‌లో పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరి నుంచి 128 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారి తెలిపారు.

కాగా, డ్రగ్స్ కేసులో సత్కర్‌కౌర్‌ను పోలీసులు అరెస్టు చేయడంపై బిజెపి స్పందించింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు పార్టీ నుంచి తొలగించింది. పంజాబ్ బిజెపి అధ్యక్షుడు సునీల్ జాఖర్ ఆదేశాల మేరు సత్కర్‌కౌర్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్ సరిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు.

# అపాచి సమస్యకుపరిష్కారం: పరిశ్రమ ఏర్పాటుకు పరుగులు



ఇనగలూరు వద్ద అపాచికి కేటాయించిన భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి,తహాశీల్దార్ లక్ష్మీనారాయణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త** ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పరుగులు తీస్తుంది. ఎక్కడైతే భూ సమస్యలున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించుటకు రెవెన్యూ అధికారులు గురువారం అపాచి పరిశ్రమ భూ వివాదాలను క్షేత్ర స్థాయిలో సమస్యను రైతులతో గ్రామ పెద్దల చర్చించారు.

**భూములు తీసుకున్నారు: పరిహారం చెల్లించలేదు:** శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు గ్రామం వద్ద కోట్ల రూపాయల విలువ చేసే భూములను గత ప్రభుత్వ హాయాంలో అపాచి పరిశ్రమ ఏర్పాటుకు బలవంతంగా తీసుకున్నారని ఐదేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు కొంత మందికి నష్టపరిహారం చెల్లించలేదని గురువారం ఈ ప్రాంతంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డిలకు తమ గోడును వినిపించారు.ఇక్కడ పరిశ్రమ వస్తుందనే ఆశతో తమ భూములను అప్పగించామని కానీ ఇక్కడ పరిశ్రమ రాలేదు. తమ బిడ్డలకు తమకు ఉద్యోగవకాశాలు లేవు. చివరకు నష్టపరిహారాలు కూడా ఇవ్వలేదని ఫిర్యాదు చేసారు. ఇక్కడ భూ సేకరణలో ఇబ్బందులను పరిశీలించుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డిలు రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఇనగలూరు వద్ద బాధిత రైతుల ఆవేధనను

## పరిశ్రమకు భూములు తీసుకున్నారు! నష్టపరిహారం చెల్లించలేదు రెవెన్యూ అధికారులకు బాధితుల ఫిర్యాదు

విన్నారు. వారి బాధలను రికార్డు చేసారు. అయితే కోర్టులో వ్యాజ్యాలు ఉన్నాయి కదా అని అధికారులు రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమస్యను పరిష్కరించి అపాచికి భూములు అప్పగించుటకు చొరవ చూపుతున్నారు.పారిశ్రామికరణతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎక్కడెక్కడ పెడింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో అపాచి పాదరక్షల పరిశ్రమ ఏర్పాటుకు భూములు అప్పగించేందుకు కలెక్టర్ ముందడుగు వేసారు.కాగా ఇక్కడ భూసమస్యలపై తెలుగుదేశం సీనియర్ నాయకుడు పాపిరెడ్డి రెవెన్యూ అధికారులకు వివరించారు. ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. కాగా వాగవీడు భూములకు సంబంధించి పరిశీలించారు. అక్కడ నుంచి పల్లం వద్ద టిటిడి ఉద్యోగులకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలు,ఇక్కడే తిరుపతిలోని జర్నలిస్టులకు అందించిన ఇంటి నివేశన స్థలాల పరిశీలన జరిపారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.పల్లం వద్ద ఐసర్ సమీపంలోని కేటాయింపులు చేసిన27 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో అభివృద్ది కుంటుపడినట్లు అధికారులు గుర్తించారు.ఈ సమస్యలను పరిష్కరించటానికి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులను జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఓలు పరిశీలనలు జరిపారు.దాంతో ఏర్పేడు-వెంకటగిరి మార్గంలో మంచి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు.జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, తహాశీల్దార్ లక్ష్మీనారాయణ, డిఐ రాఘవయ్య, ఆర్ఐ నల్లయ్య రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్రోన్ పాలసీతో రాష్ట్రంలో వివిధ రంగాల్లో అద్భుతాలు

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజధాని నగరం పరిధిలో విజయవాడ ప్రాంతంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అమరావతి జాతీయ డ్రోనుల సమ్మిట్ ముగిసింది. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన సమాచారం పత్రంలో వివరించారు.డ్రోన్ల రంగంలో పరిశోధన అభివృద్ధి కోసం స్టార్టప్‌లు నిధుల కొరత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. డ్రోన్ల రంగంలో భారీగా పెట్టుబడులు, ఆదాయం వచ్చే మార్గం ఉన్నాంనిధుల సమస్య ఇబ్బంది పెడుతోంది. డ్రోన్ల స్టార్టప్ రంగానికి ఆర్థికంగా ఊతం అందిస్తే మెరుగైన సాంకేతికత అందించడం సాధ్యం. సర్వీస్, లాజిస్టిక్స్ వ్యవసాయ రంగాల్లో వినియోగం నానాటికీ పెరుగుతోంది. కానీ ప్రభుత్వాల నుంచి ఆశించినంత సహకారం లేదు. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు 2021 చట్టంలోని నిబంధనలను కేంద్రం సరళీకరించినా ఆశించిన ఫలితాలు రాకపోవడానికి ఇవన్నీ కారణాలు అని నిపుణులు అభిప్రాయపడ్డారు. అమరావతి డ్రోన్ సదస్సు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా డ్రోన్ల రంగం విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించడానికి ఉన్న అవకాశాలు నిధుల కోసం పెట్టుబడిదారులకు సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన బృందచర్చలో నిపుణుల డ్రోన్ రంగం విస్తరణకు ఉన్న అడ్డంకులను వివరించారు. రాష్ట్రంలో డ్రోన్ రంగం విస్తరణకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలులో ఉన్న పారిశ్రామిక విధానం, డ్రోన్ల కోసం ప్రత్యేకవిధానం ద్వారా ఈ రంగం విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు రంగం ద్వారా భారీ పెట్టుబడులను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు. బృందచర్చలో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా స్థిర మూలధన పెట్టుబడిపై ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఈ వెసులుబాట్లు డ్రోన్ పాలసీలో పెట్టుబడి పెట్టేవారికి వర్తిస్తాయి. ఎఫ్‌సీఐపై 10% గరిష్ఠంగా 35% వరకు మూలధనంపై ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉంటుంది. ప్రైవేటు పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎకరాకు రూ.5 లక్షల వరకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. ప్రభుత్వమే పార్కులను అభివృద్ధి చేసి ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమలకు స్పేస్‌ను అందిస్తుంది. పెట్టుబడుల ఆకర్షణకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇవన్నీ కీలకం. ఈ తరహాలో డ్రోన్ టెక్‌జోన్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ కె.దినేష్ కుమార్ అని పేర్కొన్నారు..ఇటీవల విజయవాడ వరదల సమయంలో బాధితులకు ప్రభుత్వం అందించే సహాయక చర్యల్లో డ్రోన్ల వినియోగం విజయవంతం కావడంపై కీలక పీపీటీని ప్రజెంట్ చేశారు. విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికతపై దార్శనికతను ఆవిష్కరించారు. వరద మ్యాపింగ్ పర్యవేక్షణ ముంపు నష్టాల సత్వర అంచనా , ఆహారం, ఇతర సామగ్రి సరఫరా, పారిశుద్ధ్య కార్యకలాపాల్లో డ్రోన్లను వినియోగించిన తీరును వివరించారు. 437 డ్రోన్లు, 846 మంది సిబ్బంది, 4073 ట్రిప్పుల ద్వారా ప్రజలకు అందించిన సేవలను వివరించారు.

గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అమరావతి డ్రోన్ సదస్సు-2024 ను విజయవంతం కావడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## వైఎస్సార్సీ నాయకుల నుండి ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను కాపాడండి

**రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ**



**విజయవాడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** వైసిపి నాయకుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను రక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోసరాజు గోపాలకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. విజయవాడలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు నిజమైన ఓటర్లతో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను అక్రమ పద్దతుల్లో చేజిక్కించుకున్న అప్పటి వైసిపి యంపి కోటగిరి శ్రీధర్ చేస్తున్న అరాచకాలు అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు. కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్‌లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేసారని ఆరోపించారు. మాజీ యంపి మిధున్‌రెడ్డి సహకారంతో తిరుపతిలోని ఓహోటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసారని ఆరోపణలు గుప్పించారు. తక్షణం రాష్ట్రఫుట్‌బాల్ అసోసియేషన్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరి దీపక్‌రాజ్, దత్తా రావు, మోటూరి సుబ్బరాజు, ఆనందలాల్, వియస్ఎస్.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పది లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరోగ్రండేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** పెదాపురం డిఎస్పి శ్రీహరిరాజు ఆదేశాలతో జగ్గంపేట సిఐ ఆధ్వర్యంలో గండేపల్లి మండలంలో నాటుసారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై దాడులు జరిపారు. ఎన్‌టి రాజాపురం గ్రామానికి చెందిన కె.శ్రీను అను వ్యక్తిని అక్రమంగా నాటుసారా తయారు చేస్తూ ఉండగా అతనిని అరెస్టు చేసి అతని వద్ద 10 లీటర్ల నాటు సారాయి, అతని ఆధీనంలో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు తెలిపారు. కేసు నమోదు చేసి పెద్దాపురం



కోర్టులో హాజరు పర్చగా నవంబర్ 7వతేదీ వరకు రిమాండ్ విధించారని ఎస్సై తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఫీజులకు బడ్జెట్ లేనప్పుడు మూసీకి రూ. 1.50 లక్షల కోట్లు అవసరమా?

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12లక్షల మంది విద్యార్థుల ఫీజుల కట్టడానికి 4వేలకోట్లు ఇవ్వడం లేదు కానీ మూసీ సుందరీకరణకు 1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు గురువారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గడిచిన 10నెలల కాలంలో వివిధ పన్నులు, గ్రాంట్లు ద్వారా లక్షకోట్ల ఆదాయం సమకూరినా 10నెలలకాలంలో 80వేల కోట్లు అప్పులు తెచ్చిందన్నారు. అయితే వాటితో పెద్దపెద్ద ప్రాజెక్టులకు కానీ, కొత్త పథకాలు కానీ ఏం ప్రారంభించలేదని కేవలం 16వేలకోట్లు రైతు రుణమాఫీకి ఖర్చుచేయడంతోపాటు ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. అయితే రాష్ట్రంలో ఫీజుల బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు మూసివేస్తున్నారని..గురుకుల హాస్టళ్లకు అద్దెచెల్లించకపోవడంతో తాళాలు వేస్తున్నారని విద్యార్థుల ఫీజుల రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని అడిగితే అధికారులు బడ్జెట్ లేదని అంటున్నారని 4వేల కోట్లు చెల్లించలేని ప్రభుత్వం మూసీకి 1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వం వద్దనున్న 1.80 లక్షల కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మ డి నల్గొండజిల్లా బిసి జేఏసీ చైర్మన్‌గా పి.ధనుం జయ్‌కి నియా మకపత్రం అందించారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, నందగోపాల్, అనంతయ్య, ఉదయ్, నరేందర్‌నేత, వనమాల నరేశ్, చాపల యాదయ్య, విజయ్‌యాదవ్, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పునరుజ్జీవం పేరుతో ఇళ్లను కూల్చివేస్తారా!

## కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మూసీ పునరుజ్జీవనం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూసి పునరుజ్జీవనం పేరుతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అవినీతికి తెరదీస్తుందన్నారు. రూ.1.50లక్షల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుల కాంగ్రెస్‌కు ఎటిఎంలా ఉపయోగించుకోవాలను కుంటుందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే గగనమైందన్నారు. గత పాలకులు చేసిన దాదాపు ఆరు లక్షల కోట్లపైలుచిలుకు అప్పులకు 10నెలల్లోనే రూ.60వేల కోట్ల వడ్డీలు చెల్లిస్తూ ప్రజాధానాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే నానా తంటాలు పడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో లక్షన్నరకోట్ల రూపాయల మేరకు అప్పులు చేసి మూసి పునరుజ్జీవనం పేరుతో పేదల ఇండ్లను కూల్చాలని అనుకోవడం దుర్మార్గం అన్నారు.

ఇప్పటికే మూసీ ప్రక్షాళన పేరుతో గత మూడు దశాబ్దాలుగా జైకా, జపాన్‌తో సహా ఇతర మార్గాల ద్వారా పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు చేశారన్నారు. మూసి సుందరీకరణ పేరుతో పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నారే తప్ప మూసి పరిస్థితి ఏ మాత్రం మారలేదన్నారు. వాస్తవానికి బిజెపి మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కానేకాదు, కానీ తెలంగాణ రాష్ట్రం, ప్రజల ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో మళ్లీ లక్షన్నర కోట్ల రూపాయలకుపైగా అప్పులు చేసి మూసి పునరుజ్జీవం పేరుతో ప్రజలతో మోయలేని భారం మోయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తోంది. పేదల ఇండ్లను కూల్చివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నామన్నారు.

# అసెంబ్లీని సందర్శించిన జర్మనీ పార్లమెంట్ సభ్యుల బృందం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** జర్మనీ దేశంలోని రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ సభ్యుల బృందం గురువారం తెలంగాణ అసెంబ్లీని సందర్శించారు. తెలంగాణ శాసనసభకు విచ్చేసిన రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ స్పీకర్ హెన్డ్రిక్ హేరింగ్ నాయకత్వంలోని 8మంది సభ్యుల బృందానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. జర్మనీ బృందం సభ్యులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో సమావేశమైన తెలంగాణ-జర్మనీ సభ్యుల బృందం వివిధ రంగాలలో సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతం సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నతమైనవని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 2014లో నూతనంగా ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ, శాసన మండలి ఉన్నాయని తెలిపారు. శాసనసభలో 119 మంది సభ్యులు, శాసన మండలిలో 40 మంది సభ్యులు ఉన్నారని వివరిం చారు. శాసనసభ సభ్యులను ఎన్నికల ద్వారా నేరుగా ప్రజలు ఎన్నుకుంటారని, తెలంగాణ శాసనసభలో చర్చలు అర్థవంతంగా జరుపుతు న్నామని తెలిపారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో అత్యాధునిక, సాంకేతిక టెక్నాలజీ ద్వారా అభి వృద్ధిని సాధిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పెట్టు బడులు పెట్టడానికి అన్ని దేశాలు ఆసక్తిని చూపిస్తున్నాయని, జర్మనీ దేశానికి కూడా అన్ని సహకారాలు అందిస్తామని తెలియజేశారు. తెలంగాణ అసెంబ్లీ, మండలి భవనాలు చారిత్రక కట్టడాలని,నిజాం హాయాంలో నిర్మించిన పాత అసెంబ్లీ భవనాన్ని రూ.49కోట్లతో ఆధునీకరణ చేస్తున్నా మని, త్వరలోనే శాసనమండలిని అందులోకి మార్చుతామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తోట లక్ష్మీకాంతరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టుకు వెళ్లిన తిరుపతన్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో పలువురు పోలీసులు ఉన్నతాధికారులు పట్టుబడటం... వారి వెనుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు పేర్లు బయటికి రావడం తీవ్ర దుమారాన్ని రేకెత్తించింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సీనియర్ పోలీస్ అధికారి తిరుపతన్న ప్రస్తుతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న బెయిల్ కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసుకోగా... కేసు విచారణ కీలక దశలో ఉండగా, బెయిల్ ఇవ్వలేమన్న హైకోర్టు తిరుపతన్న బెయిల్ పిటీషన్ కొట్టివేసింది. హైకోర్టు ఆర్డర్స్‌ను సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## నిర్మాత బి. శివరామకృష్ణ మళ్లీ అరెస్టు

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 24, ప్రభాతవార్త:** తప్పుడు పత్రాలతో వేల కోట్ల విలువ జేసే ప్రభు త్వ భూమిని కాజేయా లని చూసినం దుకు ఇటీవల అరెస్టు అయిన టాలీ వుడ్ ప్రొడ్యూసర్ శివరామకృష్ణను ఉస్మా నియా యూని వర్సిటీ పోలీసులు గురువారం మరోసారి అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఆరోజే అతని ఆరోగ్యం బాగలేదంటూ కోర్టు లో బేయిలే వేశాడు. దీంతో ఇతని మాటలను నమ్మిన కోర్టు వెంటనే అతనికి బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో బెయిల్ పొందిన శివరామకృష్ణ బెయిల్ రద్దు చేయాలని కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిగిపిన కోర్టు శివరామకృష్ణ బెయిల్ రద్దు చేశారు. దీంతో ఆయనను అరెస్టుచేసి గురువారం జైలుకు తరలించారు. రాయ దుర్గంలో 84 ఎకరాల ల్యాండ్ తనదేనంటూ శివరామకృష్ణ క్లయిమ్ చేశాడు.

అనంతరం ఆ భూమిలో బిల్డర్ మారగొని లింగంగౌడ్ సాయంతో పాగా వేశాడు. ఈ వివాదంపై 2003లో అప్పటి ప్రభుత్వం కోర్టులో కేసు వేసింది. నాటి నుంచి ఈ కేసు కొనసాగుతుంది. భూమి కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయపోరాటం చేసింది. పూర్తి వాద నలు, సాక్షాదారాలు పరిశీలించిన తరువాత శివరామకృష్ణ కోర్టుకు సమర్పించినవి నకిలీపత్రాల అని సుప్రీంకోర్టు తేల్చింది.

సుప్రీం కోర్టు తీర్పు తో ఈ నెల 22న శివరామకృష్ణతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసు కొని శివరామకృష్ణ, చంద్రశేఖర్, లింగంగౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# 750 ఎకరాలు కేటాయించండి

**రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాం**

**షూఆల్స్ కొరియా షూ కంపెనీ**

**భారీ ప్రతిపాదనలు : మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మెడికల్, స్మార్ట్ బూట్ల ఉత్పత్తిలో ప్రపంచంలోని అగ్రగామిగా ఉన్న షూఆల్స్ కొరియన్ కంపెనీ తెలంగాణలో కర్మాగారం ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 750 ఎకరాలు కేటాయిస్తే 300 కోట్ల రూపాయలతో అత్యాధునిక షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పు తామని షూఆల్స్ ప్రతినిధులు కోరినట్లు వెల్లడించారు. కొరియా నుంచి వచ్చిన షూ ఆల్స్ చైర్మన్ చెవోంగో లీతో పాటు సంస్థ ప్రతినిధులు సచివాయలయంలో మంత్రిని కలిసి 87వేల మందికి ఉద్యోగాల అవకాశాలు దక్కే గిగా ఫ్యాక్టరీ ప్రతిపాదనలను ఆయన ముందు ఉంచారు. అడుగు భాగాన సోల్స్ మెడికల్ చిప్స్ ఉండే బూట్లు, పది వేల అడుగులు వేస్తే 25వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే షూతో పాటు డయాబెటిస్, అర్థరైటీస్ ఉన్న వారికి ఉపశమనం కలుగుతుందన్నారు. భారీ కర్మాగారం నెలకొల్పి ఇక్కడి నుంచి దేశీయ అవసరాలకు, అమెరికాతో పాటు ప్రపంచ మార్కెట్‌లకు షూ సరఫరా చేస్తామని వివరించారు. బూట్ల తయారీలో జంతువుల చర్మాన్ని ఉపయోగించడం అవసరం అవుతాయన్నారు.

## తీరం దాటుతున్న దానా తుపాను

**గంటకు 120 కిమీ వేగంతో ఈదురుగాలులు**

**భారీనుంచి అతిభారీ వర్షాలు**

**భువనేశ్వర్, అక్టోబరు 24:** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానురాను తీవ్ర తుపానుగా మారింది. వాతావరణశాఖ అధికారులు ఈ తుపానుకు దానా పేరుపెట్టిన సంగతి తెలిసిందే గడచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారంఉదయం 8.30 గంటలకు పరదీప్‌కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంటుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. గురువారం అర్థరాత్రినుంచి శుక్రవారం వేకువజామున తుపాను తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమబెంగాల్‌పై ఉంటుందని ఐఎండి డిజి డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. తుపాను తీరం దాటాక ఉత్తరవాయవ్య దిశగా కదులుతుందని, ఆప్రభావంతో దక్షిణ జార్ఖండ్‌లోకూడా వర్షాలు కురుస్తాయన్నారు. భారీనుంచి అతిభారీ వర్షాలు ఉంటాయి. గురు,శుక్రవారాల్లోజార్ఖండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వివరించారు. ఇక తీవ్రతుపాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్రతీరప్రాంతంనుంచి పర్యాటకులతోపాటు స్థానికులను అధికారులు సురక్షితప్రాంతాలకు తరలించారు. భద్రక్‌జిల్లాలో బలమైనగాలులు వీస్తున్నాయి. తుపాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా ధృక్పథంతో సహాయక చర్యలుచేపట్టేందుకు సిద్ధం అయింది. నౌకాదళకమాండ్ ఒడిశా, ఎపి, పశ్చిమబెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలు పర్యవేక్షిస్తోంది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందిస్తున్నారు.అ వసరమైతే ఆరోగ్యసేవలు కూడా అందిస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయంనుంచే వర్షాలు కుండపోతగా కురుస్తాయన్న సమాచారంతో పశ్చిమబెంగాల్‌లోని తీరప్రాంత జిల్లాలను ప్రభుత్వం అప్రమత్తంచేసింది.

# నవంబరులో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలంగాణ, కర్ణాటక ఎంపిలతో కేంద్రమంత్రి భేటీ**

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 24, ప్రభాతవార్త:** వచ్చే నెల రూ. 430 కోట్ల వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఎంపిలతో సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 10 మంది ఎంపిలు, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అరుణ్‌కుమార్ జైన్, రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోది లక్ష్యా నికి అనుగుణంగా రైల్వేలో 90 శాతం రైల్వే విద్యుదీకరణ ప్రక్రియ పూర్తి చేసేలా ముందుకెళు తున్నామన్నారు. 40 రైల్వే స్టేషన్లను అభ్యవృద్ధి చేస్తా మని, రూ. 650 కోట్లతో వరంగల్‌లో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కొత్త లైన్లు, డబుల్ లైన్లు, గేజ్ మార్పిడి వంటి పనుల కింద 415 కి.మీల అదనపు ట్రాక్‌ను జోడించిందన్నారు. రాష్ట్రంలో 40 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేసి రూ. 2,635 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున స్టేషన్ల పునరాభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఘట్‌కేసర్-యాదాద్రి ఎంఎంటిఎస్ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కొనసాగుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు, 15 ఫైనల్ లోకేషన్ సర్వే పనుల కోసమై సుమారు రూ. 83,000 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం జీఎం అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవ త్సరాల్లో ఐదు ప్రతిష్టాత్మక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో సహా జోన్ వ్యా ప్తంగా 67 కొత్తరైలు సేవలను రైల్వే ప్రవేశపెట్టిందన్నారు. సుమారు 268రోడ్ అండర్ బ్రిడ్జిలు, 40 రోడ్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 29 స్టేషన్లలో మొత్తం 64 లిఫ్టులు,8 స్టేషన్లలో 27 ఎస్కలేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు కె.ఆర్.సురేష్‌రెడ్డి, ఎంపిలు గోడాం నగేష్, ఆర్.రఘురామ్ రెడ్డి, బలరాంనాయక్ పోరిక, డి.కె. అరుణ, ఈటల రాజేందర్, రఘు నందన్‌రావు, డా. కడియం కావ్య, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, కలబురి ఎంపి రాధాకృష్ణ దొడ్డమణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్ ఇతర ఎంపిలు

# ఫిరాయింపులకు పాల్పడకుండా కాంగ్రెస్ నైతిక విలువలు పాటించాలి

## కాంగ్రెస్ వ్యతిరేకి, కాంగ్రెస్‌వాదైన నా అనుచరుడిని హత్య చేశారు

## మల్లికార్జునఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకకు లేఖ రాశా

## సిఎల్‌పి కార్యాయలంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



గురువారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడకుండా కాంగ్రెస్ నైతిక విలువలు పాటించాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి కోరారు. గురువారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ ఇచ్చారు. సంఖ్యా బలంతో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది. పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారని జీవన్‌రెడ్డి మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డి అని ఆయన ఆరోపించారు. పోచారం ఇంట్లో సమావేశం ఏర్పాటు చేసి ఫిరాయింపు దారులు పాత కాంగ్రెస్ నాయకులపై క్యాడర్‌పై పెత్తనం చేయాలని ఆదేశించారని, పాత క్యాడర్‌పై పైచేయి సాధించే విషయంలో ఏం జరిగినా తాను చూసు కుంటానని హామీ ఇచ్చారని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడకుండా చట్టం రూపొం దించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. 'కాంగ్రెస్‌లో ప్రస్తుత పరిణామాలను జీర్ణించుకోలేక పోతున్నాం. మానసిక ఆవేదనతో ఉన్నాను, ఫిరాయిం పులపై ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలకు కూడా లేఖ రాశానని, ఫిరాయింపులను నిరోధించేందుకు రాజీవ్‌గాంధీ చట్టం తెచ్చారు, ఇప్పుడు ఆ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వానికి కావాల్సిన మెజార్టీ ఉంది. ఫిరా యింపుల అవసరం లేదు.. దురదృష్టవశాత్తూ నేను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చిందని సంతోషించాను. ఎమ్మెల్యేల చేరికలు ఎందుకు అనేది అర్థం కాని పరిస్థితి తెచ్చిపెట్టింది. జగిత్యాలలో కాంగ్రెస్‌పార్టీ అంటేనే జీవన్‌రెడ్డి అనే పరిస్థితి ఉంది. పార్టీ నాకు అవకాశం ఇచ్చింది. పార్టీకి నేనూ అంతే గౌరవం ఇచ్చాను. పదేళ్లుగా బిఆర్ఎస్ దౌర్జన్యాలను ఎదుర్కొన్నాం. మళ్లీ కాంగ్రెస్ ముసుగులో దౌర్జన్యం చేస్తామంటే మేము ఎలా సహించాలని అని ప్రశ్నించారు.

నామినేటెడ్ పదవులు అధికారం చెలాయిం చాలని కొత్తగా చేరిన ఎమ్మెల్యేలు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో మా పరిస్థితి ఏమిటి? పది మంది ఎమ్మె ల్యేలు లేకపోతే మా ప్రభుత్వం కొనసాగాదా? రాహుల్‌గాంధీ కోరుకున్న ప్రజాస్వామ్య విలువలు ఇవేనా అని సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై పోచా రం శ్రీనివాసరెడ్డికి చాలా అనుభవం ఉంది. పార్టీ ఫిరా యింపుల క్రమబద్ధీకరణకు పోచారం సలహాలు ఇస్తారు. అసలు పోచారం సలహాదారుడేంటి? భట్టి సిఎల్‌పి పదవి పోవడానికి కారణం పోచారం శ్రీనివాసరెడ్డి కాదా? రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలి.. పార్టీ బలోపేతం కావాలనేది నా భవిష్యత్ కార్యాచరణ అని ఆయన తెలి పారు. గంగారెడ్డిని హత్యచేసిన సంతోష్ బిఆర్ఎస్ పార్టీ వ్యక్తి. ఎమ్మెల్యే చేరికతో సంతోష్ ఇప్పుడు కాంగ్రెస్ ముసుగు వేసుకున్నారు. ఆధిపత్య పోరులో గంగారెడ్డిని హత్య చేశారు. గంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పోటీలో ఉన్నారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు డాక్టర్ సంజయ్‌కుమార్ నాకు హత్యకు సంబంధం లేదని అంటున్నారు. సంజయ్ ఇంట్లో కాంగ్రెస్ పుడితే బిఆర్ఎస్‌లోకి ఎందుకు పోయాడు అని ప్రశ్నించారు. అధికార పార్టీలో చేరితే అభివృద్ధి జరుగుతుందని అంటే ఈ దేశంలో ప్రజా స్వామ్యం ఉంటుందా? చేరికలకు నేను ముందే వ్యతిరేకించాను.

అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన ఎమ్మెల్యే అనుచరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేశారని కూడా గుర్తుచేశాను. తాను నమ్ముకున్న నా కాంగ్రెస్ పార్టీ తనకు ఇంతగా అగౌరవం, అవమానం పరిచినా భరించాను ఇప్పుడు నా నిజమైన కాంగ్రెస్ కార్య కర్తలు హత్యకు గురవుతుంటే ఎలా చూస్తూ ఊర్కొంటాను, నా భవిష్యత్ కార్యాచరణపై మీరే మార్గ దర్శకం చేయండి అని ఆయన కాంగ్రెస్ హైకమాండ్ కోర్టులో బంతిని విసిరారు.

# రాష్ట్ర ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

## 90 శాతం వైద్యం స్థానికంగానే లభించాలి.. నగరాలకు వెళ్లకూడదు

## 220 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం, నర్సింగ్, పారామెడికల్ కళాశాలలు వచ్చే విద్యాసంవత్సరం మొదలు

## మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్‌లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఎంబీబీఎస్ మొదటి సంవ త్సరం తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే రోహిత్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సిహ మాట్లా డుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యం అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని, సమాజంలోని పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థులు చేతుల్లో ఉందని, వైద్య వృత్తితో రోగులకు సేవలు అందించడం తృప్తిగా ఉంటుందన్నారు. 90 శాతం వైద్యం స్థానిక ప్రాంతాల్లో జరగాలని, నగరాలకు వైద్యం కోసం రోగులు వెళ్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. 220 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల, అన్ని రకాల మౌలిక వసతులను వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రారంభించు కోవాలన్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాటా ్లడుతూ విద్యార్థులు వైద్య వృత్తికి న్యాయం చేయాలని, వైద్య వృత్తి చదువుతూనే టెక్నాలజీతో పోటీ పడాల న్నారు. వైద్య సేవలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవ చేయాలని యువ డాక్టర్లకు పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ డాక్టర్‌గా ఉంటూ రోగులకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారు అవుతారన్నారు.

ఆత్మస్థైర్యంలో ముందుకెళ్లి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందని, పేద ప్రజలకు న్యాయం చేసి మంచి వైద్యం అందించాలన్నారు. దేశ వ్యాప్తంగా ఒక లక్ష ఏడు వేల ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటా యించాలని సభాముఖంగా మంత్రులకు వివరించారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ రపజల చిరకాల కోరిక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, స్వతహాగా నేను వైద్యుడిని అని, మెదక్ జిల్లా ప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడిగా మీ కష్టాల్లో పాటు పంచుకుంటానని తెలిపారు.

ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ వెనుకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ రావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైద్య కళాశాల వల్ల హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్యం కోసం వెళ్లకుండా వైద్యం అందుబాటులో రావడం గొప్ప విషయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాం తాన్ని అభివృద్ధి చేసుకోవాలని, నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని, పూర్తిస్థాయి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

### దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం నిర్మాణ కాంట్రాక్టర్‌పై మంత్రి ఆగ్రహం

**హత్నూర:** హత్నూర మండలం దౌల్తాబాద్‌లో నూతన నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణం పనులతీరు పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన భవనం నిర్మాణం పనులను పరిశీలించి కాంట్రాక్టర్, సంబందిత అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. నాసిరం నిర్మాణాలకు సంబందించి కిటికి పనులను ఆయన అధికారులకు చూపించి ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ నుంచి వలసలు ఇబ్బందికరం వాస్తవమే

## మూసీ పరీవాహక ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగుదలకు చర్యలు

## టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి నేతలు వలస రావడం కొంత క్షేత్రస్థాయిలో ఇబ్బంది ఉందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అసహనం చేయడంపై టిపిసిసి చీఫ్ స్పందించారు. గంగా రెడ్డిని హత్య జరిగిన అనంతరం జీవన్ రెడ్డితో ఇప్పటికి రెండు వ్యాయాలు ఫోన్‌లో మాట్లాడినానని ఆయన తెలిపారు. గంగారెడ్డి హత్యకు వ్యక్తిగత కక్షలే కారణమని మహేష్‌కుమార్ అన్నారు. సోషల్‌మీడియాలో విష ప్రచారం తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే



కుట్ర జరుగుతుందని అందుకే కాంగ్రెస్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలో చేరుతున్నారని, గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ నేతల చేరికతో కొంత ఇబ్బంది ఉంది వాస్తవమే అని టిపిసిసి చైర్మన్ అన్నారు. హైడ్రా ,మూసి పునరుజ్జీవంపై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలుచేశారు. సామాజిక మాద్యమాలలో బిఆర్ఎస్ కెటిఆర్ విషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. హైడ్రా ద్వారా చెరువులు కుంటలు ఆక్రమణదారులకు వణుకు పుట్టింది మూసి పరివాహక ప్రాంతంలో ప్రజలు అనారోగ్యంతో జీవించాలని బిఆర్ఎస్ కుట్రలు పన్నిందని ఆయన ఆవేదన చెందారు. హైదరాబాద్ చెరువులు నాలాలు ఆక్రమించి వర్షం నీరు వెళ్ళకుండా చేశారని ఆవేదన చెందారు. చిన్న వర్షం కురిసినా నగరం జలమయం అవుతుందని, బిఆర్ఎస్ 10ఏళ్లలో 70వేల ఉద్యోగాలు ఇస్తే మేం పదినెలలలో 50వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

## మరొకరికి తీవ్రగాయాలు

**అల్లాదుర్గం, అక్టోబరు 24, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామ శివారులో 161వ జాతీయ రహదారిలో ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఒకు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం.. మండలంలోని సీతానగర్ గ్రామానికి చెం దిన ఆటో డ్రైవర్ నాగయ్య వెంకయ్య ఆటోలో శంకరంపేట నుం చి తన గ్రామానికి తిరిగి వస్తుండగా గుర్తి తెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేశం (65) మృతి చెందగా ఆటో డ్రైవర్ నాగయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించగా మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అసత్య సమాచారంపై పోరాటం సామాజిక మాధ్యమాల బాధ్యత

## ఏఐసిసి సోషల్ మీడియా అండ్ డిజిటల్ ఫ్లాట్‌ఫారం చైర్‌పర్సన్ సుప్రియ శ్రీనేట్

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** అసత్య సమాచారంపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యం చేసే దిశగా సామాజిక మాధ్యమాలు నిరంతరం అప్రమత్తతో ఉండాలని ఏఐసిసి సోషల్‌మీడియా డిజిటల్ ఇంచార్జీ సుప్రియా శ్రీనేట్ అన్నారు. గాంధీభవన్ గురువారం ప్రకాశం హాల్‌లో టిపిసిసి టిజిటిఎస్ సోషల్‌మీడియా చైర్మన్ మన్నె సతీస్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా సమన్వయ్య కర్తల సమావేశంలో టిపిసిసి ఇంచార్జీదీపాదాస్ మున్షీ, టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, రాజకీయ విశ్లేషకుడు ప్రొ.నాగేశ్వరావు, ఏఐసిసి కమ్యూనికేషన్ నేషనల్ సెక్రటరీ రుచిరా చతుర్వేది విపిన్ యాదవ్, నవీన్‌పట్టెం తదితరులు పాల్గొన్న సమావేశంలో సుప్రియ శ్రీనేట్ మాట్లాడుతూ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారంపై కాంగ్రెస్ ఎదుర్కొంటున్న అనేక అసత్య ప్రచారాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రచారం చేయాలని ఆమె సూచించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా పటిష్టంగా ఉంటేనే ప్రజల్లోకి వెళ్ళగలుగుతామని ఆధునిక రాజకీయాల్లో సోషల్‌మీడియా ప్రాధన్యత ఎంతో పెరిగిందని తెలిపారు. బిజెపి 2014లో అధికారంలోకి రావడానికి సోషల్‌మీడియా ఆధారంగా చేసిన అసత్య ప్రచారం అని ఆయన తెలిపారు.టిపిసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీమాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగాణలో చేస్తున్న అభివృద్ధికార్యాక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని తెలిపారు. హైడ్రా, మూసీ పునర్జీవనంపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యప్రచారం ఎదుర్కొనాలని ఆమె సోషన్‌మీడియా వారియర్లకు పిలుపు నిచ్చారు. ప్రొఫెసర్ నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణలో ప్రజా శ్రేయస్సుకు కట్టుబడి ఉందని దీనిని ప్రజలలోకి తీసుకొని పోవాలని పిలుపునిచ్చారు.

# నగర పోలీసు కమిషనర్ కోర్టుకు హుమయూన్‌నగర్ కేసు

## ఇరువర్గాల వాదనలు విన్న సివి ఆనంద్

## కేసును వాయిదా వేసిన అదనపు మేజిస్ట్రేట్

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 24, ప్రభాతవార్త:** నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ గురువారం కమీషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో కార్యనిర్వాహక న్యాయ స్థానాన్ని నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో హుమయూనర్ పోలీసుస్టేషన్ ద్వారా కోర్టు ముందు ఉంచిన సమాచారాన్ని పరిశీలిం చారు. వివరాలలోకెళితే.. నాంపల్లి శాసన సభ్యుడు మహ్మద్ మజీద్ హుసేన్, కాంనరగెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ మధ్య ఆధిపత్యాన్ని చాటుకునేందుకు గట్టి రాజకీయ పోటీ నెలకొంది. ఈ నెల 7న ఎమ్మెల్యే మహ్మద్‌హుసేన్ తన అనుచరులతో కలిసి హుమయూన్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గాంధీ నగర్‌లో సీసీరోడ్డు యొక్క సివిల్ పనులను పరిశీలిస్తుండగా అదే సమయంలో ఫిరోజ్‌ఖాన్ సివిల్ పనిని తనిఖీ చేయడానికి తన అనుచరులతో కలసి అక్కడకు వచ్చారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు అతని వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రెండు గ్రూపుల అనుచరులు ప్రజల్లో భయాందోళనలు కలిగించారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అంతేకాకుండా ఘటనపై ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. వెంటనే ఈ విషయమై హుమయూన్‌నగర్ పోలీసులు ఘటన పూర్వాపరాలను నగర పోలీసు కమీషనర్ సీవి ఆనంద్‌కు వివరించారు.


రెండువర్గాల మధ్య రాజకీయ వైరం ఉందని, వారి మధ్య విభేదాలు ఉన్నాయని వివరాలు తెలిపారు. హుమయూన్ నగర్ పరిసర ప్రాంతాలలో ప్రజల ప్రశాంతతను ప్రభావితం చేస్తూ శాంతికి విఘాతం కలిగించే చట్టవిరుద్ధమైన. తప్పుడు చర్యల వల్ల ప్రశాంతతకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున కోర్టు వారిని సహేతుకమైన కాలానికి బంధించాలని ఎస్‌హెచ్‌వో హుమయూన్‌నగర్ అభ్యర్థించారు. కమీషనర్ ఆఫ్ పోలీసు, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హైదరాబాద్‌కు రెండు గ్రూపుల ప్రతివాదనలు వినిపించారు. వాదనలు విన్న అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సీవి ఆనంద్ అలాంటి రెచ్చగొట్టే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. కేసు తదుపరి విచారణను వాయిదా వేశారు. ఏ వ్యక్తి లేదా సమూహాలలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది ఉంటే ఆ ప్రాంతంలో అశాంతి జరిగే అవకాశం ఉన్నందున నిర్ణీత వ్యవధిలో పేర్కొన్న ప్రాంతంలో శాంతిసని నెలకొల్పడానికి బాండ్‌ను అమలు చేయమని ఆదేశించడం జరిగింది.

# ఆనకట్టల గేట్ల నిర్వహణపై అలసత్వం తగదు

## సుప్రసిద్ధ ఇంజినీర్ కన్నయ్యనాయుడు

**హైదరాబాద్, అక్టోబరు 24,ప్రభాతవార్త:** ఆనకట్టల గేట్ల నిర్వహణలో అలసత్వం వహిస్తే పెను ప్రమాదంకు దారితీయవచ్చని అంతేకాకుండా తాగునీరు సాగునీటికి కూడా ఎద్దడి ఏర్పడే అవకాశాలు తలెత్తే అవకాశం ఉంటుందని సుప్రసిద్ధ ఇంజనీర్ కన్నయ్య నాయుడు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా కాలేజిలో ఏర్పాటు చేసిన సాగునీటి ప్రాజెక్టుల గేట్లు ఫెల్యూర్ అయినప్పుడు తక్షణం తీసుకోవాల్సిన చర్యలు" అనే అంశంపై వర్క్‌షాపులో ఆయన మాట్లాడినారు. వరదలు నివారించడానికి, తాగు, సాగునీటి అవసరాలు తీర్చడానికి ఆనకట్టలు కట్టుకున్నామని ఆనకట్టల ఎత్తుకంటే ఎక్కువ నీటిని నిలువ చేయకుండా స్పిల్‌వేగేట్లు ఏర్పాటు చేసుకున్నామని నీటి మట్టాల నియంత్రణ ఉపయోగపడుతాయని కన్నయ్య నాయుడు అన్నారు. వరదలు వచ్చినప్పుడు వాటిని ఎత్తడానికివీలుగా ఋతుపవన ఆరంభంలో ఒకసారి సరి చూసుకోవాలని గ్రీసింగ్ వంటివి తరుచుగా చేసుకోవాలని ఆయన సూచించారు. తుంగభద్ర గేటు కొట్టుకొని పోవడం అందరిని ఆందోళనకు గురిచేసిందని అన్నారు. నీరు ఉండగానే గేటు మరొకటి అమర్చిన సాంకేతిక పరిజ్ఞానం ఇంజి నీర్లకు వివ రించారు. ఈ కార్య క్రమంలో తమిళ నాడు లోని కావేరి ప్రాజెక్టు ఇంజినీర్లు, కర్ణా టక, చండీగఢ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు, వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ అధికారులు డాక్టరు ఆదినారయణ నరేష్ కవిత పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** ముఖ్యమంత్రి సహాయనిధికి బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్‌కుమార్, డిజిఎం ఎంవీఎస్ సుధాకర్ కలిశారు. సిఎం సహాయ నిధి విరాళ చెక్కును అందించారు. వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. సినీ నటులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. సచివాలయంలో, సిఎం నివాసంలో తమ విరాళాల చెక్కులను అందజేస్తున్నారు. కొందరు ఉద్యోగులు తమ మంత్రుల ద్వారా సిఎం సహాయ నిధి విరాళాల చెక్కును అందజేస్తున్నారు.

# టిజిఎస్‌ఆర్టీసీకి దసరా ధమాకా

## 15 రోజుల్లో రూ.307 కోట్లకుపైగా ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** దసరా పండుగ టీజీఎస్‌ఆర్టీసీకి భారీ ఆదాయం తీసుకొచ్చింది. దసరా, బతుకమ్మ పండుగలను దృష్టిలో ఉంచుకుని టీజీఎస్‌ఆర్టీసీ తెలంగాణతోపాటు ఏపీలోని పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపింది. ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య అంటే 15 రోజుల వ్యవధిలో కోట్లాది మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఈ పండుగ ఆర్టీసీకి ఏకంగా రూ.307 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 7 కోట్ల 7 లక్షల 73 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణించారని టీజీఎస్‌ఆర్టీసీ వెల్లడించింది. దీంతో కేవలం 15 రోజుల్లో ఆర్టీసీకి రూ.307.16 కోట్ల ఆదాయం లభించింది. ఈ బతుకమ్మ, దసరా పండుగలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల రద్దీ దృష్ట్యా భారీ సంఖ్యలో ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపించింది. పండుగ వేళ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో రిజర్వేషన్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. అంతేకాకుండా పండుగ తరువాత సొంతూళ్ల నుంచి హైదరాబాద్ నగరానికి తిరుగు ప్రయాణమయ్యే ప్రయాణికులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటే టికెట్ ధరలో 10 శాతం డిస్కౌంట్ కూడా ప్రకటించింది. దీంతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణానికి ప్రయాణికులు భారీ సంఖ్యలో మొగ్గు చూపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రంలోని నలుమూలలకు బస్సులను నడిపించింది. దీంతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు సైతం తెలంగాణ ప్రజలకు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడిపించింది. కాగా, ఈనెల 9,10,11 తేదీల్లో ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్1 మెయిన్స్ 4వ పరీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** టిజిపిఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్1 మెయిన్స్ 4వ పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసింది. మెయిన్స్ పరీక్షల్లో భాగంగా 4వ రోజు భారత రాజ్యాంగం,పాలన అంశంపై పరీక్షను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్ష కేంద్రాల్లో 21,264 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షకు 31వేలకు పైగా అభ్యర్థులు ఎంపిక అవ్వగా... నేటి హాజరు శాతం 67.7గా నమోదు కావడం గమనార్హం, శుక్రవారం 5వ పరీక్ష ఆర్థిక శాస్త్రం,అభివృద్ధి అంశంపై ఉండనుంది.

# పాలమూరు-రంగారెడ్డి అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రజాధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం అయిందని, దానిపై సమగ్ర విచారణ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి కోరారు. ఈ వ్యవహారంపై గురువారం సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ప్రాజెక్టును ప్రజల కోసం మంచి ఉద్దేశ్యంతో చేసింది కాదని, కేవలం లాభాపేక్షతోనే నిర్ణయాలు తీసుకున్నారని మండిపడ్డారు. పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమైందని సమగ్ర విచారణ చేసి బాధ్యులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులలో రాజకీయ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తుందని, ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వక ముఖ్యమంత్రి ఆదేశాలే శిరోధార్యంగా పనిచేశారని ఆరోపించారు. దక్షిణ తెలంగాణ జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు ఎత్తిపోతల ద్వారా కృష్ణా నది నుంచి నీటిని తెచ్చేందుకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 2014 ఆగస్టులో గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా సమగ్ర సర్వే చేసి డిపిఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందన్నారు. జూరాల బ్యాక్ వాటర్స్ నుంచి నీటిని ఎత్తిపోతల ద్వారా తీసుకోవాలని అందుకు రూ.32.200 కోట్లు ఖర్చవుతుందని డిపిఆర్‌లో పేర్కొన్నారన్నారు. దీనిపై అప్పటి సిఎం జూరాల నుంచి కాక శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి తీసుకోవాలని సూచిస్తూ త్వరలోనే డిపిఆర్ సవరించి తీసుకురావాలని కోరారన్నారు. ఐఎస్‌ఐ రెండు వారాలలో సవరించిన డిపిఆర్‌ను అందజేయగా గత సిఎం ఒప్పుకున్నారన్నారు. అదిగాక సిఎం లిఫ్ట్‌ల ఎత్తుని తగ్గించమని, కరివేన వద్ద ఒక రిజర్వాయర్ నిర్మాణం చేయమని సాంకేతిక సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ నిర్ణయాలు రాజకీయనాయకులు కాక నిష్ణాతులైన ఇంజనీర్లు నిర్ణయం తీసుకుంటే బాగుండేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను కేంద్రం నుంచి ఎలాంటి పర్యావరణ అనుమతులు తీసుకోకుండా మొదలు పెట్టారన్నారు. దీనిపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేయడం, ట్రిబ్యునల్ స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి అనుమతులు లేకుండా పని మొదలు పెట్టడం ఒక అలవాటుగా మారిందని, ప్రతిదానికి ప్రజల బాగోగులపై పనిచేస్తున్నామని చెబుతున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కేవలం తాగునీటి కోసం తప్పుడు మాటలు చెబుతుంది. ఉద్దేశ పూర్వకంగా ట్రిబ్యునల్ ఆదేశాలు ధిక్కరించినందుకు రాష్ట్రానికి రూ.920 కోట్లు జరిమాన విధించారు' అన్నారు. వట్టెం వద్ద సరిగా పంపులు అమర్యకపోవడంతో మొన్నటి సెప్టెంబర్ వర్షాలకు పంపులు పూర్తిగా మునిగిపోయాయన్నారు. నిష్ణాతులైన ఇంజనీర్లు తీసుకోవాల్సిన నిర్ణయాలు సిఎం తీసుకోకవడంతో తరచూ మార్పులుచేర్పులు చేయడంతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయన్నారు. 2015లో మొదలై 3 ఏళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 9 ఏళ్లు పూర్తయినా ఇంకా మధ్యలోనే ఆగిందని, పూర్తి కావడానికి ఇంకా 4 లేదా 5 ఏళ్లు పట్టవచ్చునని తెలిపారు. పనులలో ఆలస్యం తరచూ మార్పులు, చేర్పులతో రూ,32,200 కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు అంచనా భారీగా పెరిగి ఇప్పుడు రూ.50వేల కోట్లకు చేరిందన్నారు.

# కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబరు 24,ప్రభాతవార్త:** కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నియామకమైనారు. కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజుసింగ్ చైర్మన్‌గా ఉంటారు. లోక్‌సభ నుంచి ఎనిమిది మంది రాజ్యసభ నుంచి నలుగురు ఇద్దరు ఎక్స్ అఫియో సభ్యులు మొత్తం 14 మంది సభ్యులు ఈ కమిటిలో ఉంటారు. తెలంగాణ రాష్ట్రం నుంచి భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కి చోటు లభించింది.

# 'డియర్ కృష్ణ' ఫస్ట్ సింగిల్స్

పీఎన్‌బీ సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ. పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథను దినేష్‌బాబు డైలాగ్స్, స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్‌కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్ నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రియల్ ఇన్సిడెంట్స్‌ను ప్రేక్షణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాదసంఘటన,



శ్రీకృష్ణన్నే భక్తులు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఓ మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతి వృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు ఎవరూ ఊహించలేని స్క్రీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీకృష్ణుని దయతోనే ఈ సినిమా నిర్మించినట్లు నిర్మాత పీఎన్ బలరామ్ పేర్కొన్నారు.కాగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ చిరుప్రాయం పాట లాలెట్టన్ మోహన్‌లాల్ చేతుల మీదుగా చేశారు. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడిన చివరిపాట ఇది. ఈ సందర్భంగా లాలెట్టన్ మోహన్ లాల్ మాట్లాడుతూ, శ్రీ కృష్ణుడు చేసిన మిరాకిల్ పాయింట్ ఆధారంగా తీస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఇప్పుడు నేను రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ చిరుప్రాయం నా మనసును హత్తుకుంది. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడిన ఈ పాట మీ హృదయాలను హత్తుకుంటుంది. ఈ పాటలాగే సినిమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య, రచయిత అండ్ ప్రొడ్యూసర్: పీఎన్ బలరామ్, డైలాగ్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు, సినిమాటోగ్రఫీ: దినేష్‌బాబు, ఎడిటర్: రాజీవ్‌రామచంద్రన్, సంగీతం: హరిప్రసాద్ లిరిక్స్: గిరిపట్ల.

# నేడే విడుదల 'గ్యాంగ్ స్టర్'

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్‌స్టార్ సినిమా గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజౌతుంది. ఈ చిత్ర రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్‌పూరి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్‌పూరి మాట్లాడుతూ, గ్యాంగ్‌స్టర్ సినిమా ట్రైలర్, ఇతర కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ మూవీకి కనెక్ట్ అవుతారు. టెక్నికల్‌గా క్వాలిటీగా మూవీ చేశారు. చంద్రశేఖర్ కథ రెడీ చేసుకుంటే నేను ఆయనతో సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత, దర్శకత్వం.. ఇవన్నీ ఒక్కరే చేయడం ఈజీకాదు. చంద్రశేఖర్ రాథోడ్ అమేజింగ్ వర్క్ చేశారు. గ్యాంగ్‌స్టర్ సినిమా థియేట్రికల్ రీలీజైంది. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ, రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. ప్రతి సీన్ రిచ్‌గా వుంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్‌స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది. తప్పకుండా థియేటర్స్‌లో మా సినిమా చూడండి. మీరు ఇచ్చే ఫీడ్ బ్యాక్‌కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. దైవజ్ఞశర్మ మాట్లాడుతూ, గ్యాంగ్‌స్టర్ సినిమా కొత్త కాన్సెప్ట్‌తో రూపొందించినట్లు కనిపిస్తోంది. డైరెక్టర్ హీరో ప్రొడ్యూసర్ చంద్రశేఖర్ ఈ చిత్రాన్ని అన్ని కమర్షియల్ అంశాలతో రూపొందించారు. అందరినీ ఆకట్టుకునే సినిమా కావాలని కోరుకుంటున్నా. థియేటర్‌లోకి వస్తున్న గ్యాంగ్‌స్టార్ సినిమాకు మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. హీరో,దర్శకనిర్మాత చంద్రశేఖర్ మాట్లాడుతూ, మా గ్యాంగ్‌స్టర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన హీరో ఆకాష్‌పూరికి థాంక్స్ చెబుతున్నాం. ఆయన తన బెస్ట్ విషెస్‌ను మా టీమ్‌కు అందించడం సంతోషంగా వుంది. ఈ సినిమా మీద ఫ్యాషన్‌తో గ్యాంగ్‌స్టర్ సినిమాను రూపొందించాను. సినిమా తెర



కెక్కించడం నా కల. ఈ చిత్రంతో ఆ డ్రీమ్ నిజమైంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్యాంగ్‌స్టర్ చిత్రాన్ని రూపొందించాను. మా మూవీ థియేటర్స్‌లోకి వచ్చింది. మీరంతా సినిమా చూసి ఎలా ఉందో మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు. నటీనటులు: చంద్రశేఖర్‌రాథోడ్, కాశీకాంచన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్‌కుమార్, సూర్యనారాయణ తదితరులు.టెక్నికల్ టీమ్: సమర్పణ: రవి అండ్ నరసింహా, బ్యానర్: వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్.



# 'ఎన్‌కెఆర్21' షెడ్యూల్ ప్రారంభం

నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్ థ్రిల్లర్ ఎన్‌కెఆర్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా టీం, లీడ్ కాస్ట్ పాల్గొంటున్న కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్రారంభించింది. హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు, విజయశాంతి, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీవీరాజ్‌లతో కూడిన టాకీ పార్ట్‌ను కూడా చిత్రీకరిస్తున్నారు. సెట్ నుంచి మేకర్స్ విడుదల చేసిన వర్కింగ్ స్టిల్‌లో కళ్యాణ్ రామ్ ఆలోచిస్తున్నట్లు కనిపించగా, ప్రొడక్షన్ టీమ్ వారి టాస్కులు చేస్తూ కనిపించారు. 15 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌తో సినిమా మేజర్ పార్ట్ పూర్తవుతుంది. సోహైల్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డివోపిగా పని చేశారు.

# డిసెంబరు 5న 'పుష్ప-2 ది రూల్'

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ సన్సేషన్ కలయికలో రాబోతున్న చిత్రం పుష్ప-2. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తు ఈ చిత్రం ఒక రోజు ముందుగానే అంటే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని.వై.రవిశంకర్ నిర్మాతలు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, పుష్ప-2 రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టాము. మేము ఇంతకుముందు చెప్పిన దాని కన్నా ఒక రోజు ముందుగా, అంటే డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. పుష్ప-2 కచ్చితంగా ఒక పెద్ద సినిమాగా మారింది అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, ముందుగా హీరోకి, డైరెక్టర్‌కి, కాస్ట్ అండ్ క్రూకి ధన్యవాదాలు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ సినిమాని ఈ రేంజ్‌కి తీసుకొచ్చారు హీరో. ఈ సినిమా కోసం హండ్రెడ్ పర్సెంట్ ఇస్తున్నారు. హీరో, దర్శకుడు పగలు రాత్రి కష్టపడి ఈ సినిమా కోసం పని చేస్తున్నారు అన్నారు.మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశి మాట్లాడుతూ, నైజంలో మేము ఈ సినిమా విడుదల చేస్తున్నాం. ఈ ఏరియాలో సినిమా పెద్ద నంబర్‌ని అచీవ్ చేస్తుంది అన్నారు. హిందీకి సంబంధించి ఏఏ సినిమాస్, అనిల్ తడాని మాట్లాడుతూ, పుష్ప-2ని విడుదల చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. బాహుబలి, కెజిఎఫ్ కూడా చేశాము. పుష్ప పార్ట్ 1 కూడా రిలీజ్ చేశాం. ఇప్పుడు పార్ట్ 2తో అన్ని రికార్డ్స్ బద్దలు కొట్టి హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని ఆశిస్తున్నాం. వెస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్ ఎల్వీఆర్ మాట్లాడుతూ పుష్ప-2 కోసం రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా, ప్రపంచం అంతా ఎదురు చూస్తుంది. మా జిల్లాలో డే షేర్ ఏ కాకుండా టోటల్ బిజినెస్



కూడా ఆల్ టైం రికార్డ్ అవుతుందని కోరుకుంటున్నాను అన్నారు. తమిళ్‌కి సంబంధించి ఏజిఎస్ డిస్ట్రిబ్యూటర్ మాలి మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు నిర్మాతలకి ధన్యావాదాలు తెలుపుతున్నాం. పుష్ప ఒక బ్రాండ్‌గా మారింది అన్నారు. మలయాళంకి సంబంధించిన ఇ4 ఎంటర్‌టైన్‌మెంట్స్ డిస్ట్రిబ్యూటర్ ముఖేష్ మెహతా మాట్లాడుతూ, పుష్ప2తో మేము 12 కోట్ల మార్క్‌ని టచ్‌చేయాలని అనుకుంటున్నాం. లియో కలెక్ట్ చేసిన నంబర్ అది అన్నారు. కర్ణాటక డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కర్ణాటకలో క్రేజీ బిజినెస్ చేస్తాం. కర్ణాటకలో ఒక సినిమా చేసినఅత్యధిక బిజినెస్ 90-95 కోట్ల రూపాయలు అన్నారు.


హన్సిక మోత్వాని నయా లుక్

# రెండేళ్ల తర్వాత తెరపైకి అనుష్క

'బాహుబల్లి' తర్వాత పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మరిన్ని సినిమాలు చేస్తుంది అనుకున్న అనుష్క చాలా స్లో అయింది. బాహుబలి 2 తర్వాత ఆమె నుంచి ఇప్పటి వరకు భాగమతి, నిశబ్దం,మిస్ శెట్టి మిస్టర్‌పొలిశెట్టి సినిమాలు మాత్రమే వచ్చాయి. ఏడు సంవత్సరాల కాలంలో ఆమె కేవలం మూడు సినిమాలే రావడం ఆమె ఫ్యాన్స్‌కి నిరాశను కలిగిస్తుంది. అనారోగ్య సమస్యల కారణంగా అనుష్క సినిమాలను ఎక్కువగా చేయడం లేదని కొందరు మాట్లాడుతుంటే ఆమెకు మంచి కథలు దొరక్కపోవడం వల్ల సినిమాలకు కమిట్ అవ్వడం లేదని అంటున్నారు. కారణం ఏదైనా ఆమె సినిమా వచ్చి రెండేళ్లు అవుతుంది. రెండేళ్ల తర్వాత అనుష్కనుంచి ఒకేసారి రెండు సినిమాలు రాబోతున్నాయి. ఏడాదికి ఒక్క సినిమా చేయలేదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఈ సమయంలో అనుష్క ఏకంగా రెండు సినిమాలతో 2025లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మొదటగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఘాటీ' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గతంలో అనుష్కను బోల్డ్ పాత్రలో చూస్తారంటూ యూనిట్ సభ్యులుచెబుతున్నారు. వచ్చే ఏడాది సమ్మర్‌లో ఘాటీసినిమా విడుదలఅయ్యే అవకాశముంది.



# ఎమోషనల్ మూవీ 'నరుడి బ్రతుకు నటన'

శివ కుమార్ రామచంద్ర వరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం నరుడి బ్రతుకు నటన. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈచిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు. టిజి విశ్వ ప్రసాద్, సుకుమార్‌బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి ఈ సినిమాను నిర్మించగా, వివేక్ కూచిభోట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. సుధీర్ కుమార్ ప్రాజెక్ట్‌హెడ్‌గా ఉన్నారు. నరుడి బ్రతుకు నటన సినిమా ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ఇంటర్వ్యూలో తెలిపారు హీరోలు శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న. హీరో శివకుమార్ రామ చంద్రవరపు మాట్లాడుతూ, దర్శకుడు రిషికేశ్వర్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యారు. తను చేసిన ఒక డెమో వీడియో చూపించారు. అది నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. దాంతో కథ కూడా వినను డైరెక్ట్‌గా షూటింగ్‌కు వెళ్లిపోదాం అని చెప్పాను. అంతగా తను చేసిన విడియో ఆకట్టుకుంది. నరుడిబ్రతుకు నటన కథ విన్న తర్వాత నా నమ్మకం మరింత రెట్టింపు అయ్యింది. సత్యమే శివం, శివపుత్రుడు తరహాలో ఒక మంచి అనుభూతిని, ఎమోషన్‌కు ప్రేక్షకులను గురి చేసే చిత్రమిది. ఈ చిత్రంలో సత్య అనే క్యారెక్టర్‌లో నటించాను. సత్య డబ్బున్న కుటుంబంలో పుట్టిన యువకుడు. తండ్రి పోషణలో సకల సౌకర్యాలతో హాయిగా బతుకుతుంటాడు. తనకు నటుడు కావాలనే కోరిక. అలాంటి సంపన్న కుటుంబంలోని యువకుడు అనుకోకుండా కేరళలోని ఓ తెలియని ప్రాంతానికి వెళ్తే అక్కడ ఎలా జీవనం సాగించాడు. అతనికి తోడుగా ఎవరు నిలిచారు అనేది నరుడి బ్రతుకు నటన సినిమా కథ. నరుడిబ్రతుకునటన సినిమాకు ఫస్ట్ అనుకున్న టైటిల్ నటసామ్రాట్. అయితే ఆ టైటిల్ మాకు దొరకలేదు. అదే టైటిల్‌తో ఫిలిం ఫెస్టివల్‌నసలో ప్రివ్యూస్ వేశాం. నరుడి బ్రతుకు నటన టైటిల్ ఫస్ట్ డిజె టిల్లుకు అనుకున్నారు. ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో మా సినిమాకు దాదాపు 60 అవార్డ్స్ వచ్చాయి. వాటిలో దాదా సాహెబ్ ఫాల్కే జ్యూరీ అవార్డ్ రావడం చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సందర్భంగా నేను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, నిర్మాత టిజి విశ్వప్రసాద్‌కి థాంక్స్ చెబుతున్నా అన్నారు. హీరో నితిన్ ప్రసన్న మాట్లాడుతూ, నేను అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా తర్వాత చేస్తున్న చిత్రమిది. నరుడి బ్రతుకు నటన స్క్రిప్ట్ దర్శకుడు రిషికేశ్వర్‌చెప్పగానే హార్ట్ టచింగ్‌గా అనిపించింది. అంబాజీపేట మ్యారేజి బ్రాండు సినిమాలో నేను నెగిటివ్ రోల్ చేశాను కానీ, ఈ సినిమాలో కంప్లీట్ ఆపోజిట్ క్యారెక్టర్‌లోనటిస్తున్నాను. నరుడి బ్రతుకు నటన మూవీలో నటించడం మంచి ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది.నరుడి బ్రతుకు నటన సినిమా చూస్తున్న ప్రేక్షకులకు మనుషులు ఇలా ఉంటే మన సమాజం ఎంత బాగుంటుంది అనిపిస్తుంది. అలాగే మన లైఫ్‌లో ఇలాంటి స్నేహితుడు ఉండాలని కోరుకుంటారు. లైట్‌గా చూస్తే నాని పిల్ల జమీందార్ సినిమాకు మా నరుడి బ్రతుకు నటనతో కొంత పోలిక ఉండొచ్చు కానీ మూవీ కంప్లీట్‌గా డిఫరెంట్‌గా ఉంటుంది. కేరళలో చాలా అందంగా సినిమాను చిత్రీకరించారు. శివ కుమార్‌తో కలిసి నటించడం హ్యాపీగా అనిపించింది. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

హీరోలు శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న


# 'అమరన్' గ్రిప్పింగ్ ట్రైలర్


ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీ లింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగ నాయగన్ కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్, సోనీ పిక్చర్‌నస ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దీపావళికి అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ అమర వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని పరిచయం చేస్తుంది. మేజర్ ముకుంద్, అతని కుమార్తె హార్ట్ టచ్చింగ్ ఫుటేజ్‌లో ట్రైలర్ ప్రారంభమైంది. మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో శివకార్తికేయన్, అతని భార్యగా సాయి పల్లవి, ఆన్ స్క్రీన్ డాటర్ క్యారెక్టర్స్‌లోకి ట్రైలర్ నేచురల్‌గా ట్రాన్స్‌ఫర్మేన్షన్ అవ్వడం కట్టిపడేసింది. తన దేశానికి సేవ చేయడంలో మేజర్ ముకుంద్ నిబద్ధత గూస్ బంప్‌నస తెప్పించింది. ట్రైయిలర్‌లో ధైర్యం, త్యాగం థీమ్స్‌తో పాటు మేజర్ ముకుంద్ సైనిక జీవితం, ఫ్యామిలీ బాండింగ్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. అమరన్ మేజర్ ముకుంద్ చేసిన త్యాగాలకు గొప్ప ట్రిబ్యూట్‌గా ఉంటుందని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. శివకార్తికేయన్ బ్రిలియంట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు. సాయి పల్లవి తన పాత్రలో అద్భుతంగా నటించింది. సిహెచ్‌సాయి అందించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. జి.వి.ప్రకాష్ కుమార్ బిజిఎం ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. రాజ్ కుమార్ పెరియసామి దేశభక్తి, కుటుంబ భావోద్వేగాలను పెర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేశారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌గా ఉన్నాయి. పవర్‌ఫుల్ నెరేటివ్, ఎమోషనల్ డెప్త్‌తో ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది.



# 'లగ్గం' ప్రీ రిలీజ్ ఈవెంట్

సుబిషి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లో అచ్చ తెలుగు టైటిల్‌తో, ఫన్ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని దర్శకుడు రమేష్ చెప్పాల రూపొందించారు. సాఫ్ట్‌వేర్ సంబంధాలు, వ్యవసాయం, నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇటీవల విడుదలైన ట్రైలర్ బాగా అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో సాయి రోనక్, ప్రగ్యా నాగ్ర రాజేంద్రప్రసాద్, సప్తగిరి, రోహిణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా లగ్గం గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సప్తగిరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, 'నిర్మాత వేణుగోపాల్‌రెడ్డి ఇలాంటి సాంప్రదాయ బద్ధమైన సినిమాతో మన ముందుకు వచ్చారు. లగ్గం చిత్రం ద్వారా ఆయనకి మూడింతలు లాభాలు కట్న కానుకలుగా రాబోతున్నాయి. రమేష్ చెప్పాల లాంటి రచయిత, దర్శకుడు టాలీవుడ్‌కి చాలా అవసరం. లగ్గం చిత్రం తర్వాత ఆయన 25 ఏళ్ళు టాలీవుడ్‌లో వెలుగు వెలుగుతార్ను అని సప్తగిరి ప్రశంసించారు. నిర్మాత వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, 'ఎంతోమంది కలిసి పనిచేస్తే ఒక సినిమా పూర్తవుతుంది. లగ్గం చిత్రంతో ఒక మంచి మెసేజ్‌ని అందంగా చెప్పాలని అనుకున్నాం. ఆ విషయంలో దర్శకుడు రమేష్ చెప్పాల సక్సెస్ అయ్యారు. ఇంత మంచి చిత్రాన్ని తెరకెక్కించిన మా దర్శకుడు రమేష్‌కి కృతజ్ఞతలు. తెలంగాణ వుమెన్ కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారదా మాట్లాడుతూ, 'స్కిన్ షో చేస్తేనే సినిమా ఆడుతుంది అని భావించే రోజుల్లో.. ఎలాంటి స్కిన్ షో లేకుండా ఇంత మంచి సినిమా తీశారు. లగ్గం లాంటి చిత్రాలని ఆడియన్స్ ప్రోత్సహించాలి. అప్పుడే మార్పు మొదలవుతుంద్ని అని ఆమె తెలిపారు.

నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'లగ్గం చిత్రం ఒక తండ్రీ కూతుళ్ల కథ. ఇటీవల నా కూతురు నన్ను వదిలి వెళ్లిపోయింది. అంగటూ భావోద్వేగానికి గురయ్యారు. నాది 47 ఏళ్ల సుదీర్ఘమైన కెరేర్. లాంగ్ ఇన్నింగ్స్. దర్శకుడు రమేష్ చెప్పాలతో మీ శ్రేయోభిలాషి చిత్రం నుంచి అనుబంధం ఉంది. ఆ చిత్రానికి ఆయన రచయితగా పని చేశారు. నిర్మాత వేణు గోపాల్‌కి రిలీజ్‌కి ముందే కంగ్రాట్స్ చెబుతున్నా.. ఎందుకంటే లగ్గం చిత్రంలో ఉన్న కంటెంట్ అలాంటిది. లగ్గం చిత్రంలో తెలంగాణ బిడ్డగా నటించడం నా అదృష్టంః అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.



దర్శకుడు రమేశ్ చెప్పాల మాట్లాడుతూ 'తెలంగాణ నేపథ్యంలో బలమైన కథ చెప్పాలని, అది మీ అందరి కథ అవ్వాలని ఈ చిత్రాన్ని తెరకెక్కించా. ఈ చిత్రం ఇంత సక్సెస్ ఫుల్ కంప్లీట్ అయింది అంటే అందుకు కారణం నిర్మాత వేణుగోపాల్, లగ్గం చిత్రం అరిటాకులో వడ్డించిన విందు భో జనంలా ఉంటుందన్ని దర్శకుడు అన్నారు. నటి రోహిణి మాట్లాడుతూ, 'రెండు విషయాల వల్ల లగ్గం చిత్రాన్ని తాను తప్పకుండా చేయాలని అనుకున్నట్లు తెలిపారు. డైరెక్టర్ నాకు చెప్పే సమయంలో చాలా సందర్భాల్లో నా కళ్ళు చెమ్మగిల్లాయి. కథ ఎంతో ఎమోషనల్‌గా ఆకట్టుకుంది. ఇక రెండవ విషయం రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నటించడం. ఆయనఫ్రేమ్‌లో కథ ఎంతో ఎమోషనల్‌గా కట్టుకుంది. ఇక రెండవ విషయం రాజేంద్రప్రసాద్‌తో కలిసి నటించడం. ఆయన ఫ్రేమ్‌లో ఉన్నప్పుడు ఆయనతో పోటీగా టించడం పెద్ద ఛాలెంజ్. ఆ అవకాశం దక్కిందన్ని రోహిణి తెలిపారు. ఈ చిత్రాన్ని సుబిషి ఎంటర్టైన్మెంట్స్ వేణుగోపాల్ రెడ్డి నిర్మించారు. సాయిరోనక్, ప్రజ్ఞనగ్ర, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి. శ్రీరామ్,కృష్ణుడు,రఘుబాబు, రచ్చరవి, కనకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి,చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ,లక్ష్మణ్ మీసాల, ప్రభావతి,కంచరపాలెం రాజు, ప్రభాస్ శ్రీను, వివారెడ్డి, సత్యఏలేశ్వరం, అంజిబాబు, రాదండి సదానందం, కిరీటి,రవివర్మ, తదితరులు ప్రముఖపాత్రలు పోషించారు. ఈచిత్రానికి కథ-మాటలు - స్క్రీన్‌ప్లే- దర్శకత్వం రమేశ్ చెప్పాల.

# వారసత్వం అందుకుని ..



దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా నాట్యం చేసేటప్పుడు కానీ, పూజ చేసేటప్పుడు కానీ ఢాక్(డోలు) వాయించడం ప్రధానంగా చూస్తుంటాం. ఇక బెంగాలీలైతే, నవరాత్రుల్లో రోజూ దయాన్నే డోలు, డప్పుల చప్పుల్లతోనే నిద్రలేస్తుంటారు. అంతలా ఇవి వేడుకల్లో భాగమయ్యాయి. ఈ వృత్తిలో సాధారణంగా మగవారే ఎక్కువగా కనిపిస్తుంటారు. అయితే, ఇప్పుడిప్పుడే మహిళలూ రాణిసునతన్నారు. తాజాగా ఉత్తర బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లా కత్వాకి చెందిన 10 మంది మహిళా ఢాకీల బృందం కోల్‌కతాలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్నారు. తెలుపు, నీలిరంగు కలయికలోని చీర, తెల్లటి షూ, భుజాలకు ఢాక్ తగిలించుకునిప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ గ్రూపులో ఒకరైన అపర్ణా దాస్‌మాట్లాడుతూ 'మా నాన్న దసన్ దాస్ 55 ఏళ్లుగా ఢాక్ వాయిస్తున్నారు. నేను ఎనిమిదేళ్ల క్రితం ఈ కళను నాన్న దగ్గరే నేర్చుకున్నా. ఆ సమయంలో మా ఊళ్లోన వాళ్లంతా 'ఇది మగవాళ్ల పని. ఇంట్లో కూర్చోక నీకెందుకు ఇవన్నీ అన్న సలహాలూ ఇచ్చారు. అయితే, నేను ఇవేమీ పట్టించుకోలేదు. నాన్న కూడా ఈ కళ మా జీవితం. తరతరాల నుంచీ ఈ వృత్తిలో ఉన్నా. దీన్ని ఎవరు అడిగినా నేర్పిస్తాను. అది నా కూతురైనా, అల్లుడైనా, కొడుకైనా సరే. అందరూ నాకు సమాజమే. శ్రద్ధగా చేస్తున్నారా లేదా అన్నదే ముఖ్యం అని సమాధానమిచ్చేవారని చెబుతారామె. ఇప్పుడు వీరి కుటుంబంలో చాలామంది మహిళలు ఈ వృత్తిలోనే కొనసాగుతున్నారు. మొదట్లో సమాజం అంగీకరించడానికి కొంత సమయం పట్టినా, పట్టుదలతో రాణించారు వీళ్లు. ఇప్పుడు ఊళ్లో మిగతా మహిళలూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇటువైపు అడుగులు వేస్తున్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా..



పదిహేనేళ్లకే పెళ్లి.. తనకంటే 30 ఏళ్లు పెద్ద వాడైన భర్త.. భర్తతో, అత్తింటి వారితో ఎలా మెలగాలో కూడా తెలియని పసితనం. ఇలాంటి పరిస్థితుల్లో అత్తారింట్లో అడుగుపెట్టిన అమ్మాయి జీవితం ఎంతటి నరకప్రాయంగా ఉంటుందో మనం ఊహించగలం. రోష్నీ పర్వీన్‌ది ఇలాంటి పరిస్థితే! బాల్యవివాహాల ముసుగులో చిక్కుకొని పట్టుమని పదిహేనేళ్లు కూడా నిండక ముందే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఆమెకు. అత్తింటి ఆరళ్లు, భర్త సాదింపు దినదిన గండంగా మారాయి. ఇలాంటి స్థితిలో చాలామంది ఆత్మహత్యే శరణ్యమనుకుంటారు. కానీ రోష్నీ అంత పిరికిది కాదు. అత్తింటి వారు గెంటేసినా, పుట్టింటి వారు భారమనుకున్నా. ధైర్యంగా నిలబడింది. చంటి బిడ్డతోనే బయటికొచ్చేసి తన కాళ్ల మీద తాను నిలబడింది. ఒంటరి తల్లిగానే తన బిడ్డను పోషిస్తోంది. తనలాంటి పరిస్థితి మరే అమ్మాయికీ రాకూడదని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతోంది. ఏ సమాజమైతే తనపై బరితెగించిందన్న ముద్ర వేసిందో ఆ సమాజ శ్రేయస్సు కోసమే పాటుపడు తోన్న ఈ సోషల్ వారియర్ స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.

**తొమ్మిదిలోనే పెళ్లైంది...** బిహార్ కిషన్‌గంజ్‌లోని సిమల్‌బరి అనే చిన్న గ్రామం రోష్నీది. పల్లెటూరు కావడంతో అక్కడి అమ్మాయిలపై ఆంక్షలు ఎక్కువగా ఉండేవి. ఆడపిల్లలు పెరుగుతున్న కొద్దీ గుండెలపై కుంపటిలా భావించే వారు అక్కడి తల్లిదండ్రులు. రోష్నీ ఇంట్లోనూ ఇలాంటి పరిస్థితే ఉండేవి. స్కూలింగ్ కూడా పూర్తి కాకముందే ఆమెకు సంబంధాలు చూడడం మొదలు పెట్టారు ఆమె పేరెంట్స్. అప్పుడు నేను తొమ్మిదో తరగతిలో ఉన్నా.. ఉన్నట్లుండి ఓ రోజు.. ఇక నీకు పెళ్లి చేసేద్దామనుకుంటున్నాం. అందుకు సిద్ధంగా ఉండు! అని చెప్పారు అమ్మానాన్నలు. కనీసం పదైనా పూర్తి కాలేదు అప్పుడే నాకు పెళ్లేంటి అనుకున్నా... వాళ్ల నిర్ణయం నాకు నచ్చలేదు. అందుకే వ్యతిరేకించా. కానీ వాళ్లు నా మాట వినిపించుకోలేదు. బలవంతంగా పెళ్లి చూపులు ఏర్పాటు చేసేవాళ్లు. మా పేరెంట్స్‌కి ఎంతగానో సర్దిచెప్పాలని చూశా. అయినా నా ఇష్టాయిష్టాలతో పని లేకుండా బలవంతంగా నా పెళ్లి చేసేశారు. అత్తారింటికి వెళ్లాకే తెలిసింది .ఆ భర్తకు 45 ఏళ్లని. అంటే వయసులో నా కంటే 30 ఏళ్లు పెద్ద వాడు. పైగా పెళ్లి తర్వాత జీవితం ఎలా ఉంటుంది? అత్తారింట్లో ఎలా మెలగాలి? భర్తతో ఎలా ఉండాలి? ఇవేవీ నాకు తెలియవు. అయినా సర్దుకుపోయా. ఇదే అలుసుగా తీసుకొని మా అత్తింటి వారు నన్ను తరచూ వేధించేవారు. మరోవైపు అర్థం చేసుకోవాల్సిన నా భర్తే నా ఇష్టంతో పనిలేకుండా నాపై బలాత్కారం చేసేవాడు. మూడు నెలలు ఈ హింస భరించా. ఇక నా వల్ల కాదని పుట్టిల్లు చేరా.. అంటూ తన బాల్య వివాహపు చేదు అనుభవాల్ని గుర్తు చేసుకుంది రోష్నీ. మరోవైపు అమ్మగా తన కొడుకు బాధ్యతల్నీ నిర్వర్తిస్తోంది.

**కౌన్సెలింగ్‌తో మార్పు...** బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తోంది ఎన్జీవో. ఈ వేదికగా బాలికా విద్యను ప్రోత్సహించడం, బిహార్‌లో ఉన్న బాలికలు, అమ్మాయిలకు జీవనోపాధి నైపుణ్యాలు నేర్పించే దిశగానూ కృషి చేస్తోంది రోష్నీ. ఎన్జీవో ప్రారంభించక ముందు 'సేవ్ ది చిల్డ్రన్' 'యేనిసెఫ్'.. వంటి సంస్థలతో కలిసి పనిచేశా. ఈ క్రమంలో పదుల సంఖ్యలో బాల్య వివాహాల్ని ఆపగలగా.. ప్రస్తుతం నా ఎన్జీవో వేదికగానూ బిహార్ వ్యాప్తంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్నా. సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాలకు వెళ్లి.. అక్కడ టీనేజ్‌లోకి వచ్చిన అమ్మాయిల్ని బృందాలుగా తయారుచేసి.. బాల్య వివాహాలు, బాలికా విద్యపై ముందుగా వారిలో అవగాహన పెంచుతున్నా. ఆపై వారితోనే ఆయా గ్రామాల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటుచేసి స్థానికుల్లో ఈ



అంశాలపై చైతన్యం కలిగిస్తున్నా. అంతేకాదు.. ఈ అమ్మాయిల చొరవతో అక్కడ గుట్టుచప్పుడు కాకుండా జరిగే బాల్య వివాహాల గురించి తెలుసుకొని. ఆ అమ్మాయిల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇప్పించడం, చిన్న వయసు పెళ్లిళ్ల వల్ల కలిగే నష్టాల గురించి వివరించడం.. వంటివి చేసునతన్నాం. ఇలా కౌన్సెలింగ్ ద్వారానే అనేక బాల్య వివాహాల్ని ఆపగలిగాం.. అంటోంది రోష్నీ.

**అప్పటిదాకా ఈ పోరాటం !....** గత 20 నెలలుగా తన ఎన్జీవో ద్వారా బిహార్ వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తోన్న రోష్నీ.. ఈ క్రమంలో అక్కడి కలెక్టర్లు, ఇతర ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలు కూడా తీసుకుంటోంది. తన బృందంతో కలిసి స్థానిక పాఠశాలలు, ఇళ్లకు వెళ్లి బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తోంది. అయినా వినకుండా మొండిగా ప్రవర్తించే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడానికీ వెనకాడట్లేదామె. గ్రామాల్లో నివసించే చాలామంది తల్లిదండ్రులు తమ కూతుళ్లను భారంగానే భావిస్తున్నారు తప్ప తమ వల్ల చేకూరే ప్రయోజనాల్ని విస్మరిస్తున్నారు. అందుకే ప్రభుత్వం వాళ్ల అభ్యున్నతికి ప్రవేశ పెట్టిన పథకాల పైనా అవగాహన కల్పిస్తున్నాం. మరోవైపు ఆయా పథకాల్లో అమ్మాయిల పేర్లు నమోదు చేయించి.. జీవనోపాధి నైపుణ్యాలు నేర్పించేందుకూ చొరవ చూపుతున్నా. దీంతో ఆడపిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలుగుతారు. వాళ్ల తల్లిదండ్రులకూ కూతుళ్ల భారమన్న ఆలోచన రాదు. నేను ఇల్లొదిలి వచ్చేటప్పుడు చాలా మంది 'బరితెగించింది' చెడిపోయింది.. అంటూ నన్ను నానా మాటలూ అన్నారు. ఇలాంటి నిందలు మరే అమ్మాయీ పడకుండా చేయడానికే పోరాటం చేస్తున్నా. బిహార్ వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగా బాల్య వివాహాల్ని నిర్మూలించడమే నా లక్ష్యం! అంటోన్న ఈ సోషల్ వారియర్.. అంతర్జాతీయ వేదికల పైనా బాల్య వివాహాలు, బాలికా విద్యపై తన గళాన్ని వినిపిస్తోంది. తద్వారా ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిల శ్రేయస్సుకు తన వంతుగా కృషి చేస్తోంది.

# ఒక్కరే సంతానమా?




తల్లిదండ్రులకు ఒక్కరే సంతానమైతే గారాబం ఎక్కువై అది అనేక ఇతర సమస్యలకు దారితీస్తుందనే అభిప్రాయం సమాజంలో ఉంది. కానీ తాజా అధ్యయనాలు అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని చెబుతున్నాయి. సంతానం ఒక్కరైన పిల్లలే ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటారంటున్నాయి. ఒక్కరే ఉన్న పిల్లలు, తోబుట్టువులున్న పిల్లల మానసిక ఆరోగ్యాలను పోల్చుతూ చైనాలో ఒక అధ్యయనం చేశారు. కుటుంబంలో ఎక్కువ మంది పిల్లలుంటే వారికి మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చే ముప్పు అధికమని ఈ అధ్యనంలో తేలింది. 2.4 లక్షల మందితో చేసిన 113 అధ్యయనాల డేటాను తీసుకుని చైనాలోని మకావూ విశ్వవిద్యాలయంలో ఈ పరిశోధన చేశారు. మానసిక సమస్యలైన ఒత్తిడి, ఆందోళన, ఒసిడి వంటివి తోబుట్టువులు ఉన్నవారికంటే ఒక్కరే ఉన్న పిల్లల్లోనే తక్కువని ఈ అధ్యయనంలో తేలింది. తోబుట్టువులు లేని పిల్లలు ఐక్యూ టెస్టుల్లో, స్కూల్ సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉంటున్నారనీ చెబుతున్నారు. తల్లిదండ్రులు వీరికి ఎక్కువ సమయం, ఇతర వనరులు కేటాయించడమే అందుకు కారణమని మరిశోధకులు అభిప్రయాపడ్డారు. చదువుల పరంగా దీర్ఘకాలంలో ఈ విషయంలో తేడా రావొచ్చేమో కానీ, ఒక్కరే సతానమైతే చిన్నప్పుడు తల్లిదండ్రులు చూపించే సంరక్షణ వారికి లాభం చేకూర్చేలా ఉందంటున్నారు. అమెరికాలో 29 ఏళ్ల వయసున్న 3221 మంది పైన చేసిన మరో అధ్యయనం లోనూ ఇదే తేలింది. ఒక్కరే ఉన్న పిల్లలు. తోబుట్టువు లున్న పిల్లలతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉన్నారని ఈ అధ్యయనం చెబుతోంది.

# నిమ్మతో హెయిర్ మాస్క్

✦ బౌల్‌లో టేబుల్ స్పూన్ హెన్నా పౌడర్ తీసుకుని అందులో జుట్టుకు వేసుకునేట్టు పేస్ట్‌లా కలపాలి. ఇందులోకి ఒక కోడిగుడ్డుసోన వేయాలి. సగం నిమ్మకాయను కోసి ఆ రసాన్ని పిండాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా వేసి ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా చేస్తే జుట్టు నల్లగా ఉంటుంది ✦ టేబుల్ స్పూన్ నిమ్మరసం, నాలుగు టేబుల్ స్పూన్ల పెరుగును బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే తలమీద చల్లగా ఉంటుంది. ✦. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నీళ్లు కలపాలి. బాగా కలిపిన తర్వాత ఈ నీళ్లను జుట్టు మాడుకు తగిలేట్లు పట్టించి ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల జుట్టు మృదువుగా ఉంటుంది. 3. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నీళ్లు కలపాలి. బాగాకలిపిన తర్వాత ఈ నీళ్లను జుట్టు మాడుకు తగిలేట్లు పట్టించి ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల జుట్టు మృదువుగా ఉంటుంది.

✦. బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసికలపాలి. దీనినన జుట్టుకు పట్లేట్టు పట్టించి ఆరిన తర్వాత మైల్డ్ షాంపూతో శుభ్రపరచు కోవాలి. దీనినన వల్ల జుట్టు పెరుగుతుంది. ✦ రెండు టేబుల్ స్పూన్ల అలొవెరా జెల్‌లోకి టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనివల్ల జుట్టులోకి ఇన్ఫెక్షన్లు తొలగి పోతాయి. ✦. జుట్టులో చుండ్రు పోవాలంటే కేవలం నిమ్మరసం పట్టించుకున్నా చాలు. దీంతో పాటు సిట్రస్ వల్ల జుట్టులో మంట వచ్చినట్లు కొందరికి ఉంటుంది. దీనివల్ల అన్ఫెక్షన్లు పోతాయి.

# దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే..




కొత్త దుస్తులు వేసుకునేటప్పుడు వాటిని అపురూపంగా చూసుకుంటాం. కానీ రాన్రానూ వాటి విషయంలో శ్రద్ధ తగ్గిపోతుంటుంది. ఫలితంగా కొద్ది రోజులకే దుస్తులు పాతవాటిలా మారిపోతాయి. అలా జరగకుండా దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే, కొత్తవాటిలా మెరిం పోవాలంటే వాటిని ఉతికేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**చల్లని నీటిలోనే...** చాలామంది మురికి ఎక్కువగా ఉండే బట్టలను వేడి నీళ్లలో నానబెట్టి ఉతకు తుంటారు. బాగా మురికిగా ఉన్న వాటికి ఈ చిట్కా ఉపకరిస్తుంది. కానీ వాటితో పాటే మిగతా దుస్తుల్ని కూడా వేడినీటితో ఉతకడం పొరపాటు. ఇలా చేయడం వల్ల వాటి నాణ్యత దెబ్బతింటుంది. కొన్ని దుస్తులకైతే దారాలు పోగులు బయటికొచ్చేయడం, ముడుచుకుపోవడం.. గమనించచ్చు. కాబట్టి రోజూ వేసుకునే దుస్తుల్ని చల్లటి నీటిలో నానబెట్టి ఉతకడం మంచిది.

**తిరగేసి ఆరేయాలి...** బట్టలు ఉతికేటప్పుడు లోపల, బయట రెండువైపులా శుభ్రం చేయాలని గుర్తుంచుకోండి. అందుకే ముందు బయటి భాగం శుభ్రం చేసుకుంటే తర్వాత బట్టలుతిరగేసి లోపలి భాగం ఉతకచ్చు. అలాగే ఉతికిన బట్టల్ని తిరగేసి, ముడత లేకుండా ఆరేయాలి. ఇలా చేయడం వల్ల బట్టలుబాగా శుభ్రపడటమే కాకుండా ఎండకు రంగు కోల్పోకుండా ఉంటాయి.

**లేబుల్స్ ఆధారంగా..** బట్టలు కొన్నప్పుడు వాటికి కొన్ని లేబుల్స్ ఉంటాయి. ఇంటికొచ్చాక వాటిని కత్తిరించి పక్కన పడేయకుండా ముందు దాని మీద ఇచ్చి వివరాలను ఓ సారి గమనించండి. దీనివల్ల ఆ బట్టలను డ్రైవాష్ చేయాలా? వాషింగ్ మెషీన్‌లో వేయాలా? లేక చేత్తో ఉతకాలా? నీడలో ఆరేయాలా లేక ఎండలోనా? వంటి విరాలు తెలిసే అవకాశం ఉంటుంది. అలాగే వాటినిఇస్త్రీ చేయచ్చా? లేదా? కూడా తెలుస్తుంది. ఆ వివరాల ఆధారంగానే దుస్తుల్ని శుభ్రం చేస్తే అవి ఎక్కువ కాలం మన్నుతాయి.

**ఇవి వద్దు..** బట్టలకు మురికి తొందరగా వదిలిపోయి అవి తళతళా మెరిసిపోవాలని ఉతికే నీళ్లలో క్లోరిన్, బ్లీచ్ వంటివి కలుపు తుంటారు కొందరు. నిజానికి వీటివల్ల దారాల నాణ్యత తగ్గిపోతుంది. ఫలితంగా బట్టలు త్వరగా చిరిగి పోతాయి. అందుకే వీటికి బదులు వెనిగర్‌ని ఉపయోగించడం మంచిది. వెనిగర్ దుస్తులకు కొత్త మెరుపునూ అందిస్తుందట.



**మరకలు పడిన వెంటనే...** బట్టల మీద మరకలు పడిన వెంటనే వాటిని పోగొట్టే ప్రయత్నం చేయాలి. అలాకాకుండా ఉతికే సమయంలో చూసుకుందామని వదిలేస్తే ఆ మరకలు మరింత కఠినంగా మారి ఎంత రుద్దినా వదలవు. ఫలితంగా ఆ ప్రదేశంలో రంగూ కోల్పోతాయి.

**గాఢత తక్కువగా..** బట్టలు ఉతకడానికి ఉపయోగించే సబ్బులు తక్కువ గాఢత కలిగినవైతే మంచిది. ఎక్కువ గాఢత ఉన్న డబ్బులు, డిటర్జెంట్లను ఉపయోగించడం. మురికి తొందరగా పోవాలని ఎక్కువ మొత్తంలో వాటిని వాడటం వంటివి చేయడం వల్ల దుస్తున దెబ్బతింటుంది.

# దైవకృప



చేసిన పని విజయ వంతమైనప్పుడు అది తన కృషితోనే సాధ్యమైంది అనడం పరిపాటి.కానీ దైవకృప లేనిదే ఏదీ పూర్తికాదని, మనం నిమిత్తమాత్రులమే అని మహనీయులు ఉద్ఘాటించారు. అర్జునుడు మత్స్య యంత్ర పరీక్షలో నెగ్గి ద్రౌపదిని వివాహం చేసుకున్నాడు. ఆ సందర్భంలో స్వయంవర వేడుకకు విచ్చేసిన రాజులు, పెద్దలు అందరూ అర్జునుణ్ణి అభినందించారు. కృష్ణుడు మాత్రం నోరు మెదపక పోవడంతో బావా, నువ్వొక్కడివే నన్ను ప్రశంసించలేదు. ఎందుకో తెలుసుకోవచ్చా? అనడిగాడు అర్జునుడు. అప్పుడు కృష్ణుడు ఇందులో నీ గొప్పతనం ఏముంది అర్జునా? అన్నాడు. అదేంటి? విలువిద్యలో అన్ని మెలకువలూ ఉపయోగించి ఏకాగ్రతతో మత్స్యయంత్రంలో ఉన్న చేపకన్నును, కింద జలాశయంలో దాని నీడను చూసి బాణం ప్రయోగించడం చిన్న విషయమా? తక్కిన రాజులు చేయలేని పనిని నేను చేశాను కదా అన్నాడు అర్జునుడు. కృష్ణుడు నవ్వి అర్జునా! నీకంటే ముందు వాళ్లకి జలాశయంలో నీళ్లు గాలికి అలలుగా కదలడం వల్ల చేప నీడను సరిగా చూడలేక పోయుంటారు. అలా గురి తప్పి ఉంటుంది. నువ్వు బాణం ఎక్కు పెట్టినప్పుడు వాయుదేవుడు సహకరించినందున అలలు లేక చేప కన్నును స్పష్టంగా చూసి గురిపెట్టగలిగావు. అంతే అన్నాడు.కనుక నేను అనే అహం లేకుండా ప్రయత్నించాలి. దానికి దైవకృప తోడైతేనే పనిలో విజయం సాధ్యమౌతుంది.


ఆధ్యాత్మికం

# బుగ్గల్లో కొవ్వు పేరుకుపోకుండా..



చెక్కిళ్లు లావుగా ఉంటే.. కిందికి వేలాడి వయసు పైబడినట్లుగా, అందవిహీనంగా కనిపిస్తాయి. దీనికి కారణం చెక్కిళ్లలో పేరుకుపోయిన అనవసర కొవ్వులే! దీన్ని వీలైనంత త్వరగా తగ్గించుకుంటేనే ముఖం అందాన్ని తిరిగి పొందగలుగు తాం. ఈ క్రమంలో చెక్కిళ్లలో పేరుకుపోయిన కొవ్వును కరిగించు కోవడానికి కొన్ని సులభమైన మార్గాలున్నాయి.

**మసాజ్‌తో...** ఫేషియల్ మసాజ్ చేసుకోవడం వల్ల ముఖంపై ఆయా భాగాల్లో పేరుకుపోయిన కొవ్వుల్ని సులభంగా కరిగించుకోవచ్చు. చెక్కిళ్లలో పేరుకున్న కొవ్వుల్ని కరిగించుకోవడానికి. ముందుగా ఫేషియల్ మసాజ్ క్రీం లేదా ఆయిల్‌ను కొద్దిగా చేతిలోకి తీసుకుని దాన్ని చేతివేళ్ల సహాయంతో చెక్కిళ్లపై రాసుకోవాలి. ఆ తర్వాత చేతివేళ్లతో గుండ్రంగా, గడ్డం భాగం నుంచి పై దిశగా నెమ్మదిగా, మృదువుగా మసాజ్ చేయాలి. ఈ ప్రక్రియను ఐదారుసార్లు చేయాలి. అనంతరం మునివేళ్లతో పెదాల చివర్ల నుంచి చెవుల వరకు పైదిశగా కనీసం పదిసార్లు మసాజ్ చేయాలి. తర్వాత దవడ భాగంలో చేతివేళ్ల సహాయంతో పైదిశగా నెమ్మదిగా స్ట్రోక్స్ ఇవ్వాలి. ఈ విధంగా ఐదారుసార్లు చేయాలి. ఇలా బుగ్గలపై ఒకదాని తర్వాత మరొకటి చొప్పున మసాజ్ చేస్తే త్వరలోనే మంచి ఫలతాన్ని పొందచ్చు.



**గాలి ఊదడం...** బుగ్గల్లో పేరుకున్న కొవ్వు కరిగి..నాజూగ్గా తయారు కావడానికి గాలి ఊదే ప్రక్రియ ఎంతగానో తోడ్పడుతుంది. ఈ ప్రక్రియను రోజూ కనీసం పదిసార్లు చేస్తే త్వరలోనే చక్కటి ఫలితం లభిస్తుంది. బెలూన్‌లోకి గాలి ఊదే క్రమంలో చెక్కిళ్లలోని కండరాయి వ్యాకోచ, సంకోచాలకు గురవుతాయి. ఫలితంగా ఆ భాగంపై ఒత్తిడి పడి అక్కడ పేరుకున్న కొవ్వులు సులభంగా కరిగిపోతాయి. కాబట్టి లావుపాటి చెక్కిళ్లు ఉన్నవారు ఈ ప్రక్రియను తరచూ పాటించడం ద్వారా సమస్య తగ్గే అవకాశం ఉంటుంది.

**ఇలా చేస్తున్నారా? ...** చూయింగ్ గమ్. నోటి దుర్వాసనను పోగొట్టడానికి మాత్రమే కాదు. బుగ్గల్లో పేరుకున్న కొవ్వుల్ని కరిగించడానికి కూడా ఉపయోగపడుతుంది. రోజూ మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన తర్వాత చూయింగ్ గమ్‌ని నమలడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అయితే ఎందుకునే చూయింగ్‌గమ్ మాత్రం షుగర్ ఫ్రీగా ఉండేలా చూసుకోవడం ఉత్తమం. ఈ నమిలే ప్రక్రియ వల్ల చెక్కిళ్లకు మంచి వ్యాయామం జరిగి ఆ భాగంలోని కొవ్వులు కరిగిపోతాయి.దీంతోపాటు మనం సాధారణంగా ఏదైనా తింటున్నప్పుడు ఎలాగైతే దవడలు కదిలిస్తామో. అలాగే ఖాళీగా కూర్చున్నప్పుడు కూడా కాసేపు చేయడం వల్ల చెక్కిళ్లలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకోవచ్చుట!



**ఇవి కూడా...** భోజనం తర్వాత నీటితో నోటిని పుక్కిలించడం చాలా మంచి ప్రక్రియ. ఇలా చేయడం ద్వారా నోట్లో చిక్కుకున్న ఆహార పదర్థాల అవశేషాలను తొలగించడం మాత్రమే కాదు.. బుగ్గలను నాజూగానగనూ తయారుచేసుకోవచ్చు. కాబట్టి రోజుకు నాలుగైదుసార్లు నోటి నిండా నీరు తీసుకుని బాగా పుక్కిలించి కాసేపటి తర్వాత ఉమ్మేయాలి. ఫలితంగా చెక్కిళ్లనునాజూగ్గా చేసుకోవచ్చు. అలాగే జంక్‌ఫుడ్, చక్కెరలు, నూనె పదార్థాలు.. మొదలైన వాటికి దూరంగా ఉండడం మంచిది. మధ్యాహ్నం నిద్రపోకపోవడం, రాత్రి పడుకోవడానికి దాదాపు రెండు గంటల ముందుగానే తినడం రోజూ కాసేపు స్కిప్పింగ్ రోప్ వ్యాయామం చేయడం. వంటి చిన్న చిన్న చిట్కాల ద్వారా బుగ్గల్లో కొవ్వు పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు.

# తియ్యతియ్యటి ఛెనా పోడా



ఒడిశా వాసుల వంటల్లో 'ఛెనా పోడా' ప్రత్యేకమైంది. తాజా పనీర్‌తో తయారయ్యే ఈ వంటకం ఎంత ఆరోగ్యకరమో అంత రుచిగానూ ఉంటుంది. ఎలా చేయాలంటే. ముందుగా బేకింగ్ ప్యాన్‌లో బటర్ పేపర్ వేసి.. నెయ్యి రాయాలి. లేకుంటే.. ప్యాన్ అంచులకు నెయ్యి రాయొచ్చు. అవెన్‌ను 180 డిగ్రీల ఉష్ణోగ్రతతో 15 నిమిషాలు ప్రీహీట్ చేయాలి. పావుకిలో పనీర్ తీసుకుని.. చిదిమి పొడి చేయాలి. అందులో అర కప్పు పంచదార నెయ్యి వేసి.. చపాతీపిండిలా కలపాలి. పిండి ఎంత మెత్తగా కలిపితే.. ఛెనా పోడా అంత రుచిగా వస్తుందన్నమాట. పిండి పొడిగా ఉందనుకుంటే కొన్ని పాలు పోయొచ్చు. అందులో అర చెంచా యాలకుల పొడి, కాస్త బియ్యప్పిండి, చిటికెడు వంట సోడా, పిస్తా, బాదం, కిస్‌మిస్, జీడిపప్పుపలుకులు వేసి మెత్తగా కలపాలి. బియ్యప్పిండి బదులు ఉపారవ్వ కూడ వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాన్‌లో వేసి కొంచెం బియ్యప్పిండి బదులు ఉప్మారవ్వ కూడా వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాన్‌లో వేసి కొంచెం కదిలిస్తే సమంగా పరచుకుంటుంది. దీన్ని 30 నుంచి 45 నిమిషాలు అవెన్‌లో బేక్ చేయాలి. చల్లారాక ప్యాన్‌లోంచి తీసేసి.. ముక్కలుగా కట్ చేస్తే సరి..బంగారు రంగులో కేక్‌లా రుచిగా ఉండే ఛైనా పోడా రెడీ. ఇది భోజనం అయ్యాక డిజర్ట్‌లా లేదా స్వీట్ స్నాక్‌లో ఎంతో బాగుంటుంది. మూడు రోజుల పాటు నిలవుండే ఈ వంటకం మంచి పోషకాహారం కూడా.



# పాక్ టూర్‌పై వీడని సస్పెన్స్

**అందరి దృష్టి భారత్‌పైనే**
**ఛాంపియన్ ట్రోఫీకి చురుకుగా ఏర్పాట్లు**

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎడిషన్ నిర్వహణపై ఇంకా సస్పెన్స్ వీడటం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం టీమిండియా పాకిస్థాన్ పర్యటనకు వెళుతుందా లేదా అనేదానిపై ఉత్కంఠత నెలకొంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం పాకిస్థాన్‌లో జరుగుతున్న ఏర్పాట్లపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సంతృప్తి వ్యక్తం చేసింది. టోర్నీకి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని పాకిస్థాన్‌ను విజ్ఞప్తి చేసింది. ఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ దుబాయ్ వెళ్లారు. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి పాకిస్థాన్ కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియంలను మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు అభివృద్ధి వివరాలను సైతం ఐసీసీకి పిసిబి సమర్పించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)పైనే ఉంది. ప్రపంచ అగ్రశ్రేణి క్రికెట్ జట్టు అయిన భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ విజయవంతం కాదనేది అన్ని దేశాలకు తెలిసిందే. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చీఫ్ రిచర్డ్ గౌల్డ్ స్పందిస్తూ భారత్ లేకుండానే ఐసీసీ టోర్నీ ముందుకు సాగదని ఇప్పటికే ప్రకటించారు. ఇదేసమయంలో టీమిండియాను పాకిస్తాన్ పంపే విషయంలో బీసీసీఐ ఇంకా ఎలాంటి ధృవీకరణ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వ అనుమతి తర్వాతే జట్టును పంపే నిర్ణయం తీసుకుంటామని బోర్డు చెబుతోంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ ఐసీసీ టోర్నీకి భారత్ వెళ్లడం దాదాపు కష్టమనే చెప్పాలి. మరోవైపు పాక్ మాత్రం తమ దేశంలోనే ఛాంపియన్స్ నిర్వహిస్తామని ధీమాగా చెబుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీని తమ దేశంలో నిర్వహించడమే తమ తొలి ప్రాధాన్యత అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అంటోంది. భారత్ ప్రభుత్వం టీమిండియాను పాక్‌లో ఆడడానికి అనుమతి ఇవ్వకపోవడంతో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు మొగ్గు చూపుతోందని పేర్కొంటోంది. కానీ పాకిస్థాన్‌లో భారత్ ఆడకపోయినా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మాత్రం లాహోర్‌లోనే గడాఫీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేస్తోంది. కాగా భారత్ క్రికెట్ జట్టు 16 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది, 2008లో ముంబయి ఉగ్రదాడి జరిగినప్పటి నుండి పాకిస్తాన్‌లో భారత్ జట్టు పర్యటించడం లేదు. ఇరు జట్లూ ఐసీసీ టోర్నీల్లో మాత్రమే మ్యాచ్‌లు ఆడుతున్నాయి. అది కూడా తటస్థ వేదికలపైనే కావడం విశేషం. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇక ఫైనల్‌కు లాహోర్‌లని గడాఫీ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని టీమిండియా చెబుతోంది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్‌లో కాకుండా తటస్థ వేదికల్లో నిర్వహించడమే హైబ్రీడ్ మోడల్ లక్ష్యంగా ఉంది. అయితే దీనికి పాకిస్థాన్ మాత్రం ముందుకు వచ్చే పరిస్థితి లేదు. అయితే హైబ్రీడ్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం శ్రీలంక, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తదితర దేశాల క్రికెట్ బోర్డులు ముందుకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అసలు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొనే విషయమై సందిగ్దత కొనసాగుతోంది.

**ఆట**





## వన్డే సిరీస్ శ్రీలంక కైవసం

### 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లలో శ్రీలంక జోరు కొనసాగుతోంది. 2-1 తేడాతో ఇప్పటికే టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకున్న లంకేయులు తాజాగా వన్డే సిరీస్‌ను కూడా సొంతం చేసుకున్నారు. తాజాగా జరిగిన రెండో వన్డేలో అసలంక సేన 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2'0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 36 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌట్ అయింది. షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ 80 పరుగులు, గుడకశ్ మోటీ 50 పరుగులతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీలు చేయడంతో వెస్టిండీస్ ఈ మాత్రం స్కోరు అయినా చేయగలిగింది. 58 పరుగుకు 8 వికెట్లు కోల్పోయిన విండీస్‌ను వీరిద్దరూ ఆదుకున్నారు. తీక్షణ 3/25, అషిత ఫెర్నాండో 3/35, హసరంగ 4/40 విండీస్‌ను దెబ్బకొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక బ్యాటర్ అసలంక 62 పరుగులతో అర్ధసెంచరీతో రాణించి నాటౌట్‌గా 38.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో నిషన్ మధుష్క 38 పరుగు, సమర విక్రమ 38 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో అల్జరీ జోసఫ్ 2 వికెట్ల, మోటీ, ఛేజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక నామ మాత్రమైన మూడో వన్డే ఈ నెల 26వ తేదీన జరగనుంది.

### రెండో టెస్టు: తొలి ఇన్నింగ్స్

## 259కే కివీస్ ఆలౌట్

### అదరగొట్టిన యంగ్ స్పిన్నర్ సుందర్.. కెప్టెన్ రోహిత్ 0కి ఔట్

**ఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండోటెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. పూనే వేదికగా గురువారం ప్రారంభమైన రెంటో టెస్టు తొలిఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 259 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ దేవాన్ కాన్వే 141 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, రచిన్ రవీంద్ర 105 బంతుల్లో 65 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్ చేసి హాఫ్ సెంచరీలు సాధించారు. స్పిన్ ఆలౌ రౌండర్ వాషింగ్టన్ సుందర్ అదరగొట్టి కివీస్ పతనాన్ని శాసించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లతో కివీస్ బ్యాటర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. మరోవైపు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు దక్కించుకున్నాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 7వ ఓవర్లోనే ఓపెనర్ టామ్ లేథమ్ 15 పరుగులతో పెవిలియన్ చేరాడు. అశ్విన్ అతడిని ఎల్‌బిడబ్ల్యూగా వెనక్కి పంపాడు. మరో ఓపెనర్ కాన్వే, యంగ్ బ్యాటర్‌రచిన్ రవీంద్రతో మంచి పార్టనర్‌షిప్ కొనసాగించాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 196 పరుగులతో పటిష్ట స్థితిలోనే నిలిచింది. ఇక మరోసారి న్యూజిలాండ్ భారీ స్కోర్ సాధించే దిశగా వెళుతున్న సమయంలో సుందర్ మ్యాజిక్ చేశాడు. 65 వ్యకిగత పరుగుల వద్ద రచిన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. అలాగే కొద్ది సేపటికే వికెట్ కీపర్‌టామ్ బ్లండెల్ 3పరుగులు చేసేటప్పటికీ అతడిని కూడా సుందర్ పెవిలియన్ చేర్చాడు దీంతో న్యూజిలాండ్ 5వికెట్ల నష్టానికి 201 పరుగులుకు చేరింది. ఇక స్పిన్‌కు సహకరిస్తున్న పిచ్‌పై సుందర్ ఆ తర్వాత కూడా అదిరే ప్రదర్శనతో టపటపా వికెట్లు కూల్చాడు. సుందర్ దెబ్బకు కివీస్ 62 పరుగుల వ్యవధిలో చివరి 7వికెట్లు కోల్పోయింది. కాగా ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు స్పిన్నర్లు సుందర్, అశ్విన్‌కు దక్కడం విశేషం. ఇక ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. పేసర్ టిమ్ సౌథీ ఇన్‌స్వింగర్‌కు రోహిత్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతోభారత్ 1 పరుగుకే తొలి వికెట్‌కోల్పోయింది. ఆట ముగిసే సమయానికి ప్రస్తుతం టీమిండియా ఒక వికెట్ కోల్పోయి 16 పరుగుల స్కోరుతోఉంది. యశస్వీ జైస్వాల్ 6 పరుగులు, శుభ్‌మన్ గిల్ 10 పరుగులతో క్రీజులో ఉన్నారు.











## దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ

### సొంతగడ్డపై పోరాడి ఓడిన బంగ్లాదేశ్

**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ సాధించింది. హోరాహోరీగా జరిగిన పోరులో 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. చివరి దశలో పోరాడినా సొంత గడ్డపై బాంగ్లాదేశ్ జట్టుకు ఓటమి తప్ప లేదు. ఢాకా వేదిక జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులు, ఛదనలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ మ్యాచ్ మొత్తంలో 9 వికెట్లు తీసి బాంగ్లాదేశ్ ఓటమికి ప్రధాన కారకుడయ్యాడు. కైల్ వెర్రిన్ తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి తమ జట్టు గెలుపునకు పునాది వేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగలకు ఆలౌట్ అయింది. రబాడ, వియన్ ముల్దర్, కేశవ్ మహరాజ్ తలో మూడు వికెట్ల, డీన్ పైడిట్ ఒక వికెట్ తీసి బాంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బాంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగలతో రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్సలో 308 పరుగులకు ఆలౌట్ అయింది. కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి తన జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ముల్దర్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఇక 202 పరుగులు వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బాంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లో 307 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా దక్షిణాఫ్రికా ముందు 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. బాంగ్లా బ్యాటర్ మెఎహిది హసన్ మిరాజ్ 97 పరుగులు చేసి త్రుటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. రబాడ 6 వికెట్లు తీసి బాంగ్లా పతనాన్ని శాసించాడు. కేశ్ మహారాజ్ 3 వికెట్లు, ముల్లర్ ఒక వికెట్ పడగొట్టారు.

# వాణిజ్యం

## మైక్రోసాఫ్ట్‌ను వీడుతున్న మహిళా ఉద్యోగులు!

**ముంబై, అక్టోబరు 24:** సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో వైవిధ్యాన్ని కాపాడేందుకు అవస్థలు పడుతోంది. ఆ సంస్థకు రాజీనామా చేసి వెళ్లిపోయే ఆరిలో కొన్ని వర్గాల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించింది. ముఖ్యంగా మహిళలు, నల్లజాతీయులు, లాటినిక్స్‌లు కంపెనీని వీడడం ఎక్కువైంది. కంపెనీకి చెందిన డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ రిపోర్ట్ విడుదలైంది. దీనిలో ఈ విషయాలు బయటపడ్డాయి. వీటిల్లో స్వచ్ఛంద రాజీనామాలు, కంపెనీ నుంచి తొలగింపులు ఉన్నాయి. ఈ యేడాది జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మొత్తం రాజీనామాల్లో 32.7శాతం మహిళలే ఉన్నట్లు తేలింది. గతేడాది 31శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. నల్లజాతీయుల రాజీనామాలు 8.7శాతం నుంచి 10శాతానికి, లాటినిక్స్ 8శాతం నుంచి 9.8శాతంకు పెరిగినట్లు తేలింది. ప్రత్యర్థి సంస్థలు తమ ఉద్యోగులను లాక్కోవడం, ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారంలోకి మారడం వంటి కారణాలుగా భావిస్తోంది. ప్రాతినిధ్యం లేని వివిధ వర్గాల ప్రజలను నియమించుకోవడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తుందని సంస్థ డైవర్సిటీ అధికారి లిండ్సే రే మైక్‌ఇంటైర్ వెల్లడించారు. అలా నియమించుకొన్న వారిని మెంటార్లను ఏర్పాటు చేసి కెరీర్ ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. అప్పుడే వారు నమ్మకముంచి మైక్రోసాఫ్ట్‌లో కొనసాగుతారన్నారు. ఇప్పటికే క్లౌడ్ రంగంలో సంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విస్తరిస్తోంది. దీంతో వివిధ వర్గాల ప్రజలను నియమించుకొనే అవకాశం లభిస్తోందని లిండ్సే పేర్కొన్నారు. ఉద్యోగుల్లో వైవిధ్యం సంస్థ చేపట్టే కృత్రిమ మేధ ప్రాజెక్టులకు చాలా ముఖ్యం. వీటిని జాతి, లింగవివక్ష లేకుండా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. అతి తక్కువ కంపెనీలు మాత్రమే ఉద్యోగుల జాతి, లింగ గణాంకాలను బహిర్గతం చేస్తాయి.



## చిప్ మేకర్ ఎన్వీడియాతో రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్

**ముంబై, అక్టోబరు 24:** రిలయన్స్-ఎన్వీడియా కలిసి దేశంలో ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడానికి భాగస్వామ్యం కలిగి ఉన్నాయని ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ ప్రకటించారు. ప్రస్తుతం ఏఐ అభివృద్ధిలో అతిపెద్ద చిప్ తయారీదారుల్లో ఒకటిగా ఉన్న ఎన్వీడియా కీలక ఆటగాడిగా మారిన విషయం విదితమే. అత్యధిక జనాభా కలిగి, అధిక సంఖ్యలో కంప్యూటర్ ఇంజినీర్లను కలిగి ఉండడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశంగా హువాంగ్ అంబానీతో అన్నారు. దీనికోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో భాగస్వామిగా మారడం తనకు గౌరవంగా, విశేషంగా అందని ఎన్వీడియా సిఇఒ పేర్కొన్నారు. ముంబైలో జెన్సన్ హువాంగ్‌తో సంభాషణ సందర్భంగా ఈ విషయం బయటకు వెల్లడైంది. యుఎస్, చైనాతో పాటు, భారతదేశంలో ఉత్తమ డిజిటల్ కనెక్టివిటీ మౌలిక సదుపాయాలు ఉన్నాయని ముఖేష్ పేర్కొన్నారు. టెలికం రంగంలో జియో సేవల మాదిరిగానే ఎన్వీడియాతో భాగస్వామ్యం ద్వారా క్వాలిటీతో కూడిన ఏఐ ఇన్‌ఫ్రా అందుబాటులోకి తీసుకురాగలమని అంబానీ బలమైన నమ్మకాన్ని ప్రదర్శించారు. దీనికి ముందు సెప్టెంబరు 2023లో రిలయన్స్-ఎన్వీడియా భారతదేశంలో ఏఐ సూపర్ కంప్యూటర్‌లను అభివృద్ధి చేస్తామని ప్రకటించాయి. దాని భాషలపై శిక్షణ పొందిన పెద్ద భాషా నమూనాలను నిర్మిస్తామని చెప్పాయి. అయితే తర్వాతి కాలంలో టాటా గ్రూప్‌తో ఇదే విధమైన భాగస్వామ్యాన్ని చిప్ మేకర్ ఆవిష్కరించింది. అయితే ఎన్వీడియా దేశీయంగా టెక్ మహీంద్రా వంటి ఇతర భారతీయ సంస్థలతో కూడా ఒప్పం దాలను కుదుర్చుకుంది. ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో కస్టమర్‌సేవలను అందించేందుకు, ఆరోగ్య రంగంలో వైద్య, పేషెంట్ కేర్ సేవలను అందించడానికి ఏఐని వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు కొన్ని నెలల కిందట రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత అంబానీ జియో బ్రెయిన్,ఏఐ టూల్స్ గురించి వార్షిక సర్వసభ్య సమావేశంలో స్టేక్ హోల్డర్లకు వెల్లడించిన విషయం విదితమే. తాజా పరిణామాలతో రానున్న రోజుల్లో రిలయన్స్ స్టాక్ లాభపడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.




## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో వరుస నష్టాలతో ట్రేడవుతున్న సూచీలు, గురువారం కూడా స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 80,098.30 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమై చివరికి 16.82 పాయింట్లు నష్టపోయి 80,065 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36 పాయింట్లు నష్టపోయి 24,399 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.49 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్సు 2,749 డాలర్ల వద్ద కొనసాగింది.




## భారత్ నుంచి ఎఐ ఎగుమతులు: ఎన్వీడియా సిఇఒ

**ముంబై, అక్టోబరు 24:** కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి సుపరిచితమైన భారత్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలోనూ సత్తా చాటబోతోందని ఎన్విడియా వ్యవస్థాపకుడు, సిఇఒ జెన్సన్ హువాంగ్ అన్నారు. భవిష్యత్‌లో ప్రభావవంతమైన ఏఐ సొల్యూషన్స్‌ను ప్రపంచానికి ఎగుమతి చేయబోతోందని చెప్పారు. ఈ మేరకు ముంబైలో నిర్వహించిన ఎన్విడియా ఏఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. భారత్‌లో తమ ఎకోసిస్టమ్ విస్తరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి భారత్ చాలా సుపరిచితమని, ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు హబ్‌గా ఉందని కొనియాడారు. భవిష్యత్‌లో ఎఐ ఎగుమతుల్లోనూ లీడర్‌గా మారనుందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ తరహాలోనే ఎఐని భారత్ ప్రపంచదేశాలకు ఎగుమతి చేయనుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అడ్డాగా ఉన్న భారత్, ఎఐ అభివృద్ధి సరఫరాలో పవర్‌హౌస్‌గా మారనుందని చెప్పారు. భవిష్యత్‌లో ప్రతి వ్యక్తికీ ఓ ఎఐ కో-పైలట్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఎఐ వల్ల ఉద్యోగాలు హరించుకుపోతాయన్న ఆందోళనల పైనా హువాంగ్ స్పందించారు. ఎఐ పూర్తిగా ఉద్యోగాలు తుడిచిపెట్టబోదని, దాని స్వరూపాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. వ్యక్తి కంటే ఎఐ మెరుగ్గా పని చేయగలదని భావించినప్పుడు మాత్రమే ఆ ఉద్యోగం పోతుందని చెప్పారు. భారత్‌లో ఏఐ మౌలిక సదుపాయాల కల్పనకు రిలయన్స్‌తో ఎన్వీడియా భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు ఆ కంపెనీ సిఇఒ హువాంగ్ ప్రకటించారు. సమ్మిట్‌లో భాగంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీతో భేటీ అయిన సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ భాగస్వామ్యం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. అమెరికా, చైనా తర్వాత పెద్ద డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారత్ కలిగి ఉందని ముఖేష్ పేర్కొన్నారు. ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్‌ను బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ కలిశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్షల్ ఆర్ట్స్ వంటి విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ విషయాన్ని తెలియచేస్తూ అక్షయ్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



## పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ డుమ్మా

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ మాధబి పురి బచ్ డుమ్మా కొట్టారు. దేశంలోని నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించేందుకు సెబి చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ (పిఎసి) సమన్లు జారీ చేసిన విషయం విదితమే. దీంతో అక్టోబరు 24 గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల రీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియచేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబి చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ స్పందించారు. 'మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె ఢిల్లీకి వచ్చే పరిస్థితి లేదని గురువారం ఉదయం 9:30 గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం' అని తెలిపారు. బచ్‌కు పిఎసి కమిటీ సమన్లు పంపడం ఇది రెండోసారి.



## చైనా వస్తువుల దిగుమతులకు చెక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కేంద్ర ప్రభుత్వం తాజాగా చైనా నుంచి దిగుమతయ్యే ఐదు వస్తువులపై ఐదేళ్లపాటు అమలయ్యేలా యాంటీ డంపింగ్ డ్యూటీకి తెరతీసింది. వీటిలో గ్లాస్ మిర్రర్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్ తదితరాలున్నాయి. తద్వారా పొరుగు దేశం నుంచి భారీగా దిగుమతవుతున్న వస్తువులకు చెక్ పెట్టింది. దీంతో చౌక దిగుమతుల నుంచి దేశీయ తయారీదారులకు రక్షణ లభించనుంది. యాంటీడంపింగ్ డ్యూటీ విధించిన చైనా వస్తువుల జాబితాలో ఐసోప్రొపిల్ ఆల్కహాల్, సల్ఫర్ బ్లాక్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట ఫిల్మ్, థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్, అన్‌ఫ్రేమ్‌డ్ గ్లాస్ మిర్రర్ చేరాయి. సాధారణ ధరల కంటే తక్కువ ధరల్లో ఈ వస్తువులు చైనా నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. రెవెన్యూ శాఖ, పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డ్ విడిగా జారీ చేసిన ఐదు నోటిఫికేషన్ల ద్వారా డ్యూటీలు ఐదేళ్లపాటు అమల్లో ఉంటాయని వెల్లడించింది. మెడికల్, పారిశ్రామిక అవసరాలకు వినియోగించే ఐసోప్రొపిల్ ఆల్కహాల్‌పై టన్నుకి 82 డాలర్ల నుంచి 217 డాలర్ల మధ్య వివిధ కంపెనీలపై సుంకాన్ని విధించింది. చర్మంపై యాంటీసెప్టిక్, హ్యాండ్ శానిటైజర్ గానూ ఈ ప్రొడక్ట్ వినియోగమవుతోంది. టెక్స్‌టైల్ డయింగ్, పేపర్, లెదర్ తయారీలో వినియోగించే సల్ఫర్‌బ్లాక్‌పై టన్నుకి 389 డాలర్ల సుంకాన్ని ప్రకటించింది. ఈ బాటలో ఆటోమోటివ్, మెడికల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో వినియోగించే థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్‌పై కేజీకి 0.93 డాలర్ల నుంఇచ 1.58 డాలర్లు, ప్యాకేజింగ్ మెటీరియల్‌గా వినియోగించే సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్స్‌పై కేజీకి 1.34 డాలర్ల చొప్పున డ్యూటీ విధించింది. అన్‌ఫ్రేమ్‌డ్ గ్లాస్ మిర్రర్‌లపై టన్నుకి 234 డాలర్ల యాంటీ డంపింగ్ సుంకాన్ని ప్రకటించింది. వాణిజ్య శాఖ పరిశోధన విభాగం డిజిటిఆర్ సూచనల మేరకు ప్రభుత్వం తాజా చర్యలను చేపట్టింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.